

ఒంగోలు వన్‌టౌన్ పోలీసు స్టేషన్ ఆవరణలో హడావుడి చేస్తున్న వైసీపీ శ్రేణులు (ఇన్‌సెట్‌లో) విలేకరులతో మాట్లాడుతున్న బాలినేని

తెల్లవారుజామునే నగరంలో హడావుడి చేసిన పోలీసులు అంతలోనే నీరుగారిపోయారు. ఒంగోలులో జరిగిన ఘటనలపై ఈసీ సీరియస్ కావడం, శాఖ ప్రతిష్టకు భంగం కలగడంతో పోలీసులు సరిదిద్దుకునే ప్రయత్నం చేశారు. కానీ వైసీపీ అభ్యర్థి బాలినేని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తిష్టవేయడంతో కేసునే మార్చేశారు. తమ నైజం ఇంతేనని నిరూపించుకున్నారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించడం, వైద్యుల విధులకు ఆటంకం కల్గించటమే ప్రధాన నేరారోపణలుగా ఉన్న కేసును సైతం నీరుగార్చేందుకు సిద్ధపడుతున్నారు. దీంతో ఒంగోలులో ప్రధానంగా వన్‌టౌన్ పోలీసుల తీరుతెన్నులపై ఉన్న అనుమానాలు మరోసారి బట్టబయలయ్యాయి. ఈసీ జోక్యం చేసుకుంటే మినహా నగరంలో లా అండ్ ఆర్డర్ పనిచేయదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అయితే ఒత్తిడికి తలొగ్గిన పోలీసులు ఏం చేయలేక వైసీపీతోపాటు టీడీపీ వారిపైనా తేలిక పాటి సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేశారు.


త్రిపురాంతకం వద్ద కాలువలో ప్రవహిస్తున్న సాగర్ జలాలు

జిల్లాకు చేరిన సాగర్ జలాలు

వివరాలు లోపలి పేజీల్లో..

కేస్ రివర్స్!

- ఒంగోలులో పోలీసుల హడావుడి
- టీడీపీ, వైసీపీ నాయకుల అరెస్టు
- అంతలోనే మెతక వైఖరి

- స్టేషన్‌లో హల్‌చల్ చేసిన బాలినేని
- వన్‌టౌన్‌లో వైసీపీ శ్రేణులు
- గంటల్లోనే వెనక్కి తగ్గిన అధికారులు
- ప్రభుత్వ ఆస్తి ధ్వంసం, ఉద్యోగుల విధి నిర్వహణకు ఆటంకం కేసులను నీరుగారుస్తున్న వైనం
- బైండోవర్ కేసులతో సరిపెట్టే ప్రయత్నం

ఒంగోలు (క్రైం), ఏప్రిల్ 12 : వరుస ఘటనలతో ఒంగోలు అట్టుడికిపోతోంది. శుక్రవారం ఉదయం ఒంగోలు వన్‌టౌన్ పోలీసు స్టేషన్ వద్ద హైటెన్షన్ నెలకొంది. అధికారపార్టీ నేతలు మరోసారి తమ నైజం చూపించారు. తమ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి అరెస్టు చేస్తారా? అంటూ బాలినేని వన్‌టౌన్‌లో రెండు గంటలపాటు బైఠాయించడంతో సీన్ అంతా మారిపోయింది. పోలీసులు వెంటనే కేసును మార్చేశారు. అబ్బే అరెస్టు లేదు.. ఏం లేదు అంటూ అందరినీ బయటకు పంపేశారు. కేవలం ఆర్డీవో వద్ద బైండోవర్ అంటూ కేసును నీరుగార్చాలని చూస్తున్నారు.

రంగంలోకి దిగిన పోలీసులు

ఒంగోలులో బుధవారం రాత్రి ప్రచారానికి వెళ్లిన వైసీపీ శ్రేణులు ఒక సామాన్య కుటుంబంపై దౌర్జన్యం చేయడం, అది తెలిసి అక్కడకు వెళ్లిన టీడీపీ నాయకుడిపై విచక్షణారహితంగా దాడిచేసి గాయపర్చడం, ఆ తర్వాత ప్రభుత్వ వైద్యశాల అయిన రిమ్స్‌లో దౌర్జన్యకాండ జరగడం తెలిసిందే. వీటిపై పోలీసులు ఇరువైపులా కేసులు నమోదు చేశారు. సంఘటన సమయంలో ప్రధానంగా ఇద్దరు సీఐలు వైసీపీ రౌడీమూకలకు సహకరించారనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఆ విషయాన్నే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేసి ఇద్దరు సీఐలపై చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ నేపథ్యంలో రంగంలో దిగిన పోలీసులు గురువారం రాత్రి సమతానగర్‌లో చోటుచేసుకున్న సంఘటనపై ఇరు పార్టీలు చేసిన ఫిర్యాదుల్లోని నిందితుల్లో పలువురిని గురువారం రాత్రే పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి 41 నోటీసులు ఇచ్చి పంపించారు.

తీవ్ర నేరాలు కావడంతో..

రిమ్స్‌లో జరిగిన దౌర్జన్యకాండకు సంబంధించి ఫిర్యాదుల్లో తీవ్రమైన నేర ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఆస్తులను నష్టం కల్గించడం, వైద్యశాల ఉద్యోగుల విధులకు ఆటంకం కల్గించడం అనేది ఆ కేసులో ఉన్న ప్రధానమైన ఆరోపణలు. దీనికితోడు గతంలోనే ఒక తెలుగుదేశం పార్టీ కార్యకర్త హత్య కేసులో అప్పటి ఎస్పీపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంది. ప్రస్తుతం కూడా ఒంగోలులో జరిగిన ఘటనలు, పోలీసులు అనుసరించిన వైఖరిపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ దృష్టి సారించింది. దీన్ని గమనించి రిమ్స్ ఘటనకు సంబంధించి ఫిర్యాదులపై శుక్రవారం తెల్లవారుజామున పోలీసుల హడావుడి ప్రారంభించారు. తెల్లవారు జామున నాలుగు గంటలకే ఆ ఫిర్యాదుకు సంబంధించి వైసీపీ స్థానిక నాయకుల ఇళ్లకు వెళ్లారు. తెల్లవారక ముందు 12మందిని వన్‌టౌన్ స్టేషన్‌కు తరలించారు. మరోవైపు టీడీపీకి చెందిన మరో నలుగురిని అలాగే తెచ్చి టూటౌన్ స్టేషన్‌లో ఉంచారు. తమపై ఉన్న నిందను పోగొట్టుకోవడం, ఎన్నికల కమిషన్ జోక్యం




బాలినేని ఒన్‌టౌన్ స్టేషన్‌లో కూర్చొని ఉండగా బయట ఉన్న గన్‌మెన్‌లు, పోలీసులు

నుంచి తప్పుకోవడం కోసం రిమ్స్‌లో జరిగిన ఘటనల కేసును సీరియస్‌గా తీసుకోవాలని స్థానిక పోలీసులకు జిల్లా అధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. ఆ మేరకు శుక్రవారం తెల్లవారుజామున ఒంగోలు వన్‌టౌన్ సర్కిల్ పోలీసులు హడావుడి చేసి నిద్రపోతున్న నాయకులను లేపి స్టేషన్‌కు తరలించారు.

బాలినేని రాకతో మారిన సీన్

వన్‌టౌన్ సర్కిల్ స్టేషన్‌కు ఉదయం ఎనిమిది గంటలకు వైసీపీ అభ్యర్థి బాలినేని, ఆయన కుమారుడు ప్రణీత్‌రెడ్డి చేరారు. రెండు గంటలపాటు బాలినేని స్టేషన్లో, కుమారుడు బయట తిష్టవేశారు. తమ కార్యకర్తలను ఎలా అరెస్టు చేస్తారంటూ హల్‌చల్ చేశారు. తీవ్ర నేర ఆరోపణలు, ఇతర అంశాలు బలాదూర్.. మా వాళ్ళను పంపుతారా లేదా అంటూ పట్టుబట్టి సీఐ గదిలో తిష్టవేశారు. అంతేకాక అవసరమైతే ఆ సమయంలో రిమ్స్‌కు వెళ్లిన తనను కూడా అరెస్టు చేయండి అంటూ పోలీసులకు బాలినేని సవాల్ విసిరినట్లు సమాచారం. ఇదేసమయంలో ఉన్నతాధికారుల నుంచి ప్రధానంగా సీఎంవో అధికారుల నుంచి పోలీసు అధికారులకు ఫోన్లపై ఫోన్లు వచ్చినట్లు చెబుతున్నారు. దీనికి తోడు అక్కడ ఉన్న సీఐ లక్ష్మణ్ పోలీసు బాసుల కన్నా రాజకీయ బాసులకే ప్రాధాన్యం ఇస్తారన్న ఆరోపణ ఉంది. కాసేపటికి సీన్ మారిపోయింది. స్టేషన్ నుంచి బాలినేని, ఆయన కుమారుడు వెళ్లిపోయారు. ఆ వెంటనే స్టేషన్‌లో ఉన్న 12మంది వైసీపీ నాయకులను పోలీసులు వదిలేశారు. ఆ తర్వాత ఇప్పటికే టీడీపీ ఎన్నికల కమిషన్‌కు ఇచ్చిన ఫిర్యాదును దృష్టిలో ఉంచుకొని కాబోలు ఇదే కేసు సంబంధించి టూటౌన్‌లో ఉన్న టీడీపీ నాయకులను పంపించి వేశారు. విచిత్రమేమిటంటే ఈ కేసుకు సంబంధించి అదుపులోకి తీసుకొని వదిలేసిన వారికి 41 నోటీసులు ఇచ్చారనేది సమాచారం. అయితే ఆ కేసుకు సంబంధించి ఇరుపార్టీలకు చెందిన 100మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసి ఆర్డీవో ముందు సంతకాలు తీసుకోవాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఈ బైండోవర్ చేసిన వారిలో టీడీపీ నుంచి ముఖ్య నాయకులను ఉంచి వైసీపీ నుంచి అనామకులను పెడతారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి..




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్, పక్కన ఎస్పీ సుమిత్ సునీల్

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు

- సమతానగర్ వంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు
- పార్టీలు కూడా సమన్వయంతో వ్యవహరించాలి
- ఇప్పటి వరకు రూ.1.30 కోట్ల నగదు, వివిధ రకాల వస్తువులు సీజ్
- కలెక్టర్ దినేష్‌కుమార్ వెల్లడి

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 12: జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దినేష్‌కుమార్ వెల్లడించారు. స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం రాత్రి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒంగోలు సమతానగర్ వంటి ఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయా పార్టీల నాయకులు కూడా శ్రేణులను సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈనెల 18 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. ఇప్పటికే ఈవీఎంల ర్యాండమైజేషన్ పూర్తయిందన్నారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొనే అధికారులు, ఉద్యోగులకు శిక్షణను కూడా పూర్తిచేశామన్నారు. ఇప్పటివరకు జిల్లాలో రూ.1.30 కోట్ల నగదు తోపాటు వివిధ రకాల వస్తువులను సీజ్ చేసినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ పార్టీల ప్రచారాల్లో పాల్గొన్న 41మంది వలంటీర్లను, 10మంది కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించినట్లు చెప్పారు. నలుగురు రెగ్యులర్ ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఇతర కేటగిరిల్లో ఉద్యోగులపై 21మందిని తొలగించడంతోపాటు సస్పెండ్ చేసినట్లు చెప్పారు. ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ మాట్లాడుతూ ఒంగోలులోని సమతానగర్‌లో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే ఆ ఘటనపై కేసులు నమోదు చేసి అరెస్టులు కూడా చేసినట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో జేసీ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో వెనుకంజ

- ద్వితీయ సంవత్సరంలో రాష్ట్రంలోనే జిల్లా 15వ స్థానం
- ప్రథమ సంవత్సరం 18వ స్థానానికి పరిమితం
- రాష్ట్ర సగటు కంటే 8 శాతం తక్కువ ఉత్తీర్ణత
- ఒక కళాశాలలో జీరో ఉత్తీర్ణత

ఒంగోలు (విద్య), ఏప్రిల్ 12 : ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాల్లో జిల్లా విద్యార్థులు వెనుకంజ వేశారు. రాష్ట్ర సగటు కంటే సుమారు 8శాతం తక్కువ ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు రాష్ట్రంలో 15వ స్థానంలో నిలువగా, ప్రథమ సంవత్సరం విద్యార్థులు 18వ స్థానానికి పరిమితమయ్యారు. జిల్లాలో ఇంటర్మీడియేట్ పరీక్షల ఫలితాలను శుక్రవారం ఆర్‌ఐవో ఎ.సైమన్ విక్టర్ పత్రికలకు విడుదల చేశారు. గిద్దలూరు ఎస్‌వీ జూనియర్ కళాశాలలో జీరో ఉత్తీర్ణత సాధించారు.




ద్వితీయ సంవత్సరం..

జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 17,239 మంది పరీక్షకు హాజరు కాగా 12,366 మంది (71.7శాతం) పాసయ్యారు. రాష్ట్రంలో 15వస్థానంలో నిలిచారు. గత ఏడాది 63.86 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో 7వ స్థానంలో నిలవగా ఈ ఏడాది వెనుకబడిపోయారు. రాష్ట్రంలో సగటు ఉత్తీర్ణత 78 కాగా జిల్లా విద్యార్థులు 9.3 శాతం తక్కువ ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల జనరల్ విద్యార్థులు కేవలం 53.5 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. 1,429కి 765మంది మాత్రమే పాసయ్యారు. ఒకేషనల్‌లో 367 మంది పాసై 70.8శాతం ఉత్తీర్ణులయ్యారు. ఏపీ మోడల్ స్కూళ్లలో 380 మందికి 275 మంది పాసై 72.4శాతం ఉత్తీర్ణత సాధించారు. హైస్కూలు ప్లస్ బాలికల జూనియర్ కళాశాలల్లో 814 మందికి 21 మంది (2.6శాతం) మాత్రమే పాసయ్యారు. కేజీబీవీల్లో 390 మందికి 206 మంది (52.8 శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఒకేషనల్ కోర్సుల్లో 466 మందికి 277 మంది (59.4శాతం) పాసయ్యారు. ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో గిద్దలూరు ఎస్‌వి జూనియర్ కళాశాల నుంచి ఇద్దరు విద్యార్థులు హాజరు కాగా ఇద్దరు ఫెయిలయ్యారు. ఏపీ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాలల్లో 574 మందికి 89.4 శాతం పాసయయ్యారు.

ప్రథమ సంవత్సరం

ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు మొత్తం 20,278 మంది పరీక్షకు హాజరు కాగా 11,900 మంది (58.7శాతం) పాసయ్యారు. రాష్ట్రంలో 18వ స్థానానికి పరిమితమయ్యారు. రాష్ట్రంలో సగటున 67శాతం ఉత్తీర్ణత సాధించగా జిల్లాలో 8.3శాతం తక్కువగా 58.7 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది 48.8శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 10వస్థానంలో నిలవగా ప్రస్తుతం పదిశాతం అదనంగా ఉత్తీర్ణులైనా 18వ స్థానానికి పరిమితమయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2,119 మందికి 807మంది ఉత్తీర్ణులయ్యారు. ఏపీ మోడల్ స్కూళ్లలో 411 మందికి 25.5శాతం మంది పాసయ్యారు. హైస్కూలు ప్లస్‌లో 145 మందికి 38మంది ఉత్తీర్ణులయ్యారు. ఏపీ సాంఘిక, గిరిజన సంక్షేమ కళాశాలలో 609 మందికి 503 మంది పాసయ్యారు. కేజీబీవీల్లో 506 మందికి 229 మంది ఉత్తీర్ణులయ్యారు.ఒంగోలు ఏబీఎం ఎయిడెడ్ కళాశాలలో 44మందికి 15మంది పాసయ్యారు.



'ఉమామహేశ్వర' విజయదుందుభి



విద్యార్థులతో కలిసి అభివాదం చేస్తున్న కళాశాల నిర్వాహకులు

ఒంగోలు(విద్య), ఏప్రిల్ 12: ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఒంగోలులోని ఉమామహేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో ఎస్‌కే.సమీరా 988 మార్కులు, ఎం.వర్షిణి 986, ఎంవీ.మమత 984, ఎం.భవానీ 982, వి.సాయిస్వర్ణకౌశల్ 980 మార్కులు సాధించారు. సీనియర్ ఎంఈసీలో కె.సాయిశృతి 978, సీనియర్ బైపీసీలో యు.అఖిల 972 మార్కులు సాధించారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో సీహెచ్.లావణ్య, జి.ప్రసన్నకుమారి 460 మార్కులు సాధించగా, బైపీసీ విభాగంలో ఎం..సుజిత 435, జి.తనూజ 434 మార్కులు సాధించారని కళాశాల డైరెక్టర్లు సి.మల్లేశ్వరరావు, సి.జయలక్ష్మి తెలిపారు. శుక్రవారం స్థానిక కాలేజీలో జరిగిన కార్యక్రమంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను వారు ప్రత్యేకంగా అభినందించారు.

'శ్రీసరస్వతి'విద్యార్థుల విజయభేరి



విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ రమణారెడ్డి

ఒంగోలు(విద్య), ఏప్రిల్ 12: ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ఒంగోలులోని శ్రీసరస్వతి విద్యా సంస్థల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో టాప్ ర్యాంకులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఆరుగురు విద్యార్థులు 470కి 466 మార్కులతో, బైపీసీలో ఒకరు 440కి 435 మార్కులు సాధించి రాష్ట్ర టాపర్లగా నిలిచారు. జూనియర్ ఎంపీసీలో సీహెచ్.ఉదయకిరణ్, ఎ.వెంకటభానుప్రకాష్, టి.అజయ్‌కుమార్, కె.ప్రతిమ, కె.హేమలత, ఎం.భానుప్రకాష్ 470కి 466 మార్కులు సాధించారు. 11 మంది 470కి 465 మార్కులు, 18 మంది 464 మార్కులు, 126 మంది 460కి పైగా మార్కులు పొందారు. 248 మంది 450కి పైగా మార్కులు సాధించారు. ఇక జూనియర్ బైపీసీలో ఆర్.బ్రెస్సీ 435 మార్కులు సాధించి రాష్ట్ర టాపర్‌గా నిలిచారు. ఆరుగురు 430పైగా మార్కులు సాధించారు. సీనియర్ ఎంపీసీలో కె.సాయికిరణ్ 991 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో శుక్రవారం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను విద్యా సంస్థల చైర్మన్ ఏవీ.రమణారెడ్డి అభినందించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు ఎ.గణేష్‌రెడ్డి, ఎ.గంగాశంకరరెడ్డి, సీఈవో ఎస్‌వీ.సురేష్, డీన్స్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సత్తా చాటిన 'శ్రీప్రతిభ' విద్యార్థులు



విద్యార్థులతో చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 12: ఒంగోలులోని శ్రీప్రతిభ విద్యాసంస్థల విద్యార్థులు ఇంటర్మీయట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో 470మార్కులకు 465 మార్కులను ముగ్గురు విద్యార్థులు, 464 మార్కులు ఒకరు, 463 మార్కులు మరో ముగ్గురు సాధించారు. 462 మార్కులను ఎనిమిది మంది, 460 మార్కులు నలుగురు విద్యార్థులు సాధించగా, బైపీసీలో 431 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో ఒకరు 986 మార్కులు సాధించగా, మరో ఇద్దరు 985 మార్కులు, 984 మార్కులు ముగ్గురు, 983 మార్కులు నలుగురు, 982 మార్కులు ఒక విద్యార్థి సాధించగా బైపీసీ విభాగంలో 985 మార్కులు ఒకరు, 983 మార్కులు మరో విద్యార్థి సాధించారు. సీనియర్ ఇంటర్ విభాగంలో ఎన్.వెంకటతరుణ్ కృష్ణ 986, ఎం.పద్మావతి 985, ఎ.నిఖిత 984, ఆర్.ధనలక్ష్మి 984, కె.మహేంద్ర 984, ఇ.సాయివెంకటశశాంత్, జి.మహితసాయి, ఎస్.శివలావణ్య 983, డి.శ్రీవర్ధన్‌రెడ్డి 982, కె.పూజిత 980 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో బి.స్వాతి 985, టి.దుర్గాప్రసన్న 983, సీహెచ్.వైష్ణవి 982 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను శుక్రవారం స్థానిక కళాశాలలో శ్రీప్రతిభ విద్యా సంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సీఈవో జయప్రకాష్‌నారాయణ అభినందించారు.

ఇంటర్‌లో 'ఎన్‌ఆర్‌ఐ' విజయకేతనం



అభివాదం చేస్తున్న విద్యార్థులు

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 12: ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఒంగోలులోని ఎన్‌ఆర్‌ఐ జూనియర్ కాలేజీ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో వెంకటనాగగోదాలక్ష్మీదేవి 464, ఎం.వెంకటనాగసాయి 463, కె.ప్రవల్లిక 462, ఎం.మేఘన 462, ఆర్.మంజుఅజితశ్రీ 461, కె.భానుశంకర్‌రెడ్డి 461, ఎం.లిఖిత్ 460 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో నాగవైష్ణవి 429, పి.సుష్మితరాణి 427 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో ఎస్‌కే.షాకీర 985, కె.సాయిరమ్య 981, మోహనవెంకటకృష్ణ 980 మార్కులు, బైపీసీ విభాగంలో కె.యశస్వి 985 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 450కిపైగా మార్కులను 40మంది, సీనియర్ ఇంటర్‌లో 950కి పైగా మార్కులను 25 మంది సాధించారు. శుక్రవారం స్థానిక కాలేజీలో విద్యార్థులను డీన్ పి.సురేష్, ప్రిన్సిపాల్ టి.మురళీ కృష్ణ అభినందించారు.

ఎస్‌ఆర్ విద్యార్థుల ఉత్తమ మార్కులు

ఒంగోలు(విద్య), ఏప్రిల్ 12 : ఒంగోలులోని ఎస్‌ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో షేక్ రఫియా 466, జి.నాగవెంకటసాయితీర్థ 461, ఆర్ఎల్.కీర్తన 461, ద్వితీయ ఎంపీసీ విభాగంలో పి.వర్షిణి 986, చిట్టెంరెడ్డి గంగోత్రి 979, ఎం.సునందిని 975, లిఖిత నాగశ్రీ 972, సీహెచ్.పుష్కర్ 970, సీహెచ్.మేఘన 960 మార్కులు సాధించారు. విద్యార్థులను అధినేత వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, సీఈవో సురేందర్‌రెడ్డి తదితరులు అభినందించారు.

టీడీపీ ప్రభుత్వంతోనే సంక్షేమం

ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడించాలి • తెలుగుదేశం కూటమి ఒంగోలు అభ్యర్థి దామచర్ల పిలుపు • వెంగముక్కలపాలెంలో ప్రచారం



ఓటర్లతో మాట్లాడుతున్న దామచర్ల జనార్దన్



దామచర్ల సమక్షంలో టీడీపీలో చేరిన పెళ్లూరువాసులు

ఒంగోలు(కార్పొరేషన్), ఏప్రిల్ 12 : తెలుగుదేశం ప్రభుత్వంలోనే సంక్షేమం సాధ్యపడుతుందని, వచ్చే ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడించాలని టీడీపీ కూటమి అభ్యర్థి దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. శుక్రవారం ఒంగోలు నగర పరిధిలోని 18వ డివిజన్‌లోని వెంగముక్కలపాలెంలో దామచర్ల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అరాచకాలు మరింత శృతిమించాయన్నారు. ప్రజలు వాస్తవాలను గుర్తించాలని కోరారు. వైసీపీ హయాంలో పేదలపై కేసులు పెట్టడం, ప్రశ్నించిన ప్రతిపక్షాలపై కేసులు బనాయించి గొంతు నొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని, గడిచిన నాలుగున్నరేళ్లలో కనీసం అభివృద్ధి చేయకపోగా, అభివృద్ధిని ప్రశ్నించిన సామాన్యులపై దౌర్జన్యం చేయడం వైసీపీకి అలవాటుగా మారిందని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు సజావుగా సాగాలన్నా, ప్రజలు సంతోషంగా జీవించాలన్నా, అన్ని వర్గాలకు సంక్షేమం సాధ్యపడాలంటే టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. అనుభవం కలిగిన సీనియర్ నాయకుడు, విజన్ కలిగిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని, ఆయన ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం సంతోషంగా ఉంటుందని పేర్కొన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో అభివృద్ధి తెలుగుదేశం హయాంలోనే జరిగిందని చెప్పారు. నేటికీ అది కనిపిస్తుందని, వైసీపీ పాలకులు చేసిందీ ఏమీ లేదని విమర్శించారు. తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని, ఆశీర్వదించి అండగా నిలవాలని దామచర్ల కోరారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెళ్లూరులో పలువురు టీడీపీలో చేరిక

వైసీపీ అరాచకాలపై విసుగు చెందిన పెళ్లూరుకు చెందిన వైసీపీ శ్రేణులు టీడీపీలో చేరారు. ఈ మేరకు శుక్రవారం ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దామచర్ల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వైసీపీకి చెందిన తాళ్ళూరి వెంకట్రావు, తాళ్ళూరి వెంకయ్య, రామిశెట్టి కృష్ణ, తాళ్ళూరి శ్రీను, తాళ్ళూరి నారాయణతోపాటు వారి అనుచరులు, కుటుంబసభ్యులు మరో వందమంది సానుభూతిపరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దామచర్ల వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి తాను అన్ని వేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం పెళ్ళూరులో టీడీపీ డివిజన్ కార్యాలయాన్ని దామచర్ల ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, యోగయ్య యాదవ్, మంత్రి శ్రీనివాసరావు, రాచగర్ల వెంకట్రావు, మదన్, సన్నెబోయిన జాలయ్య, శ్రీను, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి భవిష్యత్తు కూటమితోనే సాధ్యం

టీడీపీ కూటమి ఎస్‌ఎన్‌పాడు అభ్యర్థి బీఎన్ • నిప్పట్లపాడులో జననీరాజనం • మద్దతుగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల ర్యాలీ



నిప్పట్లపాడులో బీఎన్‌తో సెల్ఫీ దిగుతున్న యువతులు



చీమకుర్తిలో బీఎన్ మద్దతుగా ర్యాలీలో పాల్గొన్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు

చీమకుర్తి, ఏప్రిల్ 12 : రాష్ట్రానికి బంగారు భవిష్యత్ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వస్తేనే సాధ్యపడుతుందని సంతనూతలపాడు నియోజకవర్గ కూటమి అభ్యర్థి బీఎన్.విజయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం నిప్పట్లపాడు పంచాయతీ పరిధిలో, చీమకుర్తి మున్సిపల్ పరిధిలోని కొత్తపేట, కోటకట్లవారిబజార్, కొత్తసినిమాహాల్ సెంటర్ తదితర ప్రాంతాల్లో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిప్పట్లపాడు, అయ్యపురాజుపాలెం గ్రామాల్లో విజయ్‌కుమార్‌కు పెద్దఎత్తున ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యువతులు, కళాశాల విద్యార్థినులు బీఎన్‌తో సెల్ఫీలకు దిగేందుకు ఉత్సాహపడ్డారు. బీఎన్ ఇంటింటా తిరుగుతూ సూపర్‌సిక్స్ పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. మాజీ ఎంపీ టీసీ నాగేశ్వరరెడ్డి తన అనుచరులతో బీఎన్ సమక్షంలో టీడీపీలో చేరారు. చీమకుర్తి పట్టణంలో జరిగిన కార్యక్రమంలో వ్యాపారస్థులు, యువకులు పెద్దఎత్తున విజయ్‌కుమార్ వెంట ఇంటింటా తిరిగి ప్రచారంలో పాల్గొన్నారు. తెలుగు ప్రొఫెషనల్‌వింగ్ బెంగళూరు ఐటీ ఆధ్వర్యంలో విజయ్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటా ప్రచారంలో బాసటగా నిలిచారు. చంద్రబాబునాయుడు సీఎం అయితే ఐటీ హబ్‌గా రాష్ట్రం తీర్చిదిద్దబడుతుందని ఐటీ నిపుణులు మన్నం రాము, గోనుగుంట వెంకట్రావు వారి మిత్రబృందం ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు అడకా స్వాములు, మన్నం ప్రసాద్, గొట్టిపాటి రాఘవరావు, గొల్లపూడి సుబ్బారావు, మన్నం శేషయ్య, గొల్లపూడి కోటేశ్వరరావు, గంగాధరరావు, కౌన్సిలర్లు గొల్లపూడి రమాదేవి, జి.అంజలి, పూనాటి వెంకట్రావు, కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రామబ్రహ్మం, రావిపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తొలి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

• కలెక్టర్ దినేష్‌కుమార్



మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 12: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారైన కలెక్టర్ దినేష్ కుమార్ నిర్వహించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టర్ సమావేశపు హాలులో ఈవీఎంల మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. తొలుత ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గానికి, తర్వాత జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు ఆన్‌లైన్ ద్వారా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్ల ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఈ ప్రక్రియలో డీఆర్వో ఆర్.శ్రీలత, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మొగల్ కాలేషాబేగ్, రసూల్, రాజశేఖర్, ఎర్రయ్య, సుదర్శన్ పాల్గొన్నారు.

15నుంచి హెల్ప్‌డెస్క్‌ల ఏర్పాటు

నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి పోటీ చేసే అభ్యర్థులకు అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చేందుకు జిల్లాలోని అన్ని రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఈనెల 15వతేదీ నుంచి హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని మిని సమావేశపు హాలులో శుక్రవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈనెల 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై 25వతేదీ మధ్యాహ్నం మూడు గంటల లోగా పూర్తవుతుందన్నారు. నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి పోటీ చేసే అభ్యర్థులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చేందుకు ఆర్వో అధికారుల కార్యాలయాల్లో ఈనెల 15నుంచి మూడు రోజుల పాటు హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నామినేషన్ల పత్రాల సమర్పణలో ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ నుంచి అవసరమైన సలహాలు, సూచనలు పొందవచ్చని చెప్పారు. ఈనెల 14వతేదీ వరకు కొత్తగా ఓటురుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. అప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను మాత్రమే పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో 5,389 దరఖాస్తులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని దినేష్‌కుమార్ తెలిపారు. ఎస్పీ గరుడ్ సుమిత్‌సునీల్ మాట్లాడుతూ వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. కోడ్‌ను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కోడ్ ఉల్లంఘటనలపై సి-విజిల్ యాప్ ద్వారా ప్రజలు, రాజకీయ పార్టీలు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఎన్నికల ఉల్లంఘనలపై ఫిర్యాదులు 9121102266 ఫోన్‌నెంబరును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో ఆర్.శ్రీలత, రాజకీయ పార్టీల ప్రతినిధులు క్రాంతికుమార్, మొగల్‌కాలేషాబేగ్, రసూల్, రాజశేఖర్, ఎర్రయ్య, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో ఫలితాలు పేలవం

సింగరాయకొండ, ఏప్రిల్ 12 : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ఫలితాలు పేలవంగా ఉన్నాయి. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం కూడా అంతంతమాత్రంగానే ఉంది. సింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 81 మంది పరీక్షలకు హాజరుకాగా కేవలం 34 (42శాతం)మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. సీనియర్ ఇంటర్ విద్యార్థులు 60 మంది పరీక్ష రాయగా 25 మంది (42 శాతం) ఉత్తీర్ణులయ్యారు. సీనియర్ ఎంపీసీ విద్యార్థిని సీహెచ్.తులసి 967, బైపీసీ విభాగంలో ఉప్పుటూరి సంధ్య 969 మార్కులు సాధించి కళాశాల టాపర్స్‌గా నిలిచారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ఏంపీసీ విభాగంలో టి.జ్యోతి 426, బైపీసీలో టి.సాయిరాం 422, సీఈసీ గ్రూపులో టి.సింధు 400 మార్కులు సాధించారు. పాకలలో ఇంటర్ ద్వితీయ ఏడాది విద్యార్థులు 10 మందికి ఆరుగురు, ఫస్ట్ ఇయర్‌లో ఆరుగురుకి ముగ్గురు విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. గురుకుల పాఠశాలలో జూనియర్ ఇంటర్ సీఈసీ విభాగంలో 61 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా 49 మంది, సీనియర్ ఇంటర్ సీఈసీలో 69 మందికి 54 మంది ఉత్తీర్ణులయ్యారు. జూనియర్ సీఈసీలో ఎం.బ్లెస్సీ 470, సీనియర్ సీఈసీలో ఎం.సుష్మ 924 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు.

మద్దిపాడులో..

మద్దిపాడు: స్థానిక కడియాల యానాదయ్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బైపీసీ విద్యార్థిని వల్లెపు హెప్సిబా 946 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎ.చంద్రశేఖర్ శుక్రవారం తెలిపారు. పరీక్షలకు ప్రథమ సంవత్సరానికి చెందిన 32 మంది హాజరు కాగా 9 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 42 మందికి 21 మంది ఉత్తీర్ణులయ్యారు. అయితే ఎక్కువ మంది విద్యార్థులు మ్యాథ్‌మెటిక్స్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్ సబ్జెక్టుల్లో ఫెయిలైనట్లు చంద్రశేఖర్ వెల్లడించారు.

నాగులుప్పలపాడులో..

నాగులుప్పలపాడు: ఉప్పుగుండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులు 60 మంది హాజరు కాగా కేవలం 20 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 60 మందికి 25 మంది మాత్రమే ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ రంగనాయకులు తెలిపారు.

గిరాకీ ఉన్న పొగాకునే వేలానికి తీసుకురావాలి : ఆర్‌ఎం



వేలాన్ని పరిశీలిస్తున్న ఆర్‌ఎం లక్ష్మణరావు

కొండపి, ఏప్రిల్ 12 : మార్కెట్‌లో ఏరకమైన పొగాకుకు గిరాకీ ఉందో రైతులు తెలుసుకొని దాన్ని పొగాకును వేలానికి తీసుకురావాలని బోర్డు ఒంగోలు ప్రాంతీయ అధికారి ఎం.లక్ష్మణరావు సూచించారు. స్థానిక పొగాకు వేలం కేంద్రాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు, బయ్యర్లతో మాట్లాడారు. ఈ ఏడాది మీడియం, లోగ్రేడ్‌ల దిగుబడి అధికంగా వచ్చినందున రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని బయ్యర్లకు సూచించారు. రైతులు పొగాకు బేళ్ల దెబ్బతినకుండా, హీట్ రాకుండా, అన్యపదార్థాలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం వేలాన్ని పరిశీలించారు. ఆయన వెంట బోర్డు సభ్యుడు బొడ్డపాటి బ్రహ్మయ్య, వేలం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ ఉన్నారు. కాగా పొగాకు గరిష్ఠ ధర కిలో రూ.239 పలికింది.

అవీ..ఇవీ..

ఎన్నికల విధులపై అవగాహన ఉండాలి

• కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 12 : పోలింగ్ ప్రక్రియలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తమ విధులపై తప్పకుండా అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. అందుకోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని స్పందనహాలులో శుక్రవారం మాస్టర్ ట్రైనర్లు, మెంటార్లతో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. శిక్షణ కార్యక్రమాల్లో గుర్తించిన అంశాలు, లోపాలు, వాటిని సరిదిద్దేందుకు చేపట్టాల్సిన చర్యలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈనెల 5నుంచి 7వతేదీ వరకు పీవోలు, ఏపీవోలకు మొదటి విడత శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. రెండో విడత శిక్షణ ఈనెల 13,14తేదీల్లో నిర్వహిస్తునట్లు తెలిపారు. ఓపీవోలకు కూడా శిక్షణ ఇస్తామన్నారు. ఈసారి ఓపీవోలు కూడా రిసెప్షన్ కేంద్రాలకు వచ్చేలా ఆదేశాలు జారీ చేస్తామని, వారు నిర్వహించాల్సిన విధులపైనా మండలస్థాయిలో ప్రత్యేక అవగాహన తరగతులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, డీఆర్వో శ్రీలత, పోస్టల్ బ్యాలెట్ల నోడల్ అధికారి విశ్వేశ్వరరావు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వాహన తనిఖీపై ప్రత్యేక నిఘా



వాహనాల తనిఖీ చేపడుతున్న ఎస్సై మహేష్

మద్దిపాడు, ఏప్రిల్ 12: గుండ్లపల్లి పరిశ్రమల కేంద్రం జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద వాహనాల రాకపోకలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. శుక్రవారం చెక్‌పోస్టు వద్ద వాహనాలను ఆయన స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మద్యం, నగదు, బంగారు ఆభరణాలుతో రాజకీయ నాయకులు ఓటర్లను ప్రలోభాలకు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని, కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నిరంతరం తనిఖీలు చేపడుతున్నామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పోలీస్ నిఘా ఉంచామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఆయన చెప్పారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళులు



నివాళులర్పిస్తున్న రిజిస్ట్రార్ హరిబాబు

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 12: ఒంగోలులోని ఆంధ్రకేసరి విశ్వవిద్యా లయంలో శుక్రవారం డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ బి.హరిబాబు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సామాజిక మార్పు కోసం అంబేడ్కర్ చేసిన సేవలను కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ జి.రాజమోహన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.నిర్మలామణి, కేవీఎస్.రాజు, జి.సోమశేఖర్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త హర్షప్రీతమ్‌దేవ్‌కుమార్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ నాయకుల దాడులు దారుణం

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 12: ఒంగోలులో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వలంటీర్‌ను ప్రశ్నిస్తే వైసీపీ నాయకులు దాడులు చేయడం దుర్మార్గంగా ఉందని బీజేపీ ఉపాధ్యక్షుడు రాయపాటి అజయ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. వలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇచ్చినా ఇంకొక వైపు నాలుగు నెలల గర్భిణి అయిన వలంటీర్ ద్వారా ఒంగోలు వైసీపీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రచారంలో వినియోగించడం దారుణమని ఆరోపించారు. ఈ విషయాన్ని ప్రశ్నించిన వారిపై దాడి చేయడమే కాక రిమ్స్ వద్ద వైసీపీ నేతలు దౌర్జన్యంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఎన్‌డీఏ కూటమి గెలుపు ఖాయమన్నారు. ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి దామచర్ల జనార్దన్ ఘన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

నేడు ఎంపీ మాగుంట రాక

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 12 : ఒంగోలు లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి రెండు రోజుల పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. శనివారం సాయంత్రం ఐదు గంటలకు స్థానిక రామనగర్‌లోని మాగుంట కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. అనంతరం నగరంలో జరిగే పలు కార్యక్రమాలకు హాజరవుతారు. ఆదివారం ఉదయం 11 గంటలకు కనిగిరి నియోజకవర్గంలో జరిగే పలు కార్యక్రమాల్లో మాగుంట పాల్గొంటారు.

దివ్యాంగులకు వైకల్య నిర్ధారణ పరీక్షలు

ఒంగోలు(విద్య), ఏప్రిల్ 12 : ఒంగోలుడివిజన్ పరిధిలోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు శుక్రవారం స్థానిక డాన్‌బాస్కో స్కూలులో వైకల్య నిర్ధారణ ఉచిత శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని డీఈవో సుభద్ర ప్రారంభించారు. దివ్యాంగ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు 153 మంది హాజరైనట్లు సహిత విద్యా జిల్లా ఇన్‌చార్జి కో ఆర్డినేటర్ ఎం.రమేష్ తెలిపారు.

పొగాకు గరిష్ఠ ధర కిలో రూ.237

సంతనూతలపాడు, ఏప్రిల్ 12: పేర్నమిట్ట సమీపంలో ఒంగోలు-1వ పొగాకు బోర్డు వేలం కేంద్రంలో శుక్రవారం పొగాకు గరిష్ఠ ధర కిలో రూ.237 పలికింది. కందులూరు నుంచి 1,053 బేళ్ల రాగా 863 బేళ్ల అమ్ముడయ్యాయి. 190 బేళ్ల తిరస్కరణకు గురైనట్లు ఆక్షన్ సూపరింటెండెంట్ రవికాంత్ తెలిపారు. కనిష్ఠ ధర రూ.220, సరాసరి ధర రూ.228.40 వచ్చినట్లు ఆయన చెప్పారు.

పాస్టర్‌కు కమిటీని నియమించే అధికారం లేదు



మాట్లాడుతున్న కమిటీ సభ్యులు

ఒంగోలు(కార్పొరేషన్), ఏప్రిల్ 12 : ఒంగోలులోని జువెట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ ఆషేర్ పాల్‌కు కమిటీ నియమించే అర్హత లేదని కొందరు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక చర్చి ఆవరణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాలేటి జెరూషా, వై. స్వరూప్ మాట్లాడారు. జేఎంబీ చర్చి కమిటీ నియామకంలో కొందరు అల్లరిమూకలు తమపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారన్నారు. అయితే అలర్లకు పాస్టర్ ఆషేర్‌పాల్ కారణమని ఆరోపించారు. తమ కమిటీ చర్చి బైలా ప్రకారం ఏర్పాటు అయిందని తెలిపారు. ఆషేర్‌పాల్ చర్చిని రెండుగా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ఇందుకు డీజే ఆశీర్వాదం, కొందరు వ్యక్తులతో సంఘంలో అలజడులు సృష్టిస్తున్నారని విమర్శించారు. తమదే వాస్తవమైన తెలిపారు. సమావేశంలో ప్రణయ్, సోమయాజులు పాల్గొన్నారు.

15న కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం

నాగులుప్పలపాడు, ఏప్రిల్ 12 : ఉప్పుగుండూరు కాపు కళ్యాణమండపంలో ఈనెల 15న బాపట్ల పార్లమెంట్ కాంగ్రెపార్టీ అభ్యర్థి జేడీ.శీలం, సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి పాలపర్తి విజేస్‌రాజ్ పరిచయ కార్యక్రమం జరుగుతుందని ఆ పార్టీ నాయకులు తెలిపారు. శుక్రవారం ఉప్పుగుండూరులో కాంగ్రెస్ పార్టీనాయకులు సమాయత్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు గంటా అంజిబాబు మాట్లాడుతూ ఈ సమావేశాన్ని శ్రేణులు జయప్రదం చేయాలని అయన కోరారు.

ఉద్యోగి మద్యం అక్రమ రవాణా..పట్టివేత

మద్దిపాడు, ఏప్రిల్ 12:మద్దిపాడు మండలం వెల్లంపల్లిలో శుక్రవారం 50 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఈబీ సీఐ మారయ్యబాబు తెలిపారు. గ్రామంలోని ప్రభుత్వ మద్యం దుకాణంలో పనిచేస్తున్న కొల్లా భానుచంద్ర రసీదు లేకుండా అక్రమంగా తీసుకెళ్తున్న మద్యం సీసాలను ఆయన స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, భానుచంద్రను విధులనుంచి తొలగించేలా చర్యలు తీసుకోనున్నట్లు సీఐ తెలిపారు.

8 మంది వలంటీర్లు రాజీనామా

మద్దిపాడు, ఏప్రిల్ 12: మల్లవరం సచివాలయంలో పనిచేస్తున్న 8 మంది వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. గ్రామానికి చెందిన మర్రిపూడి రేవతి, నారా కృష్ణవేణి, బత్తుల అనిల్, దాసరి రమేష్, షేక్ మనీషా, పొదిలి వెంకట్రావు, గుండ్లాపల్లి మణికంఠ, పటాన్ ఖాదర్‌బీలు రాజీనామా పత్రాలను అందజేసినట్లు ఈవోఆర్డీ రఘుబాబు తెలిపారు.

15న పాకలలో బీసీల ఆత్మీయ సమ్మేళనం

కొండపి, ఏప్రిల్ 12 : నియోజకవర్గ స్థాయి బీసీల ఆత్మీయ సమ్మేళనం ఈనెల 15న పాకల బీచ్‌లో నిర్వహిస్తున్నట్లు టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బత్తుల నారాయణస్వామి తెలిపారు. ఎమ్మెల్యే స్వామి, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యతోపాటు పలువురు బీసీ నాయకులు పాల్గొంటారని, నియోజకవర్గంలోని బీసీలంతా హాజరుకావాలని కోరారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీహర్షిణి విజయఢంకా



విద్యార్థులను అభినందిస్తున్న నిర్వాహకులు

ఒంగోలు(విద్య), ఏప్రిల్ 12: ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ఒంగోలులోని శ్రీహర్షిణి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయఢంకా మోగించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎ.మధుకిరణ్, ఎం.వెంకట్రావు, బి.హర్షవర్ధన్‌లు 470కి 464 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. ఎస్.మృదుల, ఆర్.యశ్వత, ఎస్.శివారెడ్డి, వి.జాన్ తేజ 463 మార్కులు సాధించారు. బైపీసీలో కె.హారిక, షేక్ కౌసర్‌లు 429, ఎంఈసీ విభాగంలో ఎస్. సుహాసిని 468, సీఈసీ విభాగంలో ఎ.రవీంద్ర 469, ఎస్.సాయిదుర్గ, టి.రవీంద్ర 467 మార్కులు సాధించారు 216 మంది విద్యార్థులకు 400కుపైగా మార్కులు పొందారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో శరణ్య 983, పి.బేగం 980 మార్కులు, బైపీసీలో డి.ప్రియాంక 983 మార్కులు సాధించారు. 115మంది విద్యార్థులు 900లకుపైగా మార్కులు పొందారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక కళాశాలలో నిర్వహించిన అభినందన సభలో చైర్మన్ గోరంట్ల రవికుమార్ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డీన్ డి.ఆంజనేయులు, ప్రిన్సిపాల్ కె.నారాయణ, డి.రమేష్, ఏవో శేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య విద్యార్థులకు ఉత్తమ మార్కులు



అభివాదం చేస్తున్న విద్యార్థులు

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 12: ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఒంగోలులోని శ్రీ చైతన్య విద్యా సంస్థల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో బత్తుల తేజశ్విని, జి.సింధుప్రియలు 470కి 466 మార్కులు, గోసుల వర్షితసాయిలక్ష్మి, నిమ్మగడ్డ నవ్యదీపికలు 465 మార్కులు, అలాగే 464కు పైగా మార్కులను 13 మంది, 460కి పైగా మార్కులను 96 మంది విద్యార్థులు సాధించారు. సీనియర్ ఇంటర్‌లో జి.మౌనిక 989 మార్కులు, 975 మార్కులకు పైగా 129 మంది విద్యార్థులు పొందారు. ఇక సీనియర్ ఇంటర్‌లో 96శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శుక్రవారం స్థానిక కళాశాలలో డీన్ ఎం.రామకృష్ణ అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల విద్యార్థినుల ప్రతిభ



లక్ష్మీతనూజ

ఒంగోలు(విద్య), ఏప్రిల్ 12 : కార్పొరేట్ కళాశాలల విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి శభాష్ అనిపించారు. బైపీసీ, ఎంపీసీ గ్రూపుల్లో గ్రామీణ విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి సత్తా చాటారు. కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాల సీనియర్ ఇంటర్ బైపీసీ విద్యార్థిని తన్నీరు దివ్య 975 మార్కులు సాధించారు. చీమకుర్తి ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థిని పుప్పాల లక్ష్మీతనూజ జూనియర్ ఇంటర్ ఎంపీసీలో 460 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన ఇరువురు విద్యార్థులను ఆర్ఐవో సైమన్‌విక్టర్ అభినందించారు.

30వ డివిజన్‌లో టీడీపీ ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఒంగోలు(కార్పొరేషన్), ఏప్రిల్ 12: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నగరంలో ప్రచారం ఊపందుకుంది. టీడీపీ కూటమి అభ్యర్థి దామచర్ల జనార్దన్ సూచనతో శుక్రవారం 30వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు నత్తల కనకారావు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్ళి టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించారు. వచ్చే నెల 13వ తేదిన జరిగే ఎన్నికలలో తెలుగుదేశం కూటమి అభ్యర్థి దామచర్ల జనార్దన్‌ను గెలిపించాలని, సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గలగల వెంకీ, గలగల పవన్, బాబు, సుబ్బారావు, పి. ఆంజనేయులు, పి.శ్రీను, ఎ.మలకయ్య పాల్గొన్నారు.

ఇరిగేషన్ చీఫ్‌ఇంజనీర్‌గా శ్రీనివాసులురెడ్డి

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 12: జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్‌గా ఎం.శ్రీనివాసులురెడ్డిని నియమిస్తూ ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరి శశిభూషణ్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. అనంతపురం ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈగా పనిచేస్తున్న శ్రీనివాసులురెడ్డిని ఇక్కడికి పూర్తి అదనపు బాధ్యతలతో నియమించారు. ఒంగోలు డివిజన్-2 జీఆర్‌పీ ఈఈగా పనిచేస్తున్న నాగమురళీమోహన్‌ను ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈగా పూర్తిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

మెరిసిన మూలగుంటపాడు విద్యార్థిని



ఆలూరు కిరణ్మయి

సింగరాయకొండ, ఏప్రిల్ 12 : ఇంటర్ పరీక్షా ఫలితాల్లో మూలగుంటపాడు విద్యార్థిని ఆలూరు కిరణ్మయి సత్తా చాటింది. సీనియర్ ఇంటర్ బైపీసీలో 990 మార్కులు సాధించి రాష్ట్రంలోనే అత్యుత్తమ ప్రతిభ కనబర్చింది. కిరణ్మయి విజయవాడలోని శ్రీగోసలైట్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించింది. తండ్రి ఏవీ గిరిబాబు జిల్లా ప్రభుత్వ పాఠ్య పుస్తక గోదాములో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. తల్లి విజయశాంతి గృహిణి. రాష్ట్రంలో ద్వితీయస్థానాన్ని కైవసం చేసుకున్న ఆమెను పలువురు అభినందించారు.

మద్యం అక్రమ రవాణాపై దృష్టి సారించాలి

● ఎస్ఈబీ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు

సింగరాయకొండ, ఏప్రిల్ 12 : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మద్యం ప్రవాహాన్ని నియంత్రించాలని, అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్ఈబీ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.శ్రీనివాసులు అధికారులకు సూచించారు. శుక్రవారం సింగరాయకొండ ఎస్ఈబీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్యం అక్రమ నిల్వలు, పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం తరలింపుపై నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా మద్యం పంపిణీ చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. 2019 ఎన్నికల సందర్భంగా నమోదు చేసిన కేసులు, 2024లో నమోదు చేసిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ప్రభాకర్, ఎస్ఈబీ సీఐ నరహరి, ఎస్సై దయాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

‘నీ రాజకీయ జీవితానికి కొండపిలో చరమగీతం’

నియోజకవర్గాలు మారుతూ ప్రజలను మోసం చేయడం ఇక కుదరదు..

మంత్రి సురేష్‌నుద్దేశించి ఎమ్మెల్యే స్వామి ఘాటు వ్యాఖ్యలు

కొండపిలో టీడీపీ కూటమి నేతలు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

దాడులకు పాల్పడతారు జాగ్రత్త : రియాజ్

తెలుగుదేశంతోనే అభివృద్ధి : సత్య



ఆత్మీ సమ్మేళనానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు



సంఘీబావం ప్రకటిస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు

కొండపి, ఏప్రిల్ 12 : 'నేను లోకల్. ఇక్కడి ప్రజలకు జవాబుదారీగా ఉండి పనిచేస్తున్నాను. నీవు ప్రాతినిధ్యం వహించిన ఏనియోజకవర్గంలోనైనా ప్రజలకు జవాబుదారీగా ఉన్నావా? ఉంటే వరుసగా ఒకే నియోజకవర్గంలో ఎందుకు పోటీ చేయడం లేదు. నియోజకవర్గాలు మారుతూ ప్రజలను మోసం చేయడం ఇక కుదరదు. కొండపి ప్రజలు నీకు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. నీ రాజకీయ జీవితానికి చరమగీతం పాడనున్నారు' అని మంత్రి సురేష్‌నుద్దేశించి కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం స్థానిక కామేపల్లి రోడ్డులోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో జరిగిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తల నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. ఇప్పుడు కొండపి నియోజకవర్గానికి వలస వచ్చిన మంత్రి గతంలో పోటీ చేసిన సంతనూతలపాడు, ఎర్రగొండపాలెం నియోజకవర్గాలను ఎందుకు అభివృద్ధి చేయలేకపోయారో సమాధానం చెప్పాలన్నారు. ఇప్పుడు కొండపిని అభివృద్ధి చేస్తానంటున్న సురేష్. ఎర్రగొండపాలెంలో తాగునీటి సమస్యను ఎందుకు పరిష్కరించలేదన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే హడావుడిగా ఎన్నికల కోసం ప్రారంభిస్తుంటే చూస్తూ ఉన్న నీవు మంత్రివా అని ప్రశ్నించారు. నిర్వాసితులకు ప్రభుత్వం నుంచి డబ్బులు ఎందుకు ఇప్పించలేకపోయావని ప్రశ్నించారు. మార్కాపురాన్ని జిల్లాగా చేయాలన్న ప్రజల ఆకాంక్షలను పట్టించుకున్నావా? ముఖ్యమంత్రికి చెప్పి మార్కాపురాన్ని జిల్లాగా ఎందుకు చేయించలేకపోయావు? అని స్వామి విమర్శించారు. ఎప్పటికప్పుడు నియోజకవర్గాలు మారుతూ మోసం చేస్తున్న నీబుట్టలో కొండపి నియోజకవర్గ ప్రజలు పడబోరని స్వామి అన్నారు. కొండపి అభివృద్ధికి టీడీపీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన నిధులను కూడా వైసీపీ ప్రభుత్వం ఖర్చు చేయలేదని స్వామి విమర్శించారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు రియాజ్ మాట్లాడుతూ వైసీపీ నాయకులు ఓటమి భయంతో కూటమి నాయకులు, కార్యకర్తలపై దాడులకు తెగబడుతున్నారన్నారు. ఒంగోలులోనూ ఇదే జరిగిందన్నారు. కొండపి నియోజకవర్గంలో కూడా దాడులు కొనసాగే అవకాశం ఉందని, వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కూటమి అభ్యర్థులైన ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డిని, కొండపి ఎమ్మెల్యేగా స్వామిని గెలిపించుకోవాలన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మాట్లాడుతూ నియోజకవర్గాన్ని స్వామి అభివృద్ధి పథంలో నడిపారని, తిరిగి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. కూటమి పార్టీల భాగస్వామ్యాన్ని మరువబోమని, నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. సమ్మేళనంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, మాజీ అధ్యక్షుడు పి.వి.కృష్ణారెడ్డి, జనసేన ఒంగోలు నాయకుడు జడా బాలనాగేంద్ర, జనసేన పార్టీ కొండపి నియోజవకర్గ సమన్వయకర్త కనపర్తి మనోజ్‌కుమార్, బీజేపీ కొండపి నియోజకవర్గ అధ్యక్షుడు బాలకోటయ్య, యువమోర్చ నాయకుడు దామోదరం, జిల్లా నాయకుడు రవిశంకర్, జనసేన జిల్లా నాయకులు రమేష్, చిట్టిరెడ్డి, టీడీపీ కొండపి నియోజకవర్గ సమన్వయకర్త అడకా స్వాములు, నాయకులు బొడ్డపాటి యల్లమందనాయుడు, పోకూరి రవీంద్రబాబు, పోటు పెదబాబు, కామని విజయ్‌కుమార్, చదలవాడ చంద్రశేఖర్, కూరపాటి రాఘవరెడ్డి, ఐనంపూడి రమేష్, చీమకుర్తి కృష్ణ, జనసేన, బీజేపీ ఆరుమండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

19న స్వామి నామినేషన్

టీడీపీ కూటమి కొండపి అభ్యర్థిగా ఎమ్మెల్యే స్వామి ఈనెల 19న నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ మేరకు ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు. ఇదే ఆహ్వానంగా భావించి నాయకులు, కార్యకర్తలు కొండపిలో జరిగే నామినేషన్ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. నామినేషన్ అనంతరం టంగుటూరు రోడ్డులో సభ ఉంటుందన్నారు. సమావేశం అనంతరం సభాస్థలాన్ని స్వామి, సత్య పరిశీలించారు.

జయవరంలో వైసీపీకి షాక్!

21 కుటుంబాలు టీడీపీలో చేరిక ● కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే స్వామి



వైసీపీ నుంచి టీడీపీలో చేరిన కుటుంబాలతో ఎమ్మెల్యే స్వామి, సత్య



అంబేడ్కర్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే స్వామి

టంగుటూరు, ఏప్రిల్ 12 : మండలంలోని జయవరంలో వైసీపీకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన 21 కుటుంబాల వారు శుక్రవారం టీడీపీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు కామని విజయ్‌కుమార్ అధ్యక్షతన గ్రామంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జయవరంలో రూ.1.20 కోట్లతో సిమెంటు రోడ్లు నిర్మించామని చెప్పారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామంలో ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని విమర్శించారు. గ్రామంలోని యానాదులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు వివాదాస్పదం కావడంతో ఒక్కరూ ఇల్లు నిర్మించుకోలేదన్నారు. టీడీపీ ప్రభుత్వం రాగానే వారు కోరుకున్న చోట ఒక్కొక్కరి పేరున 2 సెంట్ల స్థలం ఇచ్చి ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నాయకుడు బెజవాడ వెంకటేశ్వర్లు, స్థానిక టీడీపీ నాయకులు యరమోసు సుధాకర్‌బాబు, మల్లవరపు కృష్ణారెడ్డి, కొల్లి వెంకటేశ్వర్లు(కేవీ) చుండి నరసింహారావు, కరవది మోహనరావు నేతృత్వంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

దళితుల కోసం చంద్రన్న సంక్షేమ రక్ష

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే దళితుల సంక్షేమం కోసం చంద్రన్న సంక్షేమ రక్ష కింద వివిధ పథకాలను అమలు చేస్తామని ఎమ్మెల్యే స్వామి తెలిపారు. శుక్రవారం రాత్రి ఆయన స్థానిక అంబేడ్కర్‌నగర్, అరుంధతీవాడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు, టీడీపీ గతంలో దళితుల అభివృద్ధి కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలు, ఈసారి అధికారం చేపట్టగానే చేపట్టబోయే ప్రగతిని ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కామని విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, బెజవాడ వెంకటేశ్వర్లు, సర్పంచ్ మద్దిరాల మమత, తెలుగు యువత నేత అబ్బూరి అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో సీసీపుటేజ్ బయటపెట్టాలి

ఎమ్మెల్యే బాలినేని రెండు గంటల మంతనాలు ప్రజలకు తెలియాలి ● టీడీపీ నాయకుల డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాసరావు

ఒంగోలు(కార్పొరేషన్), ఏప్రిల్ 12: అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఒంగోలు వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో వైసీపీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, సీఐ లక్ష్మణ్ మధ్య జరిగిన సంభాషణపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఒంగోలులోని టీడీపీ కార్యాలయంలో ముందుగా మాజీ మునిసిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ బుధవారం రాత్రి నగరంలోని సమతానగర్, అలాగే జీజీహెచ్‌లో వైసీపీ నేతలు చేసిన దౌర్జన్యకాండ ప్రజలందరికీ తెలిసిన విషయమే అన్నారు. అయితే జీజీహెచ్‌లో చేసిన గొడవలో బాధ్యులుగా గుర్తించి వన్‌టౌన్ పోలీసులు కేసులు నమోదు చేశారన్నారు. దీనిపై వన్‌టౌన్ పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తుండగా, అధికారం అడ్డుపెట్టుకుని స్వయంగా ఎమ్మెల్యే బాలినేని నేరుగా సీఐ రూములో రెండుగంటల పాటు చేసిన మంతనాలు బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రచారంలో తెలుగుదేశం పార్టీ వారిపైనే దాడి చేసి, మరలా టీడీపీ వారిపైనే అట్రాసిటీ కేసులు బనాయించడం దుర్మార్గ చర్య అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాలినేని నేరుగా సీఐ రూములో కూర్చుని ఏమిచేశారో ప్రజలకు తెలియాలన్నారు. అయితే ఆ సమయంలో బాలినేని తన అనుచరులను అరెస్టు చేసినందుకు సీఐ లక్ష్మణ్‌పై చేయి చేసుకున్నట్టు బయట ప్రచారం జరుగుతోందని చెప్పారు. దౌర్జన్యాలకు పాల్పడటం, ప్రజల్లో సానుభూతి పొందడం బాలినేనికి ప్రతిసారీ ఎన్నికల్లో అలవాటుగా మారిందని విమర్శించారు. ఇలాంటి నీచ రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు. బాలినేని కంటే ముందు నుంచే తాను రాజకీయాలలో ఉన్నానని ఆయన చెప్పారు. చట్టాలు, నిబంధనలు తమకు తెలుసని మంత్రి తెలిపారు. గెలుపు కోసం మహిళలను అడ్డుపెట్టుకుని మాట్లాడుతున్న బాలినేని ఆయనకే కుటుంబం ఉందా అని ప్రశ్నించారు. వైసీపీ నేతలు దాడిచేసిన ప్రభావతి వాళ్ళది కుటుంబం కాదా, ఆమె మహిళా కాదా అని ప్రశ్నించారు. దీనిపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించి నిబంధనల ఉల్లంఘనపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. మాజీ ఏఎంసీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, ఎద్దు శశికాంత్‌భూషణ్, ముత్తన శ్రీనివాసరావు తదితరులు మాట్లాడుతూ వైసీపీ గూండాలు రౌడీయిజం చేసి టీడీపీ వాళ్ళపై కేసులు పెట్టడం దారుణమన్నారు. సమతానగర్, జీజీహెచ్‌లో, వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో వందల కొద్ది కార్యకర్తలతో వచ్చేసి హడావిడి చేసిన బాలినేని తీరు మార్చుకోవాలని హితవు పలికారు.

మద్యపాన నిషేధం పేరుతో జగన్ లూటీ

● టీడీపీ జిల్లా అధ్యక్షుడు నూకసాని



సమావేశంలో మాట్లాడుతున్న నూకసాని బాలాజీ

ఒంగోలు(కార్పొరేషన్), ఏప్రిల్ 12 : మద్యపాన నిషేధం పేరుతో జగన్‌రెడ్డి లక్షల కోట్లు రూపాయలు లూటీ చేశారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ విమర్శించారు. శుక్రవారం ఒంగోలు నగరం భాగ్యనగర్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి, ప్రభుత్వ దుకాణాల్లో లక్షల కోట్లు దోచుకున్నారన్నారు. డిజిటల్ పేమెంట్‌లు నిషేధించారన్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు షేక్ రియాజ్ మాట్లాడుతూ జగన్ హయాంలో మద్యం బ్లాక్ మార్కెట్‌లో విచ్చలవిడిగా సరఫరా అవుతుందన్నారు. మద్యపాన నిషేధం అంటే ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. జగన్‌రెడ్డి సోదరుడు అనీల్‌రెడ్డి మద్యం వ్యాపారంలో ఆరితేరిపోయారని, రాబోయే ఎన్నికల్లో జగన్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మీడియా సమావేశంలో బీజేపీ అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, పలువురు టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

పీఎన్‌సీఏ విద్యార్థుల ప్రతిభ

సింగరాయకొండ, ఏప్రిల్ 12 : ఇంటర్ పరీక్షా ఫలితాల్లో స్థానిక పీఎన్‌సీఏ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో డి.జ్యోతిక 916 మార్కులు, జూనియర్ ఇంటర్ ఎంపీసీలో జీవన్ క్రాంతి 420, డి.హర్షిత 412, కె.యుగంధర్ 406, బాలాజీ 401 మార్కులు సాధించారు. జూనియర్ వెటర్నరీ కోర్సులో పల్లెపాటి స్వాతి 465, మల్లభుని తిరుపతమ్మ 459, పి.గాయత్రి 456 మార్కులతోపాటు 13 మంది విద్యార్థులు 400పైగా మార్కులు సాధించారు. సీనియర్ డైరీ కోర్సులో గుల్షాన్‌కు 947, జి.పూజితకు 919, దాసరి హారికకు 909 మార్కులు వచ్చాయి. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ పి.శ్రీనివాసరావు, కరస్పాండెంట్ డాక్టర్ గీతారాణి, ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, అధ్యాపక బృందం అభినందించారు.

ఇంటర్ సెకండియర్‌లో 223 మంది పాస్



తన్నీరు దివ్య (975)

కొండపి, ఏప్రిల్ 12 : మండలంలోని నాలుగు కళాశాలల్లో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం పరీక్షలను 291 మంది రాయగా 223మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈవోలు కె.సురేఖ, పి.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 98 రాయగా 43 మంది పాసయ్యారు. ఈకళాశాలకు చెందిన బైపీసీ విద్యార్థిని తన్నీరు దివ్య 975 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. కొండపి ఏపీఆర్‌జేసీలో 69 మంది పరీక్షలు రాయగా 65మంది పాసయ్యారు. ఈ కళాశాల విద్యార్థిని జె.స్వాతిలక్ష్మి బైపీసీలో 964మార్కులు సాధించారు. చాణిక్య జూనియర్ కళాశాలలో 112 మంది పరీక్షలు రాయగా 106 మంది ఉత్తీర్ణులయ్యారు. బైపీసీ విద్యార్థిని ఎస్‌కె ఫర్హానా 979మార్కులు సాధించారు. కె.ఉప్పలపాడు జడ్పీస్కూల్‌లోని కళాశాలకు చెందిన 12మంది పరీక్షలు రాయగా 9మంది పాసయ్యారు. ఈస్కూల్ విద్యార్థిని వి.ఉదయలక్ష్మి బైపీసీలో 832మార్కులు సాధించింది. కొండపి ప్రభుత్వ కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన దివ్యను ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వర్లు అభినందించారు.

ఎన్నికల నిబంధనలను అందరూ పాటించాలి

కొండపి, ఏప్రిల్ 12 : ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని సీఐ పాండురంగారావు సూచించారు. శుక్రవారం రాత్రి ఆయన కొండపి గ్రామ పంచాయతీలోని కట్టావారిపాలెంలో ఓటర్లు, ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం 144 సెక్షన్ అమలులో ఉన్నందున జనం గుంపులుగుంపులుగా ఉండకూడదన్నారు. ఎన్నికల కేసుల్లో ఇరుక్కుంటే జీవితాలు నాశనమవుతాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేందుకు రాజకీయ పార్టీల నాయకులు కూడా సహకరించాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఎస్సై కృష్ణబాజీబాబు సిబ్బంది ఉన్నారు.

జిల్లాకు చేరిన సాగర్‌జలాలు

● ఎస్ఎస్ ట్యాంకులు నింపుతామన్న అధికారులు



త్రిపురాంతకం వద్ద ప్రవహిస్తున్న సాగర్ జలాలు

త్రిపురాంతకం, ఏప్రిల్ 12: జిల్లా తాగునీటి అవసరాల కోసం విడుదల చేసి న సాగర్ జలాలు శుక్ర వారం ఉదయానికి జిల్లాకు చేరాయి. జిల్లా సరిహద్దు 85/3 హెడ్ రెగ్యులేటర్ వద్ద శుక్రవారం సాయంత్రానికి 7.5 అడుగుల లోతుతో 2,003 క్యూసెక్కుల నీరు జిల్లాలోకి ప్రవహిస్తోంది. ఈఈ పూర్ణచంద్, డీఈఈ విజయలక్ష్మి, ఏఈఈలు, ఎస్సై సాంబశివయ్య నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నెస్పీ అధికారులు మాట్లాడుతూ తాగునీటి అవసరాలకు నీటిని విడుదల చేశారన్నారు. జలాలు రామతీర్థం జలాశయంతోపాటు అన్ని ఎస్ఎస్ ట్యాంకులు నింపుతామని పేర్కొన్నారు.

సాగర్ నీరు దుర్వినియోగం కాకుండా చర్యలు

తాగునీటి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కాల్ సెంటర్ ● కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 12: సాగర్ నీరు పక్కదాని పట్టకుండా సమగ్ర పర్యవేక్షణకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. ఈనెల 8న నాలుగు జిల్లాలకు కలిపి సాగర్ కుడికాలువ నుంచి 5 టీఎంసీల నీటిని తాగునీటి కోసం ప్రాజెక్టు నుంచి విడుదల చేశారన్నారు. ఈ జలాలు శుక్రవారం జిల్లాలోకి ప్రవేశించాయన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. నీరు దుర్వినియోగం కాకుండా పల్నాడు, జిల్లా అధికారులను సమన్వయం చేసుకుంటూ పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్ సిబ్బందితో నిరంతరం పహరా పెట్టినట్లు తెలిపారు. తాగునీటి సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌లో కాల్‌సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అందుకోసం 9100121605 నెంబర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 58 ఆవాస ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు అనుమతించామని, మరో 84 అవాసాలకు వచ్చేనెల 1నుంచి నీటిని సరఫరా జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసుకుందాం

● టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి
● మేనిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం


తాళ్లపల్లిలో ప్రజలకు నమస్కరిస్తున్న అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, ఏప్రిల్ 12 : ఎన్‌డీఏ కూటమి తరపున పోటీలో ఉన్న తనను ప్రజలు ఓటుతో ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపుతానని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం మండలంలోని తాళ్లపల్లి, కొమ్మునూరు, బ్రాహ్మణపల్లి, ఎగ్గెన్నపల్లి, వేములపాడు, నల్లగట్ల, వెంకటాపురం, బురుజుపల్లె గ్రామాల్లో ఆయన పర్యటించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అవ్వతాతలకు ప్రతినెలా రూ.4వేలు, వికలాంగులకు రూ.6 వేల పింఛన్ నగదును వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే వచ్చి అందజేస్తామన్నారు. తాను శాసనసభ్యునిగా ఉన్న కాలంలో తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలను నాయకులు, కార్యకర్తలకు వివరించారు. నియోజకవర్గ ప్రజలు తమ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి తనను గెలిపించాలని కోరారు. తాను స్థానికుడినని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. అయితే తన మీద పోటీ చేసే వ్యక్తి బదిలీపై వచ్చారని ఆయన్ను నమ్మే పరిస్థితి ప్రజల్లో లేదన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసరెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి, వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, నాయకులు బోదనబోయిన గోపాల కృష్ణయాదవ్, కొమ్మునూరు సర్పంచ్ సుబ్బారెడ్డి, అంకనాంపల్లె శేఖర్ పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి కృషి : ముత్తుముల పుష్పలీల

గిద్దలూరు టౌన్ : మహిళల సంక్షేమానికి టీడీపీ కృషి చేస్తుందని టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి భార్య ముత్తుముల పుష్పలీల అన్నారు. శుక్రవారం పట్టణంలోని 7వ వార్డు పరిధిలోని మూడు కొళాయిల వీధి, షాపు బజారు, పూసలబజారు, మోహన్‌నగర్ ప్రాంతాలలో ఆమె ఇంటింటి పర్యటన చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ మానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పుష్పలీల మాట్లాడుతూ కూటమి అధికారంలోకి రాగానే మహాశక్తి పథకం ద్వారా మహిళలకు ప్రతినెలా ఆడబిడ్డ నిధి ద్వారా రూ.1500 రూపాయలు, తల్లికి వందనం ద్వారా ఇంట్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఏటా రూ.15వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏటా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బిల్లా జయలక్ష్మి, జడ్పీటీసీ మాజీ సభ్యురాలు పిడతల సరస్వతి, పట్టణ పార్టీ అధ్యక్షులు షాన్వావలి, టీడీపీ నాయకులు బిల్లా రమేష్, దుత్తా బాలీశ్వరయ్య, కౌన్సిలర్ లొక్కు రమేష్ పాల్గొన్నారు.


బేస్తవారపేటలో ప్రచారం నిర్వహిస్తున్న అశోక్‌రెడ్డి సోదరి గీత


ప్రచారంలో పాల్గొన్న పుష్పలీల

కొమరోలు : స్థానికుడైన ముత్తుముల అశోక్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకొని కొమరోలును అభివృద్ధి చేసుకుందామని ఎంపీటీసీ మాజీ సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి అన్నారు. స్థానిక అంకాలమ్మ గుడి నుంచి చెక్‌పోస్టు వరకు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు బిజ్జాల తిరుమలరెడ్డి, జిల్లా రైతు నాయకులు బిజ్జం రవీంద్రారెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు పులకుర్తి వెంకటేశ్వర్లు, నాయకులు షేక్ నబీ, అబ్దుల్ ఖాదర్, వీరంరెడ్డి కృష్ణమోహన్‌రెడ్డి, బాలిరెడ్డి, వేణమ్మ, శ్రీనివాస చౌదరి, దనిరెడ్డి మోహన్‌రెడ్డి, లాయర్ విజయ్‌కుమార్‌రెడ్డి, యరదేశి పాండు, గుర్రం క్రిష్ణబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బేస్తవారపేట : గిద్దలూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే టీడీపీతోనే సాధ్యమని ముత్తుముల అశోక్‌రెడ్డి సోదరి గీత అన్నారు. శుక్రవారం బేస్తవారపేటలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైసీపీ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి ఆమె ప్రజలకు వివరించారు .రానున్న ఎన్నికల్లో ముత్తముల అశోక్‌రెడ్డి,మాగుంట శ్రీనివాసరెడ్డిలను ప్రజలు ఆశీర్వదించాలని, గత టీడీపీ పాలనలో ముత్తముల అశోక్‌రెడ్డి బేస్తవారపేట మండలంలో చేసిన అభివృద్ధి. కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో జలగం అనిత, ముప్పూరి రాము, పూనూరు భూపాల్‌రెడ్డి, సైదులు, రమణ, నరసింహారావు, రషీదు, బి.అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

అవీ.. ఇవీ..

సమస్యలపై వినతిపత్రం అందజేత


కమిషనర్‌కు సమస్యలు వివరిస్తున్న బీజేపీ నాయకులు

గిద్దలూరు, ఏప్రిల్ 12 : పట్టణంలో నెలకొన్న పలు సమస్యలపై బీజేపీ నాయకులు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని చాలా ప్రాంతాల్లో భూగర్భజలాలు అడుగంటి బోర్లకు అరకొరనీరు వస్తున్నందున నీటిసమస్య ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరారు. మురుగు కాలువల్లో సక్రమంగా పూడిక తీయకపోవడం వలన దుర్వాసనతోపాటు దోమల ఉధృతి పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ సమస్య పరిష్కారం చూపాలని, పార్కింగ్ కోసం స్థలాలు కేటాయించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు, నాయకులు షరీఫ్, రమణ, రామకృష్ణ, సంతోష్‌కుమార్ కమీషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

కాపు, బలిజ సంక్షేమ సేవాసంఘం జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాసప్రసాద్



కంభం, ఏప్రిల్ 12 : కంభం, బేస్తవారపేట, అర్ధవీడు మండలాల బలిజ సంఘం గౌరవాధ్యక్షులు పులి శ్రీనివాసప్రసాద్‌ను కాపు బలిజ సంక్షేమ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ పాలకొల్లులో జరిగిన రాష్ట్ర కార్యవర్గ కమిటీ తీర్మానించింది. ఆ మేరకు వ్యవస్థాపక అధ్యక్షులు, పార్లమెంటు మాజీ సభ్యులు జయగొండి హరిరామజోగయ్య శ్రీనివాస ప్రసాద్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసప్రసాద్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలపాటు కంభం, అర్ధవీడు, బేస్తవారపేట మండలాల బలిజ సేవా సంఘం అధ్యక్షుడిగా, కులాలకు అతీతంగా పలుసేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అదే స్ఫూర్తితో జిల్లాస్థాయిలో కూడా కాపులను ఏకతాటిపైకి తీసుకుని వచ్చి వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. తనకు ఈ పదవి సిఫార్సు చేసిన సంక్షేమ సేన గ్రేటర్ రాయలసీమ ఇన్‌చార్జ్ ఆమంచి రాజేంద్రప్రసాద్‌కు ధన్యవాదాలు తెలిపారు.

జిల్లాకు చేరిన సాగర్‌జలాలు

● ఎస్ఎస్ ట్యాంకులు నింపుతామన్న అధికారులు


త్రిపురాంతకం వద్ద ప్రవహిస్తున్న సాగర్ జలాలు

త్రిపురాంతకం, ఏప్రిల్ 12: జిల్లా తాగునీటి అవసరాల కోసం విడుదల చేసిన సాగర్ జలాలు శుక్రవారం ఉదయానికి జిల్లాకు చేరాయి. జిల్లా సరిహద్దు 85/3 హెడ్ రెగ్యులేటర్ వద్ద శుక్రవారం సాయంత్రానికి 7.5 అడుగుల లోతుతో 2,003 క్యూసెక్కుల నీరు జిల్లాలోకి ప్రవహిస్తోంది. ఈఈ పూర్ణచంద్, డీఈఈ విజయలక్ష్మి, ఏఈఈలు, ఎస్సై సాంబశివయ్య నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నెస్పీ అధికారులు మాట్లాడుతూ తాగునీటి అవసరాలకు నీటిని విడుదల చేశారన్నారు. జలాలు రామతీర్థం జలాశయంతోపాటు అన్ని ఎస్ఎస్ ట్యాంకులు నింపుతామన్నారు.

చెరువులను నింపాలని వినతి

త్రిపురాంతకం, ఏప్రిల్ 12: తాగునీటి కోసం విడుదల చేసిన సాగర్ జలాలతో చెరువులను కుంటలను నింపాలని ఎన్నెస్పీ డీఈఈ విజయలక్ష్మికి మండలంలోని గణపవరం, మేడపి, త్రిపురాంతకం గ్రామాల ప్రజలు వినతిపత్రాన్ని అందజేశారు. స్థానిక డీఈఈ కార్యాలయంలో శుక్రవారం ఆయా గ్రామాల ప్రజలు డీఈఈతో కలిసి తాగునీటి సమస్యపై వివరించారు. భూగర్భ జలాలు అడుగంటడంతో పూర్తిగా ఇబ్బంది కలుగుతందని కుంటలను, చెరువులను నింపితే భూగర్భ జలాలు పెరిగి బోరుబావులకు నీరు వస్తుందన్నారు.

'శ్రీసరస్వతి'విద్యార్థుల విజయభేరి



విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ రమణారెడ్డి

ఒంగోలు(విద్య), ఏప్రిల్ 12: ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ఒంగోలులోని శ్రీసరస్వతి విద్యా సంస్థల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో టాప్ ర్యాంకులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఆరుగురు విద్యార్థులు 470కి 466 మార్కులతో, బైపీసీలో ఒకరు 440కి 435 మార్కులు సాధించి రాష్ట్ర టాపర్లుగా నిలిచారు. జూనియర్ ఎంపీసీలో సీహెచ్.ఉదయకిరణ్, ఎ.వెంకటభానుప్రకాష్, టి.అజయ్‌కుమార్, కె.ప్రతిమ, కె.హేమలత, ఎం.భానుప్రకాష్ 470కి 466 మార్కులు సాధించారు. 11 మంది 470కి 465 మార్కులు, 18 మంది 464 మార్కులు, 126 మంది 460కి పైగా మార్కులు పొందారు. 248 మంది 450కి పైగా మార్కులు సాధించారు. ఇక జూనియర్ బైపీసీలో ఆర్.బ్రెస్సీ 435 మార్కులు సాధించి రాష్ట్ర టాపర్‌గా నిలిచారు. ఆరుగురు 430పైగా మార్కులు సాధించారు. సీనియర్ ఎంపీసీలో కె.సాయికిరణ్ 991 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో శుక్రవారం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను విద్యా సంస్థల చైర్మన్ ఏవీ.రమణారెడ్డి అభినందించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు ఎ.గణేష్‌రెడ్డి, ఎ.గంగాశంకరరెడ్డి, సీఈవో ఎన్‌వీ.సురేష్, డీన్స్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలి

● జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు


మాట్లాడుతున్న డీఏవో శ్రీనివాసరావు

గిద్దలూరు, ఏప్రిల్ 12 : ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు కొనుగోలు చేసిన తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, నాణ్యమైన ఉత్పత్తులను మాత్రమే అమ్మాలని జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎస్.శ్రీనివాసరావు వ్యాపారులకు సూచించారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయం ఆవరణలో నాలుగు మండలాల్లోని ఫర్టిలైజర్ వ్యాపారులతో ఆయన సమావేశమై మాట్లాడారు. చట్టాలకు లోబడి నాణ్యమైన సరుకులను మాత్రమే రైతులకు అందించాలన్నారు. లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీనాయక్, సాంకేతిక వ్యవసాయాధికారి శ్రీనివాస నాయక్, ఆయా మండలాల వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల వేళ వలంటీర్లకు అనారోగ్యం

● ఎంపీడీవోకు రాజీనామా పత్రాల అందజేత


రాజీనామా పత్రాలు చూపుతున్న వలంటీర్లు

త్రిపురాంతకం, ఏప్రిల్ 12: ఎన్నికల వేళ మండలంలోని పలువురు వలంటీర్లు అనారోగ్యం, వ్యక్తిగత కారణాలతో రాజీనామాలు చేశారు. మండలంలోని ఆరు గ్రామ సచివాలయాల్లో పని చేస్తున్న 45 మంది వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేసి విధుల నుంచి తప్పుకున్నారు. మేడపిలో 19 మంది, వెల్లంపల్లి 11 మంది, త్రిపురాంతకం-1 లో ఆరుగురు, గణపవరంలో ముగ్గురు, దూపాడులో నలుగురు, ముడివేములలో ఇద్దరు రాజీనామా చేసినట్లు ఈవోపీఆర్‌డీ ఎన్.మురళీమోహన్ తెలిపారు.

వైసీపీ ప్రచారంలో వలంటీర్

త్రిపురాంతకం, ఏప్రిల్ 12: ఎన్నికల కోడ్‌కు వ్యతిరేకంగా పలువురు వలంటీర్లు పార్టీ ప్రచారాల్లో పాల్గొంటున్నారు. మండలంలోని గొల్లపల్లిలో వైసీపీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వలంటీర్ బిచ్చపోగు శ్యాంసన్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నాడు. ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించాడు. దీనిపై అధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి మరి.

సిద్ధంకు వెళ్లిన ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెండ్


ప్రచారంలో పాల్గొన్న శ్యాంసన్

పుల్లలచెరువు, ఏప్రిల్ 12: ఇటీవల కొనకనమెట్ల వద్ద వైసీపీ నిర్వహించిన సిద్ధం సభకు వెళ్లిన ఫీల్డ్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేస్తూ ఆ శాఖ అధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. పుల్లలచెరువు మండలం కొమరోలు పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఒంటేరు గురుమూర్తి ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించి నట్లు తేలడంతో డ్వామా పీడీ బి అర్జునరావు సస్పెండ్ చేశారు. ఈ మేరకు వైపాలెం ఆర్వో కార్యాలయానికి ఉత్తర్వులు అందినట్లు వై.పాలెం ఎన్నికల కార్యాలయం శుక్రవారం తెలిపింది.

ఇజ్రాయిల్ తీరుపై ఖండన

గిద్దలూరు, ఏప్రిల్ 12 : పాలస్తీన భూభాగంపై ఐక్యరాజ్యసమితి ఆదేశాన్ని బేఖాతరు చేస్తూ ఇజ్రాయిల్ దమనకాండను కొనసాగిస్తోందని, ఎస్ఐవో ప్రతినిధులు పేర్కొన్నారు. అమాయక చిన్నారులపై, ఆసుపత్రులపై, శరణార్థి శిబిరాలపై బాంబుదాడులు చేస్తోందన్నారు. ఆ మేరకు ఇజ్రాయిల్ తీరును ఖండిస్తూ, స్థానిక చిన్నమసీదు ఎదుట పోస్టర్ ఆవిష్కరించారు. ఇజ్రాయిల్ కంపెనీ ఉత్పత్తులను బహిష్కరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్ఐవో జిల్లా అధ్యక్షులు నాయబ్‌రసూల్, రాష్ట్ర సలహామండలి సభ్యులు డాక్టర్ రషీద్, స్థానిక అధ్యక్షులు ఫయాజ్, కార్యదర్శి సుభాని తదితరులు పాల్గొన్నారు.

'ఇంటింటికీ మన కందుల'కు విశేష మద్దతు


కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న రోహిత్‌రెడ్డి

పొదిలి, ఏప్రిల్ 12 : టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి తనయుడు విఘ్నేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటింటికి మన కుందుల మన కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. మండలంలోని పాములపాడు గ్రామంలో శుక్రవారం 'ఇంటింటికి మన కందుల' కార్యక్రమం నిర్వహించారు. నారాయణరెడ్డి, తనయుడు విఘ్నేష్‌రెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్కాపురం ఉమ్మడి టీడీపీ అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డిని, పార్లమెంట్ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజాసేవలో ఇరువురు అహర్నిశలు కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రాభివృద్ధితో పాటు, ప్రజలకు భరోసా కల్పించే వ్యక్తి చంద్ర బాబునాయుడన్నారు. కార్యక్రమంలో గ్రామ, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తర్లుపాడు : మండలంలోని పోతల పాడులో 15 కుటుంబాలు యువ నాయకుడు కందుల రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారిలో మేకల రాజులు, మేకల పెద్దన్న, మేకల చిన్న పెద్దన్న, మేకల పెద్ద రాజన్న, మేకల చిన్న కొండయ్య, మేకల చిన్న రాజయ్య, మేకల పెద్ద కొండయ్యలు ఉన్నారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ పట్ల ప్రజలు ఆదరణ చూపుతున్నారన్నారు. త్వరలో వైసీపీ ఖాళీ అవుతుందన్నారు. బీసీలకు అండగా టీడీపీ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. అనంతరం గ్రామంలో రోహిత్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేస్తు సైకిల్ గుర్తుపై ఓటు వేసి కందుల నారాయణరెడ్డి, మాగుంట శ్రీనివాసులరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉడుముల చిన్నపురెడ్డి, మాజీ ఎంపీపీ పి.ఏసుదాసు, రామిరెడ్డి, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న విఘ్నేష్‌రెడ్డి

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు


అనుచరులతో టీడీపీలో చేరుతున్న వేంకటేశ్వరరెడ్డి

పెద్దారవీడు, ఏప్రిల్ 12: మండలంలోని బద్వీటీ చెర్లోపల్లిలో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ సంఖ్యలో చేరారు. టీడీపీ మార్కాపురం పోల్ మేనేజ్మెంట్ ఇన్‌చార్జి కందుల రామిరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు సమక్షంలో వైసీపీ సర్పంచ్‌గా పోటీ చేసిన బొచ్చు వెంకటేశ్వరరెడ్డి, మరో 65 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. టీడీపీ యువ నాయకులు రాఘవరెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడు మెట్టు శ్రీనివాసరెడ్డి, మాజీ అధ్యక్షుడు గొట్టం శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు జడ్డా రవి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించనున్న టీడీపీ

ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి ఎరిక్షన్‌బాబు


ప్రచారం నిర్వహిస్తున్న ఎరిక్షన్‌బాబు, ఎరిక్షన్‌బాబు, చల్సియా

త్రిపురాంతకం, ఏప్రిల్ 12: రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభంజనం సృష్టించనుందని ఎర్రగొండపాలెం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి కుమారుడు రాఘవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బాబు సూపర్‌సిక్స్ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలతో పాటు ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా వై.పాలెం కూడలి నుంచి ప్రధాన రహదారి లోని ఇళ్లు, దుకాణాలలో సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ మన్నె రవీంద్ర, గూడూరి చెల్సియా, అజిత్‌లతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ టీడీపీకి ఓటేయాలని టీడీపీని గెలిపించాలని కోరారు. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే అది ఒక్క టీడీపీతోనే సాధ్యమన్నారు. టీడీపీ గెలి స్తే రాష్ట్రం ప్రగతి మార్గంలో నడుస్తుందని, కంపెనీలు వస్తాయని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. మార్కాపురం జిల్లా సాధ్యమవుతుందన్నారు. ప్రచారంలో భాగంగా ఎరిక్షన్ బాబు, రాఘవరెడ్డి ఇస్త్రీ చేస్తూ కార్యకర్తలను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు ఎం.వలరాజు, ఎం.శ్రీనివాసరెడ్డి, డి.చలమయ్య, ఏ.నాసరరెడ్డి, ఎం.అల్లూరిరెడ్డి, కె.కొండలు, సీహెచ్.సుబ్బారావు, ఆర్.సుధాకర్, జనసేన నాయకులు పి.సుబ్బారావు, ఏ.మల్లిఖార్జున, కె.శ్రీను, టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.


ఇస్త్రీ చేస్తున్న ఎరిక్షన్‌బాబు, మాగుంట రాఘవరెడ్డి

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

కొమరోలు, ఏప్రిల్ 12 : మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రగతి జూనియర్ కళాశాలలోని విద్యార్థులు శుక్రవారం విడుదలచేసిన ఫలితాల్లో ప్రతిభ చూపారు. ప్రగతి జూనియర్ కళాశాలలో ద్వితీయ సంత్సరం ఎంపీసీలో డి వెంకట నాగరాజు 947 మార్కులు షేక్ హాసీనా బేగం 938, బైపీసీలో షేక్ యాసిన్ 899 మార్కులు సాధించారు, ప్రథమ సవత్సరంలో షేక్ అబ్జల్ 450, ఎం. ధరణికుమారి 447, కే.శిరీషా 421 మార్కులు సాధించినట్లు ఆ కళాశాల ప్రినిపాల్ రామక్రిష్టారెడ్డి తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితియ సంవత్సర ఫలితాల్లో పి.రాజసింహ 902 మార్కులు, షేక్ నసీమా 856 మార్కులు, రంగమహాలక్ష్మి 844మార్కులు సాధించారు. ప్రథమ సంత్సరంలో షేక్ జమాల్ బాష 403 మార్కులు, షేక్ ముంతాజ్ 414 మార్కులు, కే తబిత 364 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ నంద్యాల శ్రీనివాసులు తెలిపారు.

సాధన కళాశాల విద్యార్థుల సత్తా

మార్కాపురం వన్‌టౌన్ : శ్రీ సాధన జూనియర్ కళాశాల విద్యార్థులు మొదటి సంవత్సరం ఫలితాలలో షేక్ హుస్సేన్ 470కి 463 మార్కులు, కొప్పుల లక్ష్మీ 463, గోవర్ధిని 462, యస్మశ్రీ 462, సలోమి 460, మల్లీశ్వరి 460 ఎంపీసీ విభాగంలో ప్రతిభ కనబర్చారు. బైపీసీ విభాగంలో నవ్యశ్రీ 440కి 432 మార్కులు, ఎస్.ప్రేమ్‌శ్రీరెడ్డి 427, శ్రీచైతన్య 425, ఎంఈసీలో నాగసాయి 492 మార్కులతో స్టేట్ ర్యాంకు సాధించింది. సీఈసీ హరిచందన 479 మార్కులు, భావనా రెడ్డి 477 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో సాయి హన్సికా 1000కి 985, వై.జాహ్నవి 983, జి.గోపి సతీష్‌రెడ్డి 983, నరసింహనాయుడు 982, వర్షిణి 980 మార్కులు సాధించారు. బైపీసీలో శ్రీలక్ష్మీ 976, సీఈసీ సత్యనారాయణరెడ్డి 945 మా ర్కులు సాధించారు. డైరెక్టర్లు వీఆర్‌కే ప్రసాద్, రమేష్ బాబు, రాజగోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ టి.కృష్ణారెడ్డిలు అభినందించారు.

కమలా జూనియర్‌లో : కమలా కళాశాల విద్యార్థులు ఎంపీసీలో ఎంవీఎన్ హిమజ 988 మార్కులు, రాజేష్ 898, యశోధర 979 మార్కులు సాధించారు. బైపీసీలో డి.ఆయేషా 980, నందిని 957, అజయ్ 949 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగం నుంచి గొంట్లా గణేష్ 455, ప్రణవి 451, తులసి 450 మార్కులు సాధించారు. బైపీసీలో హిదాయతుల్లా 424, కిరణ్ 423, మెహతా 419 మార్కులు సాధించారు. విద్యార్థులను కరస్పాండెంట్ పెనుగొండ పవన్ కుమార్, ప్రిన్సిపాల్ సుధాకర్‌లు అభినందించారు.

గౌతమి జూనియర్ : గౌతమి జూనియర్ కళాశాల విద్యార్థులు ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ నుంచి శ్రీరామ్ 976, ఈవీ ప్రశాంత్‌రెడ్డి 974 మార్కులు సాధించారు. బైపీసీ హారిక 960 మార్కులు సాధించగా మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో వెంకట శివ 455 మార్కులు సాధించారు.

సాయిచైతన్య హవా : గిద్దలూరు : సాయి చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.విక్టర్ పాల్, డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, బాషా, అక్బర్ తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో పి.సమీర 984 మార్కులు, ఐ.కీర్తి 971 సాధించగా 900 మార్కులకు పైగా 12 మంది విద్యార్థులు సాధించారు. ఫస్టియర్ ఫలితాలలో ఎంపీసీలో పి.ముజీబ్ 456 బైపీసీలో జి.అమూల్య 42 మార్కులు సాధించారు.

ప్రభుత్వ కళాశాల్లో

పొదిలి : ఇంటర్‌ద్వితీయ సంవత్సరంలో ఎస్ సాలక్కమ్మ ఒకేషనల్‌లో 969 మార్కులు సాధించారు. సీఈసీలో ఆనందబాబు 914, బైపీసీలో కాలేబు 841మార్కులు, ఎంపీసీలో జి వాసు 800లు, సాధించారు. ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవ త్సరంలో 500ల మార్కులకు గాను ఎంపీసీలో ఎస్ రేవతి 417, సీఈసీలో కొండా హైమావతి 408, బైపీసీలో పి వైష్ణవి 402, ఒకేషనల్‌లో కె తేజకిరణ్ 471 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు.

త్రిపురాంతకం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 57 మంది పరీక్షలు రాయగా 29 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులలో 50 మంది పరీక్షలు రాయగా 37 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ వై.డేవిడ్ తెలిపారు.

55 శాతం ఉత్తీర్ణత

పెద్దదోర్నాల : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో విద్యార్థులు 55 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ మహాలక్ష్మమ్మ తెలిపారు. సీనియర్ విభాగంలో ఒకేషనల్ 927 మార్కులు ఎంపీసీ విభాగంలో 897, బైపీసీలో 896, సీఈసీ 891 అత్యధికంగా వచ్చాయన్నారు. మోడల్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 42 మంది విద్యార్థులకు గాను 35 మంది ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరంలో 34 మంది విద్యార్థులకు గానూ 24 మంది ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ ఆంజనేయులు తెలిపారు. ఎంపీసీ విభాగంలో దేవండ్ల భార్గవి 956 మార్కులు, మహేశ్వరి 920 మార్కులు సాధించారు. .కస్తూర్బాలో కేవలం 18.75శాతంతో ఉత్తీర్ణత పొందారు. ఇంటర్మీడి యట్ ద్వితీయంలో 17 మంది విద్యార్థులకు ముగ్గురు , మొదటి సంవత్సవరం 11 మందికి గానూ ఐదురుగు ఉత్తీర్ణులయ్యారు.

సాహితి విజయభేరి : గిద్దలూరు : ఇంటర్మీడియట్ ఫలితాలలో సాహితి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. ఎంపీసీలో ఏ.హారిక 464/470 మార్కులు సాధించారు. సీనియర్ ఎంపీసీలో ఎ.నితీష 978/1000 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.కొండారెడ్డి, డైరెక్టర్లు స్వరూపారెడ్డి, శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

సంక్షేమ పాలన చంద్రన్నతోనే సాధ్యం

టీడీపీ కూటమి టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర

వైసీపీని వీడి టీడీపీలో చేరిన యడవల్లి గ్రామస్థులు



డాక్టర్ ఉగ్ర సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరిన యడవల్లి గ్రామస్థులు

కనిగిరి, ఏప్రిల్ 12 : సంక్షేమ పాలన చంద్రబాబుతోనే సాధ్యమని కూటమి టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి చెప్పారు. మండలంలోని యడవల్లి గ్రామానికి చెందిన కొంపల రమణయ్య ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ ఉగ్ర సమక్షంలో 13 కుటుంబాల వారు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉగ్ర వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నారపరెడ్డి(యడవల్లి) శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

కనిగిరిలో ఇంటింటి ప్రచారం చేపట్టిన నేతలు

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో టీడీపీ సూపర్‌సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పట్టణ తెలుగు యువత ఫిరోజ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఆ పథకాల్లో అగ్రభాగం మహిళలకే మేలు చేకూర్చేలా చంద్రబాబు పథకాలు రూపొందించారన్నారు. వచ్చే ఎన్నికల్లో డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, రాచమల్ల శ్రీనివాసులురెడ్డి, వీవీఆర్‌మనోహరరావు(చిరంజీవి), తమ్మినేని వెంకటరెడ్డి, మూలె బ్రహ్మారెడ్డి, ఏనుగు శ్రీనివాసులురెడ్డి, జానీ, తెలుగు మహిళలు షేక్ వాజిదాబేగం, దొరసాని, వెంకటలక్ష్మమ్మ, తులసి, నారాయణమ్మ, ధనలక్ష్మీ, అమ్ములమ్మ, సమీరా, ఫాతిమా పాల్గొన్నారు.

ఉపాధి కల్పిస్తా.. వలసలు నివారణకు కృషి చేస్తా

గుంటూరులో ఉన్న కనిగిరి ప్రాంతవాసులతో ఉగ్ర ఆత్మీయ సమావేశం

పీసీపల్లి, ఏప్రిల్ 12 : కనిగిరి నియోజకవర్గానికి చెందిన సుమారు 62వేల మంది ఉపాధి కోసం దేశంలోని వివిధ రాష్ట్రాలు, ప్రాంతాలకు వలస వెళ్లారని.. వారిలో చాలామంది పొట్టచేతబట్టుకుని వెళ్లిన విషయం ఇటీవల ఓటర్ల జాబితాను పరిశీలిస్తుండగా గుర్తించామని నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చెప్పారు. వారందరికీ స్థానికంగా ఉపాధి కల్పించి వలసల నివారణకు కృషిచేస్తానని ఆయన తెలిపారు. ఉపాధి కోసం కనిగిరి నియోజకవర్గం నుంచి గుంటూరుకు తాత్కాలికంగా వలస వెళ్లిన ముఠాకూలీలు, పత్తి వ్యాపారులతో గురువారంరాత్రి గంగమ్మ ఎస్టేట్‌లో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గ్రర మాట్లాడుతూ దేశంలో ఏ ప్రాంతానికి వెళ్లినా కనిగిరి ప్రాంతానికి చెందిన వారు కనిపిస్తున్నారని, సరైన ఉపాధి అవకాశాలు లేకనే తాత్కాలికంగా వలస వెళ్తున్నారని చెప్పారు. తాను శాసనసభ్యునిగా ఉన్న సమయంలో కేంద్రప్రభుత్వం ద్వారా కనిగిరి నియోజకవర్గానికి నిమ్జ్‌ను మంజూరు చేయించానన్నారు. ఇది పూర్తై పరిశ్రమలు వచ్చిఉంటే ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 3లక్షల మందికి పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేవని అన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి పనికూడా చేపట్టలేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిమ్జ్ ఏర్పాటు చేయించి పరిశ్రమలు తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఫార్మా పరిశ్రమలు తెచ్చి కనిగిరి ప్రాంతాన్ని మెడికల్ హబ్‌గా మారుస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా మాగుంట శ్రీనివాసరెడ్డి గెలుపుకోసం ప్రతిఒక్కరూ పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు ప్రముఖ పారిశ్రామికవేత్త కోటపాటి జనార్ధన్, ముక్కు జయసింహారెడ్డి, గుర్రం వెంకటేశ్వర్లు, గడ్డం బాలసుబ్బయ్య, గుదే నాగేశ్వరరావు, వడ్డెంపూడి వెంకట్(చిన్నా), కరణం తిరుపతయ్య, వెలిది కొండయ్య, గోనుగుంట్ల చెన్నయ్య, మానికొండ కొండయ్య, కొంపల్లి మాలకొండయ్య, మధు, చేరెడ్డి పేరయ్య, కరణం తిరుపతిరావు ఉన్నారు.



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఉగ్ర

దూసుకుపోతున్న గొట్టిపాటి



లక్ష్మి ప్రచారానికి హాజరైన అశేషజనవాహిని

గ్రామగ్రామాన ప్రజల నుంచి విశేష స్పందన

దర్శి, ఏప్రిల్ 12 : దర్శి అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీకి ప్రచారంలో ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ఎక్కడకు వెళ్లినా ప్రజలు ఆమెపై ఆప్యాయత కురిపిస్తున్నారు. మహిళలు ఎదురేగి హారతులిచ్చి పూలవర్షం కురిపించి స్వాగతం పలుకుతున్నారు. గొట్టిపాటి లక్ష్మీ రాజకీయ కుటుంబ నేపథ్యంతో పాటు టీడీపీపై ప్రజల్లో అభిమానం రోజురోజుకూ పెరుగుతుందనేదానికి ఆమె ప్రచార కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్న తీరే నిదర్శనం. ఇటీవల కాలంలో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. దొనకొండ మండల వైసీపీ కన్వీనర్ కందుల నారపురెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు ఎం సుధాకర్, వైస్ ఎంపీపీ వడ్లమూడి వెంకటేశ్వర్లు, దర్శి మాజీ ఏఎంసీ చైర్మన్ ఆర్ వెంకటయ్య, దర్శి నగర పంచాయతీ కౌన్సిలర్ వీసీ రెడ్డి తదితర నేతలు ఇప్పటికే టీపీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఇంకా అనేకమంది నేతలు వైసీపీ నుంచి టీడీపీలో చేరేందుకు సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. అదేవిధంగా దొనకొండ మండలంలోని మంగినపూడి, కురిచేడు మండలంలోని పోట్లపాడు, దర్శి మండలంలోని దేవవరం, ముండ్లమూరు మండలంలోని పలు గ్రామాల్లో వందలాది కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరాయి. ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి అనుభవం, ఆయన కుమారుడు రాఘవరెడ్డి విస్తృత ప్రచారం బాగా కలిసొస్తోంది. నియోజకవర్గంలో దాదాపు ప్రతి గ్రామంలో వారికున్న సంబంధాల వలన యువత అధికసంఖ్యలో పార్టీకి అనుసంధానం అవుతున్నారు. అదేవిదంగా మాజీ ఎమ్మెల్యే పాపారావు, దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గోరంట్ల రవికుమార్, మాజీ ఇన్‌చార్జి పమిడి రమేష్, జనసేన పార్టీ ఇన్‌చార్జి గరికపాటి వెంకట్, మాజీ ఇన్‌చార్జి బొటుకు రమేష్‌బాబు, బీజేపీ జనసేన నాయకులు టీడీపీ విజయానికి సమష్టిగా కృషి చేస్తున్నారు. మచ్చలేని రాజకీయ చరిత్ర కల్గిన గొట్టిపాటి కుటుంబం పట్ల ప్రజల్లో విశ్వాసం రోజురోజుకూ పెరుగుతోంది.

> టీడీపీ కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మీ ప్రసంగం ప్రజలను ఆకట్టుకుంటోంది. "మీ ఆడపడుచుగా వచ్చిన నన్ను ఆదరించండి, ఇక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని పేదలకు సేవలందిస్తా" అని భరోసా ఇస్తున్నారు. అలాగే తమ కుటుంబం తరఫున ఇక్కడ 100 పడకల ఆస్పత్రి నిర్మించి
>
> **వంద పడకల ఆస్పత్రి నిర్మించి ప్రజలకు వైద్య సేవలందిస్తాం**
>
> ప్రజలందరికీ వైద్య సేవలందిస్తామని హామీ ఇస్తున్నారు. దివంగత గొట్టిపాటి హనుమంతరావు మనమరాలిగా, దివంగత మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి నర్సయ్య కుమార్తెగా ఇచ్చిన మాటను తూచాతప్పకుండా నిలబెట్టుకుంటానని చెబుతుండడం ప్రజలను ఆలోచింపజేస్తోంది.

నిస్వార్థ సేవలందించేందుకే రాజకీయాల్లోకి వచ్చా

ప్రజలకు నిస్వార్థ సేవలందించేందుకే రాజకీయాల్లోకి వచ్చానని టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర లక్ష్మీ స్పష్టం చేశారు. దర్శి పట్టణంలోని 8వ వార్డులో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావుతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. తొలుత దద్దాలమ్మ గుడిలో అమ్మవారికి పూజలు చేసి ప్రచారం ఆరంభించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి పట్టణ టీడీపీ అధ్యక్షుడు యాదగిరి వాసు, తెలుగు మహిళ నాయకురాలు ఎం శోభారాణి, టీడీపీ నాయకులు పారా గాలయ్య, రామకృష్ణ, వెంకటరావు, మాల్యాద్రి, సుభానీ, సత్యరాజు సుబ్బు, బీజేపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి మాడపాకుల శ్రీనివాసరావు జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు తిండి నారాయణరెడ్డి, జనసేన నాయకులు సీహెచ్ కొండయ్య, కుప్పాల పాపారావు పాల్గొన్నారు.



వృద్ధురాలితో మాట్లాడుతున్న లక్ష్మి



టీడీపీ కూటమి అభ్యర్థి లక్ష్మి సమక్షంలో భారీగా చేరిన వైసీపీ శ్రేణులు

రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాలు సీజ్

తాళ్లూరు, ఏప్రిల్ 12 : రెండు వాహనాల్లో బియ్యం తరలి వెళుతుండగా ఎస్సై వైవీ రమణయ్య, స్పెషల్ టీమ్ సిబ్బంది మండల శివారున శింగనపాలెం అడ్డరోడ్డు సమీపాన 190 బస్తాల రేషన్ బియ్యాన్ని పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు గురువారం అర్ధరాత్రి తరలించారు. వివరాల్లోకి వెళ్తే... తూర్పుగంగవరం ప్రాంతంలో డీలర్ల నుంచి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసిన అక్రమార్కులు గురువారం అర్ధరాత్రి 1 గంట సమయంలో రెండు వాహనాల్లో తరలిస్తుండగా ముందస్తు సమాచారంతో శింగన్నపాలెం అడ్డరోడ్డు వద్ద కాపు కాచి ఉన్న ఎస్సై రమణయ్య స్పెషల్ టీమ్ అధికారులు వాటిని తనిఖీ చేశారు. ఒక వాహనంలో 110 బస్తాలు, రెండో వాహనంలో 90 బస్తాల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. ఆ వాహనాలను స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఎస్సై రమణయ్య కేసు నమోదు చేశారు. శుక్రవారం ఉదయం డీటీలు కృష్ణమోహన్ ఆ వాహనాల్లో ఉన్న బియ్యాని కొత్తపాలెం డీలర్‌షాపునకు అప్పగించారు.

అక్రమంగా తరలిస్తున్న 28 మద్యం బాటిళ్లు స్వాధీనం

పామూరు ఏప్రిల్ 12 : అక్రమంగా మద్యం బాటిళ్లను తరలిస్తున్న వ్యక్తిని అదుపులో తీసుకున్నారు. అతని వద్ద 28 మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారమిక్కడ ఎస్ఐ సైదుబాబు తెలిపిన వివరాల ప్రకారం... పామూరుకు చెందిన ఓ వ్యక్తి దగ్గర అక్రమంగా మద్యం బాటిళ్లు ఉన్నాయనే సమాచారంతో ఎస్ఐ దాడిచేయగా అతని వద్ద 28 బాటిళ్లు దొరికాయి. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

పామూరు ఏప్రిల్ 12 : జిల్లాలో నెలకొన్న నీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ డిమాండ్ చేశారు. సీపీఎం పామూరు మండల కమిటీ సమావేశం స్థానిక సుందరయ్య భవన్‌లో సయ్యద్ గౌస్‌బాష అధ్యక్షతన శుక్రవారం జరిగింది. సమావేశంలో సీపీఎం నేతలు మాల్యాద్రి, అల్లబక్ష్, ఎం రామయ్య, సీహెచ్ వెంకటేశ్వర్లు, కే శంకర్, వై వీరనారాయణ, టీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నికర జలాల సాధనకు మద్దతు ఇచ్చిన వారికే ప్రాధాన్యం

పామూరు ఏప్రిల్ 12 : పశ్చిమ ప్రకాశం జిల్లా వరప్రసాదిని అయిన వెలిగొండ ప్రాజెక్టుకు నికర జలాలకు మద్దతు ఇచ్చిన పార్టీలకే తమ మద్దతు ఉంటుందని పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు సాధన సమితి అధ్యక్షుడు వడ్డే శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్లోరైడ్ బాధిత జిల్లా ప్రకాశానికి కృష్ణా నీరు కేటాయించకపోవడం బాధాకరమని, వెలిగొండ ప్రాజెక్టుకు కనీసం 10 టీఎంసీల నీరుకు నికర జలాలుగా కేటాయించాలని కోరారు.

ఇంటర్ పరీక్షల్లో 'విజేత' విజయభేరి

కనిగిరి, ఏప్రిల్ 12 : ఇంటర్ పరీక్షా ఫలితాల్లో విజేత ఐఐటీ, నీట్ అకాడమీకి చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి విజయభేరి మోగించారు. బైపీసీలో అస్మిన్ అనే విద్యార్థిని 435/440 మార్కులు సాధించి అగ్రగామిగా నిలిచింది. అదేవిధంగా షేక్ నజ్మా 433 మార్కులు సాధించింది. ఎంపీసీ ఫస్ట్ ఇయర్‌లో గడ కీర్తన 464/470 మార్కులు సాధించింది. విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ పసుపులేటి అరుణోదర్, ప్రిన్సిపల్ వేముల శ్రీరాములు, డైరెక్టర్ మాధవ, వలిలు అభినందించారు.

ఎంఎస్ విద్యార్థుల ప్రతిభ

ఎంఎస్‌ఆర్ కళాశాలలో జూనియర్ ఇంటర్ ఎంపీసీలో అంపాబత్తుని తేజశ్విని 465 సాధించింది. సీఈసీలో ఈర్ల భాగ్యలక్ష్మి 452/500 మార్కులు, సీనియర్ ఇంటర్ ఎంపీసీలో షేక్ సమీరా 984/1000 మార్కులు, బైపీసీలో వీరం రెడ్డి భానురెడ్డి 968 మార్కులు వచ్చాయి. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ టీ వెంకటరెడ్డి అభినందనలు తెలిపారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన దర్శి విద్యార్థులు

దర్శి, ఏప్రిల్ 12 : ఇంటర్ పరీక్షల్లో దర్శి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. స్థానిక గౌతమి జూనియర్ కాలేజీకి చెందిన ఓబుల్‌రెడ్డి, కె. వెంకటనవీన్‌లు 464/470 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్‌లో వై మహేంద్ర 984/1000 మార్కులు, ఆర్ దుర్గావనిత 983/1000 మార్కులు దక్కించుకున్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను గౌతమీ విద్యా సంస్థల చైర్మన్ గుండారెడ్డి, డైరెక్టర్ ఏ నాగేంద్రబాబు, ప్రిన్సిపల్ రామసుబ్బారావులు అభినందించారు. స్థానిక కాటంరాజు జూనియర్ కాలేజీకి చెందిన అంజలి 451, చరణ్‌కుమార్ 449 మార్కులు సాధించారు. అదేవిధంగా కళాశాలలో 97 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు డాక్టర్ పెద్దిరాజు, వీవీ నారాయణ, అభినందించారు.

తాళ్లూరులో...

తాళ్లూరు, ఏప్రిల్ 12 : ఇంటర్ ఫలితాల్లో తాళ్లూరు వీకే ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ద్వితీయసంవత్సరంలో 88శాతం, ప్రథమ సంవత్సరంలో 50 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ కొండపల్లి ఆంజనేయులు తెలిపారు. ద్వితీయ సంవత్సరం సీఈసీలో తూము కృష్ణకాంతి 900/1000, తేళ్ల వైష్ణవి 823/1000 మార్కులు సాధించారు. ప్రథమసంవత్సరంలో సిహెచ్.దీపిక 397/500, మందా మాధురి 376 మార్కులు దక్కించుకున్నారు.

పామూరులో...

పామూరు, ఏప్రిల్ 12 : పామూరు అక్షర కాలేజీలో సీనియర్ ఇంటర్ ఎంపీసీలో షేక సుహానహాని 987, సయ్యద్ అతీఫాఅజర్ 977, నాగశ్రీఅక్షయ 966, వెంకటమారుతి శ్రీహర్ష, 962 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో మానస 463, షేక్ ఆకీబ్ 463, దిలీప్‌కుమార్ 463 మార్కులు దక్కించుకున్నారు. జూనియర్ ఇంటర్ సీఈసీలో శ్రీసాయికుమార్ 448 మార్కులు సాధించారని కరస్పాండెంట్ బాబురంగారావు చెప్పారు. అలాగే కేజీబీవీలో విద్యార్థులు ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ సజన చెప్పారు.

వెలిగండ్ల కేజీబీవీలో అందరూ ఫెయిల్

వెలిగండ్ల, ఏప్రిల్ 12 : స్థానిక కేజీబీవీలో ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్షల్లో విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. దీంతో పేద బాలికల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలి

కనిగిరి, ఏప్రిల్ 12 : ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీల నేతలు సహకరించాలని ఆర్డీవో జాన్‌ఇర్విన్ చెప్పారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం వివిధ రాజకీయపార్టీల నేతలతో నిర్వహించిన సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నికల్లో పార్టీలకు సంబంధించిన వ్యక్తులు గానీ, ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తులు గానీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించరాదన్నారు. దరఖాస్తులను తమ పరిశీలనకు ముందే తప్పులను సవరించుకునే అవకాశం ఉందన్నారు. సమావేశంలో కూటమి టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, వైసీపీ నాయకులు అబ్దుల్‌గఫార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో జాన్‌ఇర్విన్, సమావేశంలో ఉగ్ర

వాడవాడలా టీడీపీ నేతల విస్తృత ప్రచారం

హనుమంతునిపాడులో టీడిపి విస్తృత ప్రచారం

కనిగిరి, ఏప్రిల్ 12 : హనుమంతునిపాడు మండలంలో సూపర్‌సిక్స్ పథకాలపై, డాక్టర్ ఉగ్ర అభివృద్ధి ప్రణాళికలపై టీడీపీ నేతలు విస్తృత ప్రచారం చేపట్టారు. ముప్పళ్ళపాడు, రామాయపల్లి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి(ఎస్‌టీఆర్), మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గాయం తిరుపతిరెడ్డి, నాయకుల గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, మురహరి నరసయ్య, కందుల వెంకటసుబ్బారెడ్డి, ముప్వా రంగసాయియాదవ్, తాతపూడి స్టాలిన్(బుజ్జి), బ్రహ్మంగౌడ్ పాల్గొన్నారు.

బీసీలకు కొండంత అండ టీడీపీ జెండానే


కనిగిరి, ఏప్రిల్ 12 : బీసీలకు కొండంత అండగా ఉండేది టీడీపీ అని మండల పార్టీ కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసురెడ్డి చెప్పారు. జయహో బీసీ కార్యక్రమం శుక్రవారం రాత్రి మండలంలోని చల్లగిరగల గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు బేరి పుల్లారెడ్డి, నంబుల వెంకటేశ్వర్లుయాదవ్ పాల్గొన్నారు.

జయసింహారెడ్డి సమక్షంలో 100 కుటుంబాలు టీడీపీలో చేరిక

పామూరు, ఏప్రిల్ 12 : విజయవాడలో వివిధ వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్న పామూరు ప్రాంతానికి చెందిన సుమారు 100 కుటుంబాల వారు టీడీపీ అభ్యర్థి ఉగ్ర ఆదేశాలతో తనయుడు జయసింహారెడ్డి సమక్షంలో అధికార వైసీపీని వీడి టీడీపీలో చేరారు. విజయవాడలోని ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ నివాసంలో శుక్రవారం జరిగిన ఆత్మీయ సమావేశానికి పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, టీడీపీ బీసీ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం గంగరాజుయాదవ్ పాల్గొన్నారు. అనంతరం దారపనేని చంద్రశేఖర్, చెనికల పెద మాలకొండయ్య ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన ఎంపీటీసీ మాజీ సభ్యురాలు చెనికల వెంగమ్మ, మాజీ సర్పంచ్ దారపనేని జనార్దన్‌రావులకు ముక్కు జయసింహారెడ్డి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.



డాక్టర్ సాగర్ సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు



ఉగ్ర తనయుడు జయసింహారెడ్డిని సన్మానిస్తున్న దారపనేని

వైసీపీని వీడి టీడీపీలో చేరిన 6 కుటుంబాలు

పామూరు ఏప్రిల్ 12 : తాము వైసీపీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ వర్గంగా ఉన్నామని చెప్పినా వినకుండా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాలకు మద్దతుగా మళ్లీ కండువాలు కప్పుకోవాలని బలవంతంగా కప్పి టీడీపీని వీడి వైసీపీలో చేరినట్లు నాయకులు ప్రకటించుకొన్నారని గ్రామానికి చెందిన బాలనారాయణరెడ్డి, కౌలూరి పెద్దహజరత్, చిన్నఖాజావళి, పెద్దిశెట్టి మాదవ్, పుప్పాల సుబ్బరాయుడులు తెలిపారు. మండలంలోని నుచ్చుపొద గ్రామంలో 6 కుటుంబాల వారు వైసీపీని వీడి టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు సమక్షంలో శుక్రవారం టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గోళ్ల వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆరేకొండ హరిప్రసాద్, వార్డు మెంబర్ కే రామకృష్ణ, ఫిష్ సొసైటి మాజీ ఛైర్మన్ ఖాజారహంతుల్లా పాల్గొన్నారు.

టీడీపీదే విజయం

పీసీపల్లి, ఏప్రిల్ 12 : మండలంలోని చౌటగోగులపల్లి, కొష్టాలు, చిరుకూరివారిపల్లి, తలకొండపాడు గ్రామాల్లో శుక్రవారం రాత్రిబాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేతలు పువ్వాడి నాగరాజు, ఏనుగంటి వెంకయ్య, బండారు వెంకట్రావు, నెలకుర్తి వెంకట్రావు, మాల్యాద్రి, జోసెఫ్, వీరాంజనేయులు, గురుబ్రహ్మం పాల్గొన్నారు.

మండలంలోని మూలెవారిపల్లిలో శుక్రవారం రాత్రి జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయహో బీసీ కార్యక్రమ పరిశీలకుడు మోరుబోయిన గంగరాజు, నేతలు గడ్డం బాలసుబ్బయ్య, బీసీసెల్ కార్యదర్శి కోమటిగుంట్ల వీరయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు బలరాంరెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.

ఆరు పథకాలతో ప్రతి కుటుంబానికీ ఆర్థిక ప్రయోజనం

పామూరు, ఏప్రిల్ 12 : చంద్రబాబు ప్రకటించిన మహిళాశక్తి ఆరు పథకాలతో ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయని టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు తెలిపారు. ఉగ్ర ఆదేశాలతో కోడిగుంపల, పామూరు పట్టణంలోని అంకాలమ్మవీధి, వడ్డెపాలెంలో బాబుష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటి, సూపర్ సిక్స్ పథకాలపై శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి, పునుగుపాటి మాల్యాద్రి పాల్గొన్నారు.

60 కుటుంబాలు టీడీపీలో చేరిక

ముండ్లమూరు, ఏప్రిల్ 12 : మండలంలోని కెల్లంపల్లి, పులిపాడు తండా, ఉమామహేశ్వర అగ్రహారం గ్రామాలకు చెందిన వైసీపీకి చెందిన 60 కుటుంబాలు శుక్రవారం నియోజక వర్గ టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో కొన్ని కుటుంబాలు చేరగా ఆమె భర్త లలిత సాగర్ సమక్షంలో మరి కొన్ని కుటుంబాలు చేరాయి. కెల్లంపల్లికి చెందిన నిడమానూరి గోవిందు, వెంకటేశ్వర్లు, వెంకట శ్రీహరి, శ్రీనివాసరావు, గరికపాటి అంజయ్య, ముప్పినీడి వెంకటేశ్వర్లు, గోనుగుంట్ల సుబ్బారావు, మరి కొన్ని కుటుంబాలు మాజీ ఎంపీపీ మందలపు వెంకటరావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అలాగే పులిపాడు తండాకు చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు భూక్యా తులసీనాయక్ ఆధ్వర్యంలో సర్పంచ్ చిన్న, మరో 20 కుటుంబాల వారిని లక్ష్మి పార్టీలోకి ఆహ్వానించారు. ఉమా మహేశ్వర అగ్రహారంలో 20 కుటుంబాలు కాటూరి గురవయ్య ఆధ్వర్యంలో 25 కుటుంబాలు వైసీపీ వీడి టీడీపీలో చేరాయి ఈ కార్యక్రమంలో చిన నారాయణరెడ్డి, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ఏడాదిలోపు రమణారెడ్డిపాలెం సమస్యలు తీరుస్తా : లక్ష్మి

ముండ్లమూరు, ఏప్రిల్ 12 : మండలంలోని రమణారెడ్డిపాలెంలో సమస్యలు ఏడాదిలోపు తీరుస్తానని టీడీపీ ఉమ్మడి అభ్యర్థి లక్ష్మి హామీ ఇచ్చారు. తన తాత, దివంగత మంత్రి గొట్టిపాటి హనుమంతరావు, దివంగత తన తండ్రి నరసయ్యలు రమణారెడ్డిపాలేనికి చేసిన అభివృద్ధి తాను కొనసాగిస్తానని ఆమె చెప్పారు. గ్రామంలో ఆమె పర్యటించారు.

మద్య నిషేధంపై మహిళలను వంచించిన వైసీపీ ప్రభుత్వం

దర్శి, ఏప్రిల్ 12 : మద్యాన్ని నిషేధిస్తామని చెప్పి ఇచ్చిన హామీని అమలు చేయకుండా వైసీపీ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని దర్శి అసెంబ్లీ టీడీపీ కూటమి అభ్యరిర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ విమర్శించారు. టీడీపీ స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఆమె ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మద్యం నిషేధించిన తర్వాతే 2024 ఎన్నికల్లోకి అడుగుపెడతామని చెప్పిన సీఎం వైఎస్ జగన్ మాట తప్పారన్నారు. నాసిరకం మద్యం తాగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ పెద్దలు నాసిరకం మద్యం వ్యాపారంలో కోట్లు సంపాదిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రం బాగుపడుతుందని చెప్పారు.

టీడీపీలో చేరిన దేవవరం వైసీపీ శ్రేణులు

దర్శి, ఏప్రిల్ 12 :మండలంలోని దేవవరం గ్రామానికి చెందిన 15 వైసీపీ కుటుంబాలు టీడీపీ కూటమి అభ్యర్థి గొట్టిపాటిలక్ష్మి భర్త డాక్టర్ లలిత్‌సాగర్ సమక్షంలో శుక్రవారం చేశారు. టీడీపీనాయకులు సుబ్బయ్య, అంకయ్య, చంటి, ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన తెల్లా కోటేశు మరో 15 కటుంబాలు టీడీపీలో చేరారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ పట్లరోజురోజుకు ఆదరణ పెరుగుతుందన్నారు.వైసీపీ నుంది టీడీపీలోకి చేరుతున్న చేర్పులే ఇందుకు నిదర్శన మన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పేదలకు సహకరించటమే లక్ష్యం : బూచేపల్లి

దొనకొండ, ఏప్రిల్ 12 : నియోజకవర్గ ప్రజలకు సేవకులుగా పనిచేస్తూ పేదలకు సహకరించటమే తమ లక్ష్యమని జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ చెప్పారు. వైసీపీ స్థానిక కార్యాలయం వద్ద ఒంగోలు వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పరిచయ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ వెంకాయమ్మ మాట్లాడుతూ ప్రారంభం నుంచి బూచేపల్లి కుటుంబాన్ని మండల ప్రజలు ఎంతో ఆదరిస్తున్నారని చెప్పారు. తమను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలు కోరారు. కార్యక్రమంలో వైసీపీ మండల ఇన్‌చార్జి రమణారెడ్డి, మండల వైసీపీ మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి,నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి, తమ్మనేని సుబ్బారెడ్డి, ఐలూరి శ్రీనివాసరెడ్డి, గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, గొంగటి పోలిరెడ్డి, పఠాన్ ఇమ్రాన్‌ఖాన్, ముజాహిద్ పాల్గొన్నారు.

ప్రజలు చూపుతున్న ఆదరణ మరువలేనిది : చెవిరెడ్డి

దర్శి ఏప్రిల్ 12 : జిల్లా ప్రజలు చూపుతున్న ఆదరణ మరువలేనిదని ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తెలిపారు. దర్శిలో శుక్రవారం జరిగిన వైసీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొన్నారు.

తాళ్లూరులో...

తాళ్లూరు, ఏప్రిల్ 12: మండలంలోని వైసీపీ కార్యకర్తల ఆత్మీయసమావేశంలో ఒంగోలు పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, దర్శి అసెంబ్లీ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి శుక్రవారం రాత్రి పాల్గొన్నారు. తమను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు తూము వెంకట సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు మారం వెంకటరెడ్డి, పాల్గొన్నారు.


రేపల్లె సభకు హాజరైన జనసందోహం


కొల్లూరులో జరిగిన సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు నాయుడు, వేదికపై ఎమ్మెల్యే అభ్యర్థి నక్కా ఆనందబాబు, ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్, హాజరైన జన సందోహం

జన నీరాజనం

- కొల్లూరు, రేపల్లె ప్రజాగళం జనసంద్రం
- వేమూరు, రేపల్లెలో చంద్రబాబు రోడ్ షో
- మహిళల హారతులు.. భారీ గజమాలలతో స్వాగతం
- వెయ్యి ద్విచక్ర వాహనాలు, 500 కార్లతో కార్యకర్తల ర్యాలీ



కొల్లూరు, రేపల్లె, ఏప్రిల్ 12: బారులు తీరిన జనం.. మెద్దెలెక్కిన అభిమానం.. జయ జయ ధ్వానాలు.. కేరింతలు.. పూల వర్షం.. మహిళల హారతులు.. భారీ గజమాలలతో స్వాగతాల మధ్య ప్రజాగళం దద్దరి ల్లింది. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు, వేమూరు, రేపల్లె నియోజకవర్గ ప్రజల నీరాజనాల మధ్య శుక్రవారం చంద్రబాబు పర్యటన సాగింది. చంద్రబాబు రోడ్డుషోకి ప్రజలు భారీగా తరలివచ్చి అధినేతకు స్వాగతం పలికారు. బహిరంగ సభా ప్రాంగణాలు జనహోరుతో నిండిపో యాయి. తొలుత ప్రత్యేక హెలి కాప్టర్ లో కొల్లూరుకు చేరుకున్న చంద్రబాబు వేమూరు వరకు రోడ్‌షోలో పాల్గొన్నారు. వెయ్యి ద్విచక్ర వాహనాలు, 500 కార్లతో పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. క్రాప, మొసలిపాడు వద్ద మహిళలు హారతులతో చంద్రబాబుకు స్వాగతం పలికారు. కొల్లూరులో భారీ గజమాలతో సత్కరించారు. కొల్లూరు సభలో ఉమ్మడి గుంటూరు జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టీనా దంపతులు చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. అనంతరం రేపల్లెకు బయల్దేరిన చంద్రబాబుకు పెనుమూడి రోడ్డులో మహిళలు హారతులు ఇచ్చి గుమ్మడికాయలతో దిష్టితీశారు. అంకమ్మచెట్టు, మసీదు, రింగురోడ్డు, పద్మావతి సెంటర్ మీదగా రేపల్లెలో సభా ప్రాంగణానికి చంద్రబాబు చేరుకుని అక్కడ అశేషంగా ఉన్న ప్రజల ను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ పొలి ట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి, వేమూరు అభ్యర్థి నక్కా ఆనందబాబు, బాపట్ల లోక్‌సభ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్, బాపట్ల లోక్‌సభ టీడీపీ అధ్యక్షుడు ఏలూరి సాం బశివరావు, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకట సుబ్బయ్య, ఎమ్మెల్సీ చిరంజీవు లు, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, చీరాల అభ్యర్థి కొండయ్య, టీడీపీ నేతలు నన్నపనేని రాజకు మారితో పాటు పంతాని మురళీధరరావు, గూడపాటి శీనివాసరావు తాతా ఏడుకొండలు, నియోజకవర్గ సమ న్వయకర్త మత్తి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

రేపల్లెలో అనగాని సత్యప్రసాద్‌ను రెండు సార్లు అధిక మెజార్టీతో గెలిపించారని, మూడోసారి గతం కంటే డబుల్ మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు తెలిపారు. కృష్ణప్రసాద్ ఐపీఎస్ అధికారిగా 30 ఏళ్ల ప్రజల కోసం పని చేస్తే.. వైసీపీ లోక్‌సభ అభ్యర్థి రాజధానిలో ఇసుక, రోడ్లు, పైప్‌లైన్లు దోచుకుతినే వ్యక్తి అన్నారు.

గంజాయి హబ్‌గా రాష్ట్రం : ఆనందబాబు

రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాల నిలయంగా మార్చిన ఘనుడు జగన్మోహనరెడ్డి అన్నారు. ఎన్నికల ముందు మద్యపాన నిషేధం పేరుచెప్పి మద్యం వ్యాపారం చేస్తున్న జగన్‌కు ఓట్లడిగే హక్కుందా అని ప్రజలే నిల దీయాలన్నారు. రాష్ట్రంలో డిస్టిలరీలు చేజిక్కించుకుని జగనే వ్యాపారం చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా మార్చాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నమ్మిన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను అధఃపాతాళానికి తొక్కిన జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పాలన్నారు. తిరోగమించిన రాష్ట్ర అభివృద్ధి సుదీర్ఘ అనుభవశాలి, దార్శనికుడైన చంద్రబాబుతోనే సాధ్యమని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఇప్పటికే ప్రజలకు ఈ విషయం అర్థమైందని, ఎన్నికలు ఎప్పుడు వస్తాయా, రాక్షస పాలన అంత మొందించాలని ఎదురు చూస్తున్నారన్నారు. నాలుగు దఫాలుగా తాను ప్రజలకు సేవ చేసుకుంటున్నానని, కిందటిసారి గెలిచిన వైసీపీ ఎమ్మెల్యే ఇక్కడ దోచేసి ఆరు నెలల ముందే పలాయనం చిత్తగించి పారిపో యాడన్నారు. ఇప్పుడు దండుపాళ్యం బ్యాచిని జగన్ దించాడని, ఆలోచించి ఓట్లు వేయాలని కోరారు.

లక్ష్యసాధకుడు చంద్రబాబు : కృష్ణప్రసాద్

హైదరాబాద్ అభివృద్ధి చెందడం వల్ల ప్రస్తుతం లక్షల మంది ఉపాధి పొందుతున్నారని అందుకు కారణం చంద్రబాబేనన్నారు. అలాంటి బంగారు అవకాశాలు మన ప్రాంతంలో రావాలంటే చంద్ర బాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. లక్ష్య సాధకుడైన చంద్రబాబు పాలన రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. సంక్షేమం, అభివృద్ధి, ప్రగతి ఈ మూడింటిని ముందుకు నడిపించగల సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబు అన్నారు.


రేపల్లెలో ప్రసంగిస్తున్న చంద్రబాబు, పక్కన ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

మ్యానిఫెస్టోలోని ఆరు అంశాలలో మూడు అంశాలు ప్రధానంగా మహిళలకు ప్రయోజనకరమైనవన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తున్న చంద్రబాబుకు తిరిగి పట్టం కట్టాలన్నారు.

చంద్రబాబును గుర్తించాలి

: ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

75 ఏళ్ళ వయసులో కూడాప్రజల కోసం 25ఏళ్ళ కుర్రాడిలా చంద్రబాబు పడుతున్న తపనను ప్రజలు గుర్తించాలన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసే చంద్రబాబు ఎక్కడ, రాష్ట్రాన్ని ఎక్కడికక్కడ దోచుకుతిని ప్రజలను పీడించే జగన్ ఎక్కడ అని ప్రశ్నించారు.జగన్ పాలనలో రాష్ట్రం 30 ఏళ్ల వెనక్కి వెళ్ళిం దన్నారు.





రేపల్లెలో మిద్దెలపై నుంచి బాబు ప్రసంగం వింటున్న మహిళలు

బాలికలు.. భళా

- ఇంటర్ ఫలితాల్లో అమ్మాలయిలదే పైచేయి
- 87 శాతంతో ద్వితీయ స్థానంలో గుంటూరు జిల్లా

గుంటూరు(విద్య), నరసరావుపేట, బాపట్ల టౌన్, ఏప్రిల్ 12: ఇంటర్ బోర్డు శుక్రవారం విడుదల చేసిన పరీక్షా ఫలితాల్లో ఉమ్మడి గుంటూరు జిల్లాలో బాలికలు భళా అనిపించారు. ఉత్తీర్ణతలో అబ్బాయిల కంటే అమ్మాయిలే అగ్రస్థానంలో నిలి చారు. 87 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో గుంటూరు జిల్లా విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. ఇక పల్నాడు జిల్లా లో 73, బాపట్ల జిల్లాల్లో 71 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గుంటూరు జిల్లాలో ద్వితీయ సంవత్సరం పరీక్షల కు 26007 మంది హాజరుకాగా 22673 మంది(87 శాతం) పా సయ్యారు. 13,515 మంది బాలురకు 11,585 మంది(86 శా తం), 12,492 మంది బాలికలకు 11088 మంది(89శాతం) ఉత్తీ ర్ణత సాధించారని ఇంటర్‌బోర్డు ఆర్ఐఒ జుబేర్ తెలిపారు. ప్రథ మ సంవత్సరం పరీక్షలకు 30,306 మంది హాజరుకాగా 24,536 మంది(81శాతం) ఉత్తీర్ణులయ్యారు. 16,429 మంది బాలురకు 12,937 మంది, 13,877 మంది బాలికలకు 11,599 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరం వృత్తి విద్యా కోర్సుల పరీ క్షకు 868 మంది హాజరుకాగా వారిలో 503 మంది (58 శాతం) ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ పరీక్షలకు 946 మంది హాజరుకాగా వారిలో 604 మంది(64 శాతం) ఉత్తీర్ణులయ్యారు.

- పల్నాడు జిల్లాల్లో 12,087 మంది విద్యార్థులు పరీక్షలకు హా జరుకాగా వారిలో 8,870 మంది ఉత్తీర్ణత సాధించారని డీఐ ఈవో నీలావతి తెలిపారు. 73 శాతం ఉత్తీర్ణతతో జిల్లా రాష్ట స్థాయిలో 14వ స్థానంలో నిలిచింది. ప్రథమ సంవత్సరం పరీక్ష లకు 13,651 మంది హాజరు కాగా వారిలో 8,874 మంది విద్యా ర్థులు పాసయ్యారు. 65 శాతం ఉత్తీర్ణతతో జిల్లా 12వ స్థానంలో నిలిచింది.
- ఇంటర్మీడియట్ ఫలితాల్లో బాపట్ల జిల్లా వెనుకబడింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫలితాలు జిల్లాలో మరింత దారుణంగా ఉన్నాయి. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 7985 మంది హాజరుకాగా వారిలో 5709 మంది ఉత్తీర్ణులయ్యారు. 71 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో జిల్లా 17వ స్థానం దక్కించుకుంది. ప్రథమ సంవత్సరం పరీక్షలకు 8230 మంది హాజరు కాగా వారిలో 5010 మంది ఉత్తీర్ణత సాధించారు. 61 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా రాష్ట్రంలో జిల్లా 14వ స్థానంలో నిలిచింది.

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు

సమతానగర్ ఘటన పునరావృతం కాకుండా చర్యలు

పార్టీలు కూడా సమన్వయంతో వ్యవహరించాలి

ఇప్పటివరకు రూ.1.30 కోట్ల నగదు వివిధ రకాల వస్తువులు సీజ్

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 12: జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దినేష్‌కుమార్ వెల్లడించారు. స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం రాత్రి ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పార్టీలు కూడా సహకరించాలన్నారు. ఒంగోలులోని సమతానగర్ ఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయా పార్టీల నాయకులు కూడా తమ పార్టీశ్రేణులను సమన్వయం చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అటువంటి ఘటనలు జరగకుండా భద్రత బలగాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 18 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. ఇప్పటికే ఈవీఎంల ర్యాండమైజేషన్ పూర్తయిందన్నారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొనే అధికారులు, ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమాలను కూడా పూర్తిచేశామన్నారు. ఇప్పటివరకు జిల్లాలో రూ.1.30 కోట్ల నగదుతో పాటు వివిధ రకాల వస్తువులను సీజ్ చేసినట్లు తెలిపారు. ఓట్ల నమోదు కోసం ఈనెల 14వతేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. సీ విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ పార్టీల ప్రచారాల్లో పాల్గొన్న 41మంది వలంటీర్లను తొలగించగా 10మంది కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించినట్లు తెలిపారు. నలుగురు రెగ్యులర్ ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఇతర కేటగిరిల్లో ఉద్యోగులపై 21మందిని తొలగించడంతోపాటు సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ మాట్లాడుతూ ఒంగోలులోని సమతానగర్‌లో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే ఆ ఘటనపై కేసులు నమోదు చేసి అరెస్టులు చేసినట్లు తెలిపారు. ప్రచార సమయంలో పార్టీలు కూడా సమన్వయంతో వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేసీ గోపాలకృష్ణ ఉన్నారు.

ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్‌గా ఎం.శ్రీనివాసులురెడ్డి

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 12: జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్‌గా ఎం.శ్రీనివాసులురెడ్డిని నియమిస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరి శశిభూషణ్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. అనంతపురం ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈగా పనిచేస్తున్న శ్రీనివాసులురెడ్డిని ఇక్కడికి పూర్తి అదనపు బాధ్యతలతో నియమించారు. ఒంగోలు డివిజన్-2 జీఆర్‌పీ ఈఈగా పనిచేస్తున్న నాగమురళీమోహన్‌ను ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈగా పూర్తిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాలు సీజ్

తాళ్లూరు, ఏప్రిల్ 12 : రెండు వాహనాల్లో బియ్యం తరలి వెళుతుండగా ఎస్సై వైవీ రమణయ్య, స్పెషల్ టీమ్ సిబ్బంది మండల శివారున శింగనపాలెం అడ్డరోడ్డు సమీపాన 190 బస్తాల రేషన్ బియ్యాన్ని పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు గురువారం అర్ధరాత్రి తరలించారు. వివరాల్లోకి వెళ్తే... తూర్పుగంగవరం ప్రాంతంలో డీలర్ల నుంచి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసిన అక్రమార్కులు గురువారం అర్ధరాత్రి 1 గంట సమయంలో రెండు వాహనాల్లో తరలిస్తుండగా ముందస్తు సమాచారంతో శింగన్నపాలెం అడ్డరోడ్డు వద్ద కాపు కాచి ఉన్న ఎస్సై రమణయ్య, స్పెషల్ టీమ్ అధికారులు వాటిని తనిఖీ చేశారు. ఒక వాహనం లో 110 బస్తాలు, రెండో వాహనంలో 90 బస్తాల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. ఆ వాహనాలను స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఎస్సై రమణయ్య కేసు నమోదు చేశారు. శుక్రవారం ఉదయం డీటీలు కృష్ణమోహన్ ఆ వాహనాల్లో ఉన్న బియ్యాని కొత్తపాలెం డీలర్‌షాపునకు అప్పగించారు.

అక్రమంగా తరలిస్తున్న 28 మద్యం బాటిళ్లు స్వాధీనం

పామూరు ఏప్రిల్ 12 : అక్రమంగా మద్యం బాటిళ్లను తరలిస్తున్న వ్యక్తిని అదుపులో తీసుకున్నారు. అతని వద్ద 28 మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారమిక్కడ ఎస్ఐ సైదుబాబు తెలిపిన వివరాల ప్రకారం... పామూరుకు చెందిన ఓ వ్యక్తి దగ్గర అక్రమంగా మద్యం బాటిళ్లు ఉన్నాయనే సమాచారంతో ఎస్ఐ దాడిచేయగా అతని వద్ద 28 బాటిళ్లు దొరికాయి. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

● కలెక్టర్ దినేష్‌కుమార్



మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 12: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారైన కలెక్టర్ దినేష్‌కుమార్ నిర్వహించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టర్ సమావేశపు హాలులో ఈవీఎంల మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. తొలుత ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గానికి, తర్వాత జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు ఆన్‌లైన్ ద్వారా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాడ్ల ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఈ ప్రక్రియలో డీఆర్వో ఆర్.శ్రీలత, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మొగల్ కాలేషాబేగ్, రసూల్, రాజశేఖర్, ఎర్రయ్య, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

15నుంచి హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి పోటీ చేసే అభ్యర్థులకు అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చేందుకు జిల్లాలోని అన్ని రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఈనెల 15వతేదీ నుంచి హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని మిని సమావేశపు హాలులో శుక్రవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈనెల 18నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై 25వతేదీ మధ్యాహ్నం మూడు గంటల లోగా పూర్తవుతుందన్నారు. నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి పోటీ చేసే అభ్యర్థులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చేందుకు ఆర్వో అధికారుల కార్యాలయాల్లో ఈనెల 15నుంచి మూడు రోజుల పాటు హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నామినేషన్ల పత్రాల సమర్పణలో ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ నుంచి అవసరమైన సలహాలు, సూచనలు పొందవచ్చని చెప్పారు. ఈనెల 14వతేదీ వరకు కొత్తగా ఓటురుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. అప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను మాత్రమే పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో 5,389 దరఖాస్తులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని దినేష్‌కుమార్ తెలిపారు. ఎస్పీ గరుడ్ సుమిత్‌సునీల్ మాట్లాడుతూ వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. కోడ్‌ను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కోడ్ ఉల్లంఘటనలపై సి-విజిల్ యాప్ ద్వారా ప్రజలు, రాజకీయ పార్టీలు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఎన్నికల ఉల్లంఘనలపై ఫిర్యాదులు 9121102266 ఫోన్‌నెంబరును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో ఆర్.శ్రీలత, రాజకీయ పార్టీల ప్రతినిధులు క్రాంతికుమార్, మొగల్‌కాలేషాబేగ్, రసూల్, రాజశేఖర్, ఎర్రయ్య, సుదర్శన్ పాల్గొన్నారు.

పొగాకు గరిష్ఠ ధర కిలో రూ.237

సంతనూతలపాడు, ఏప్రిల్ 12: పేర్నమిట్ట సమీపంలో ఒంగోలు-1వ పొగాకు బోర్డు వేలం కేంద్రంలో శుక్రవారం పొగాకు గరిష్ఠ ధర కిలో రూ.237 పలికింది. కందులూరు నుంచి 1,053 బేళ్లు రాగా 863 బేళ్లు అమ్ముడయ్యాయి. 190 బేళ్ల తిరస్కరణకు గురైనట్లు ఆక్షన్ సూపరింటెండెంట్ రవికాంత్ తెలిపారు. కనిష్ఠ ధర రూ.220, సరాసరి ధర రూ.228.40 వచ్చినట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

కేస్ రివర్స్!

తెల్లవారుజామునే నగరంలో హడావుడి చేసిన పోలీసులు అంతలోనే నీరుగారిపోయారు. ఒంగోలులో జరిగిన ఘటనలపై ఈసీ సీరియస్ కావటం, శాఖ ప్రతిష్ఠకు భంగం వాటిల్లటంతో పోలీసులు సరిదిద్దుకునే ప్రయత్నం చేశారు. కానీ వైసీపీ అభ్యర్థి బాలినేని పోలీస్ స్టేషన్‌కొచ్చి తిష్టవేయటంతో కేసునే మార్చేశారు. తమ నైజం ఇంతేనని మరోమారు నిరూపించారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయటం, ప్రభుత్వ డాక్టర్ల విధులకు ఆటంకం కల్గించటమే ప్రధాన నేర ఆరోపణలుగా ఉన్న కేసును సైతం నీరుగార్చేందుకే సిద్ధపడుతున్నారు. దీంతో ఒంగోలు, ప్రధానంగా వన్‌టౌన్ పోలీసు తీరుతెన్నులపై ఉన్న అనుమానాలు మరోసారి బట్టబయలయ్యాయి. ఈసీ జోక్యం చేసుకుంటే మినహా ఒంగోలులో లాఅండ్ ఆర్డర్ పనిచేయదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అయితే వృత్తిలో తలొగ్గిన పోలీసులు ఏం చేయలేక వైసీపీ వారితో పాటు టీడీపీ వారి మీద తేలిక సెక్షన్లు పెట్టడం గమనార్హం.

తెల్లవారుజామున ఒంగోలులో పోలీసుల హడావుడి

టీడీపీ, వైసీపీ నాయకుల అరెస్టు

అంతలోనే మెతక వైఖరి

స్టేషన్‌లో తిష్టవేసిన బాలినేని

వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో వైసీపీ శ్రేణులు

గంటల్లోనే వెనక్కుతగ్గిన అధికారులు

ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం, ఉద్యోగుల విధి నిర్వహణ

ఆటంకం కేసులను నీరుగారుస్తున్న వైనం

బైండోవర్ కేసులతో సరిపెట్టే ప్రయత్నం

ఒంగోలు(క్రైం), ఏప్రిల్ 12: వరుస ఘటనలతో ఒంగోలు అట్టుడికిపోతోంది. శుక్రవారం ఉదయం ఒంగోలు వన్‌టౌన్ వద్ద హైటెన్షన్ చోటుచేసుకుంది. అధికారపార్టీ నేతలు మరోసారి తమ నైజం చూపించారు. తన కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి అరెస్టు చేస్తారా అంటూ బాలినేని వన్‌టౌన్‌లో రెండు గంటల పాటు బైఠాయించడంతో సీన్ అంతా మారిపోయింది. పోలీసులు వెంటనే కేసు మార్చేశారు. అబ్బే అరెస్టు లేదు.. ఏం లేదు అంటూ అందరినీ బయటకు పంపేశారు. కేవలం ఆర్డీఓ వద్ద బైండోవర్ అంటూ కేసును నీరుగార్చేందుకు చూస్తున్నారు.

రంగంలోకి దిగిన పోలీసులు

ఒంగోలులో బుధవారం రాత్రి ప్రచారానికి వెళ్లిన వైసీపీ శ్రేణులు ఒక సామాన్య కుటుంబంపై దౌర్జన్యం చేయటం అది తెలిసి అక్కడకు వెళ్లిన టీడీపీ నాయకుడిపై విచక్షణారహితంగా దాడిచేసి గాయపర్చటం, ఆ తర్వాత ప్రభుత్వ వైద్యశాల అయిన రిమ్స్‌లో దౌర్జన్యకాండ జరగటం తెలిసిందే. వీటిపై పోలీసులు ఇరువైపులా కేసులు నమోదు చేశారు. సంఘటన సమయంలో స్థానిక పోలీసు అధికారులు ప్రధానంగా ఇద్దరు సీఐలు వైసీపీ రౌడీమూకలకు సహకరించారనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఆ విషయాన్నే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి ఇద్దరు సీఐపై చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ నేపథ్యంలో రంగంలో దిగిన పోలీసులు గురువారం రాత్రి సమతానగర్‌లో జరిగిన సంఘటన ఇరు పార్టీలు చేసిన ఫిర్యాదులోని నిందితుల్లో పలువురిని గురువారం రాత్రే పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి 41 నోటీసులు ఇచ్చి పంపించారు.

తీవ్ర నేరాలు కావడంతో..

అయితే రిమ్స్‌లో జరిగిన దౌర్జన్యకాండకు సంబంధించి ఫిర్యాదుల్లో తీవ్రమైన నేర ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్పించటం, విధి నిర్వహణలో ఉన్న వైద్యశాల ఉద్యోగుల విధులకు ఆటంకం కల్పించటం అనేది ఆ కేసులో ఉన్న ప్రధాన ఆరోపణలు. దీనికితోడు ఇటీవల ఒక తెలుగుదేశం పార్టీ కార్యకర్త హత్య కేసులో అప్పటి ఎస్పీపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంది. ప్రస్తుతం కూడా ఒంగోలులో జరిగిన ఘటనలు పోలీసుల అనుసరించిన వైఖరిపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ దృష్టిసారించింది. దీన్ని గమనించి కాబోలు రిమ్స్ ఘటనకు సంబంధించి ఫిర్యాదులపై శుక్రవారం తెల్లవారుజామున పోలీసుల హడావుడి ప్రారంభించారు. తెల్లవారుఝామున నాలుగు గంటలకే ఆ ఫిర్యాదుకు సంబంధించి ఇటు వైసీపీ స్థానిక నాయకుల ఇళ్లకు వెళ్లి హడావుడి చేశారు తెల్ల



వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ముందు గుమ్మికూడిన వైసీపీ శ్రేణులు

వారక ముందు 12మందిని వన్‌టౌన్ స్టేషన్‌లో పెట్టారు. మరోవైపు టీడీపీకి చెందిన మరో నలుగురిని అలాగే తెచ్చి టూటౌన్ స్టేషన్‌లో పెట్టారు. తమపై ఉన్న నిందను పోగొట్టుకోవటం, ఎన్నికల కమిషన్ జోక్యం నుంచి తప్పుకోవటం కోసం రిమ్స్‌లో జరిగిన ఘటనల కేసును సీరియస్‌గా తీసుకోమని స్థానిక పోలీసులకు జిల్లా అధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. ఆ మేరకు శుక్రవారం తెల్లవారుఝామున ఒంగోలు వన్‌టౌన్ సర్కిల్ పోలీసులు హడావుడి చేసి నిద్రపోతున్న నాయకులను లేపి స్టేషన్‌కు తరలించారు.

బాలినేని రాకతో మారిన సీన్

అయితే ఉదయం ఎనిమిది గంటలకు వన్‌టౌన్ సర్కిల్ స్టేషన్‌కు వైసీపీ అభ్యర్థి బాలినేని ఆయన కుమారుడు ప్రణీత్‌రెడ్డి చేరారు. రెండు గంటల పాటు ఆయన స్టేషన్లో, కుమారుడు బయట తిష్టవేశారు. తమ కార్యకర్తలను ఎలా అరెస్టు చేస్తారంటూ హల్చల్ చేశారు. తీవ్ర నేర ఆరోపణలు, ఇతర అంశాలు బలాదూర్.. మా వాళ్ళను పంపుతారా లేదా అంటూ పట్టుబట్టి సీఐ గదిలో తిష్టావేశారు. అంతేకాక అవసరమైతే ఆ సమయంలో రిమ్స్‌కు వెళ్లిన తనను కూడా అరెస్టు చేయండి అంటూ పోలీసులకు సవాల్ విసిరినట్లు సమాచారం. ఇదే సమయంలో ఉన్నతాధికారుల నుంచి ప్రధానంగా సీఎంవో అధికారుల నుంచి పోలీసు అధికారులకు ఫోన్లపై ఫోన్లు వచ్చినట్లు చెబుతున్నారు. దీనికి తోడు అక్కడ ఉన్న సీఐ లక్ష్మణ్ పోలీసు బాసుల కన్నా రాజకీయ బాసులకే ప్రాధాన్యత ఇస్తారనే ఆరోపణ ఉంది. అంతే కాసేపటికి సీన్ మారిపోయింది. స్టేషన్ నుంచి బాలినేని ఆయన కుమారుడు వెళ్లిపోయారు ఆ వెంటనే స్టేషన్‌లో ఉన్న 12మంది వైసీపీ నాయకులను పోలీసులు వదిలేశారు. ఆ తర్వాత ఇప్పటికే టీడీపీ ఎన్నికల కమిషన్‌కు ఇచ్చిన ఫిర్యాదును దృష్టిలో ఉంచుకొని కాబోలు ఇదే కేసు సంబంధించి టూటౌన్‌లో ఉన్న టీడీపీ నాయకులను పంపించి వేశారు. విచిత్రమేమిటంటే ఈ కేసుకు సంబంధించి అదుపులోకి తీసుకొని వదిలేసిన వారికి 41 నోటీసులు ఇచ్చారనేది సమాచారం. అయితే ఆ కేసుకు సంబంధించి ఇరుపార్టీలకు చెందిన 100మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసి ఆర్డీవో ముందు సంతకాలు తీసుకోవాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఈ బైండోవర్ చేసిన వారిలో టీడీపీ నుంచి ముఖ్య నాయకులను ఉంచి వైసీపీ నుంచి అనామకులను పెడతారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి..

18 నుంచి 22 వరకు పోస్టల్ బ్యాలెట్లకు దరఖాస్తులు

ఇప్పటికే పీఓలు, ఏపీఓలకు ఫాం-12లు అందజేత

ఈనెల 15న ఓపీఓలకు శిక్షణ, అదేరోజు దరఖాస్తుల అందజేత

వచ్చేనెల 5వతేదీ నుంచి మూడురోజుల పాటు

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 12: ఎన్నికల విధుల్లో పనిచేసే ఉద్యోగులు, కేంద్రప్రభుత్వ సర్వీసుల్లో ఉన్న ఉద్యోగులు తమ ఓటుహక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించింది. జిల్లాకు సంబంధించి సర్వీసు ఓటర్లు 18 వేల మంది వరకు ఉన్నారు. పీఓలు, ఏపీఓలు, ఓపీఓలతో పాటు మైక్రో అబ్జర్వర్లతోపాటు పోలీసులు, వివిధ విభాగాల్లో పనిచేసేందుకు 18వేల మంది అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిని నియమించారు. ఇప్పటికే పీఓలు, ఏపీఓలకు ఎన్నికల విధులపై శిక్షణ తరగతులు నిర్వహించడంతోపాటు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఫాం-12ను కూడా ఇచ్చారు. ఈనెల 18 నుంచి 22వతేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ కోసం సంబంధిత రిటర్నింగ్ అధికారుల వద్ద దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. అలా దరఖాస్తులు చేసుకున్న సిబ్బందికి నియోజకవర్గ స్థాయిలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. ఆ సెంటర్లలో ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాల్సి ఉంటుంది. వచ్చేనెల 5వతేదీన పీఓలు, ఏపీఓలు, మైక్రో అబ్జర్వులు, 6న ఓపీఓలు, 7న పోలీసులు, ఏవీఈఎస్, ప్రైవేటు వ్యక్తులు (ఎన్నికల విధుల్లో ఉండేవారు) ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో ఓటుహక్కును వినియోగించుకోవాల్సి ఉంటుంది. ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు వీలుగా జిల్లాకేంద్రంలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో వచ్చేనెల 8న పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాల్సి ఉంటుంది.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు మార్పులు

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు ఎన్నికల కమిషన్ అనేక మార్పులు చేసింది. గతంలో దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్‌ను కవర్లో పెట్టి ఇచ్చేవారు. ఆ బ్యాలెట్ తీసుకున్న ఉద్యోగులు, సిబ్బంది తమ ఓటును వినియోగించుకునేందుకు నెలకుపైగా సమయం ఉండేది. కౌంటింగ్‌కు ముందురోజు వరకు కూడా నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన బాక్స్‌లో బ్యాలెట్ ఓటింగ్ పత్రాన్ని వేయాల్సి ఉండేది. ప్రస్తుతం ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు ప్రత్యేకంగా తేదీలను ప్రకటించారు. అందుకోసం నియోజకవర్గ కేంద్రాల్లో ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగుల కోసం ఫెసిలిటేషన్ కేంద్రాలు(పోలింగ్ కేంద్రాల తరహాలో) ఏర్పాటు చేస్తున్నారు. సాధారణ పోలింగ్ కేంద్రంలో ఏ విధంగా పీఓ, ఏపీఓ, ఇతర సిబ్బంది ఉంటారో ఈ కేంద్రాల్లో కూడా అదేవిధంగా సిబ్బందిని ఏర్పాటు చేసి ఓటింగ్‌ను నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు.

ఈ మార్పులతో రాజకీయ పార్టీల్లో వణుకు

కాగా గతంలో పోస్టల్ బ్యాలెట్ పొందిన వారు తమకు ఇష్టమైన పార్టీలను కలిసి వారి ద్వారా ఆ పోస్టల్ బ్యాలెట్‌పై టిక్‌లను పెట్టి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన బాక్స్‌ల్లో వేసేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవడంతో పార్టీల్లో వణుకు మొదలైంది. ఉద్యోగుల బ్యాలెట్ ఓటింగ్ కోసం ప్రత్యేకంగా ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం, అక్కడకు వెళ్లిన తర్వాత ఎవరికి ఓటు వేస్తారో తెలియకపోవడంతో అలజడి ప్రారంభమైంది.

వైసీపీ నాయకుల దాడులు దారుణం

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 12: ఒంగోలులో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వలంటీర్‌ను ప్రశ్నిస్తే వైసీపీ నాయకులు దాడులు చేయడం దుర్మార్గంగా ఉందని బీజేపీ ఉపాధ్యక్షుడు అజయ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. వలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇచ్చినా ఇంకొక వైపు నాలుగు నెలల గర్భిణి అయిన వలంటీర్ ద్వారా ఒంగోలు వైసీపీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రచారంలో వినియోగించడం దారుణమని ఆరోపించారు. ఈ విషయాన్ని ప్రశ్నించిన వారిపై దాడి చేయడమే కాక రిమ్స్ వద్ద వైసీపీ నేతలు దౌర్జన్యంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఎన్‌డీఏ కూటమి గెలుపు ఖాయమన్నారు. ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి దామచర్ల జనార్ధన్ ఘన విజయం సాధిస్తారని ఆయన దీమా వ్యక్తం చేశారు.

ఎన్నికల్లో మద్యం ప్రవాహాన్ని నియంత్రించాలి

అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఎస్ఈబీ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు



మాట్లాడుతున్న డీసీ కె. శ్రీనివాసులు

సింగరాయకొండ, ఏప్రిల్ 12 : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మద్యం ప్రవాహాన్ని నియంత్రించాలని, అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్ఈబీ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.శ్రీనివాసులు అధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక ఎస్ఈబీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మద్యం అక్రమ నిల్వలు, పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం తరలింపుపై నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా మద్యం పంపిణీ చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. 2019 ఎన్నికల సందర్భంగా నమోదు చేసిన కేసులు, 2024లో నమోదు చేసిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ప్రభాకర్, ఎస్ఈబీ సీఐ నరహరి, ఎస్సై దయాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో జిల్లా వెనుకంజ

ద్వితీయ సంవత్సర విద్యార్థులు 15వ స్థానానికి

ప్రథమ సంవత్సరం 18వ స్థానానికి పరిమితం

రాష్ట్ర సగటు కంటే 8 శాతం తక్కువ ఉత్తీర్ణత

ఒక కళాశాలలో జీరో ఉత్తీర్ణత

ఒంగోలు(విద్య), ఏప్రిల్ 12 : ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాల్లో జిల్లాలో విద్యార్థులు వెనుకంజ వేశారు. రాష్ట్ర సగటు కంటే సుమారు 8శాతం తక్కువ ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు రాష్ట్రంలో 15వస్థానంలో నిలువగా, ప్రథమ సంవత్సరం విద్యార్థులు 18వ స్థానానికి పరిమితమయ్యారు. జిల్లాలో ఇంటర్మీడియేట్ పరీక్షా ఫలితాలను శుక్రవారం ఆర్ఐఓ ఎ.సైమన్ విక్టర్ పత్రికలకు విడుదల చేశారు. గిద్దలూరు ఎస్‌వీ జూనియర్ కళాశాలలో జీరో ఉత్తీర్ణత సాధించారు.

ద్వితీయ సంవత్సరం

జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 17,239 మంది పరీక్షకు హాజరు కాగా 12,366 మంది పాసై 71.7శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో 15వస్థానంలో నిలిచారు. గత ఏడాది 63.86 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో 7వ స్థానంలో నిలవగా ఈ ఏడాది 71.7శాతం ఉత్తీర్ణత సాధించినప్పటికి 15వ స్థానంలో నిలిచారు. రాష్ట్రంలో సగటు ఉత్తీర్ణత 78 కాగా జిల్లా విద్యార్థులు 9.3 శాతం తక్కువ ఉత్తీర్ణత సాధించారు.

- ప్రభుత్వ జూనియర్ కళాశాల జనరల్ విద్యార్థులు కేవలం 53.5 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. 1,429కి 765మంది మాత్రమే పాసయ్యారు. ఒకేషనల్‌లో 367 మంది పాసై 70.8శాతం ఉత్తీర్ణులయ్యారు,
- ఏపీ మోడల్ స్కూళ్లలో 380 మందికి 275 మంది పాసై 72.4శాతం ఉత్తీర్ణత సాధించారు.
- హైస్కూలు ప్లస్ బాలికల జూనియర్ కళాశాలల్లో 814 మందికి 21 మంది మాత్రమే ఉత్తీర్ణులై కేవలం 2.6 శాతం ఉత్తీర్ణత సాధించారు.
- కేజీబీవీల్లో 390 మందికి 206 మంది పాసై 52.8 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ కోర్సుల్లో 466 మందికి 277 మంది పాసై 59.4శాతం ఉత్తీర్ణత సాధించారు.
- ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో గిద్దలూరు ఎస్‌వి జూనియర్ కళాశాల నుంచి ఇద్దరు విద్యార్థులు హాజరు కాగా ఇద్దరు ఫెయిలయ్యారు.
- ఏపీ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాలల్లో 574 మందికి 573 మంది పాసయయ్యారు. 89.4 శాతం ఉత్తీర్ణత సాధించారు.

ప్రథమ సంవత్సరం

ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు మొత్తం 20,278 మంది పరీక్షకు హాజరు కాగా 11,900 మంది పాసై 58.7శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో 18వ స్థానానికి పరిమితమయ్యారు. రాష్ట్రంలో సగటున 67శాతం ఉత్తీర్ణత సాధించగా జిల్లాలో 8.3శాతం తక్కువగా 58.7 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది 48.8శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 10వస్థానంలో నిలవగా ప్రస్తుతం పదిశాతం అదనంగా ఉత్తీర్ణులైనా 18వ స్థానానికి పరిమితమయ్యారు.

- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2,119 మందికి 807మంది ఉత్తీర్ణులయ్యారు.
- ఏపీ మోడల్ స్కూళ్లలో 411 మందికి 25.5శాతం మంది పాసయ్యారు.
- హైస్కూలు ప్లస్‌లో 145 మందికి 38మంది ఉత్తీర్ణులయ్యారు.
- ఏపీ సాంఘిక, గిరిజన సంక్షేమ కళాశాలలో 609 మందికి 503 మంది పాసయ్యారు. కేజీబీవీల్లో 506 మందికి 229 మంది ఉత్తీర్ణులయ్యారు.
- ఒంగోలు ఏబీఎం ఎయిడెడ్ కళాశాలలో 44మందికి 15మంది పాసయ్యారు.

నీ రాజకీయ జీవితానికి కొండపిలో చరమగీతం

నియోజకవర్గాలు మారుతూ ప్రజలను మోసం చేయడం ఇక కుదరదు

మంత్రి సురేష్‌నుద్దేశించి ఎమ్మెల్యే స్వామి ఘాటు వ్యాఖ్యలు

కొండపిలో కూటమి నేతలు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

దాడులకు పాల్పడతారు జాగ్రత్త : రియాజ్

టీడీపీతోనే అభివృద్ధి : సత్య

కొండపి, ఏప్రిల్ 12 : 'నేను లోకల్. ఇక్కడి ప్రజలకు జవాబుదారీగా ఉండి పనిచేస్తున్నాను. నీవు ప్రాతినిథ్యం వహించిన ఏనియోజకవర్గంలోనైనా ప్రజలకు జవాబుదారీగా ఉన్నావా? ఉంటే వరుసగా ఒకే నియోజకవర్గంలో ఎందుకు పోటీ చేయడం లేదు. నియోజకవర్గాలు మారుతూ ప్రజలను మోసం చేయడం ఇక కుదరదు. కొండపి ప్రజలు నీకు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. నీ రాజకీయ జీవితానికి చరమగీతం పాడనున్నారు' అని మంత్రి సురేష్‌నుద్దేశించి కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ఘాటైన వ్యాఖ్యలు చేశారు.శుక్రవారం స్థానిక కామేపల్లి రోడ్డులోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో జరిగిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తల నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. ఇప్పుడు కొండపి నియోజకవర్గానికి వలస వచ్చిన మంత్రి గతంలో పోటీ చేసిన సంతనూతలపాడు, ఎర్రగొండపాలెం నియోజకవర్గాలను ఎందుకు అభివృద్ధి చేయలేకపోయారో సమాధానం చెప్పాలన్నారు. ఇప్పుడు కొండపిని అభివృద్ధి చేస్తానంటున్న సురేష్.. ఎర్రగొండపాలెంలో తాగునీటి సమస్యను ఎందుకు పరిష్కరించలేదన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే హడావుడిగా ఎన్నికల కోసం ప్రారంభిస్తుంటే చూస్తూ ఉన్న నీవు మంత్రివా అని ప్రశ్నించారు. నిర్వాసితులకు ప్రభుత్వం నుంచి డబ్బులు ఎందుకు ఇప్పించలేకపోయావని ప్రశ్నించారు. మార్కాపురాన్ని జిల్లాగా చేయాలన్న ప్రజల ఆకాంక్షలను పట్టించుకున్నావా? ముఖ్యమంత్రికి చెప్పి మార్కాపురాన్ని జిల్లాగా ఎందుకు చేయించలేకపోయావు? అని స్వామి విమర్శించారు. ఎప్పటికప్పుడు నియోజకవర్గాలు మారుతూ మోసం చేస్తున్న నీబుట్టలో కొండపి నియోజకవర్గ ప్రజలు పడబోరని స్వామి అన్నారు. కొండపి అభివృద్ధికి టీడీపీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన నిధులను కూడా వైసీపీ ప్రభుత్వం ఖర్చు చేయలేదని స్వామి విమర్శించారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు రియాజ్ మాట్లాడుతూ వైసీపీ నాయకులు ఓటమి భయంతో కూటమి నాయకులు, కార్యకర్తలపై దాడులకు తెగబడుతున్నారన్నారు. ఒంగోలులోనూ ఇదే జరిగిందన్నారు. కొండపి నియోజకవర్గంలో కూడా దాడులు కొనసాగే అవకాశం ఉందని, వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కూటమి అభ్యర్థులైన ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డిని, కొండపి ఎమ్మెల్యేగా స్వామి ని గెలిపించుకోవాలన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మాట్లాడుతూ నియోజకవర్గాన్ని స్వామి అభివృద్ధి పథంలో నడిపారని, తిరిగి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. కూటమి పార్టీల భాగస్వామ్యాన్ని మరువబోమని, నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. సమ్మేళనంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, మాజీ అధ్యక్షుడు పి.వి.కృష్ణారెడ్డి, జనసేన ఒంగోలు నాయకుడు జడా బాలనాగేంద్ర, జనసేన నేత కనపర్తి మనోజ్‌కుమార్, బీజేపీ నేత బాలకోటయ్య పాల్గొన్నారు.

అరాచక వైసీపీని సాగనంపాలి

» ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పిలుపు

బల్లికురవ, ఏప్రిల్ 12: ప్రజా సమస్యలు గాలికి వది లేయటంతో పాటు దళితులు, బీసీలు, మైనారిటీలపై రోజురోజుకు దాడులు జరుగుతున్నా పట్టించుకోని వైసీపీకి ఓటుతో ప్రజలు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని వల్లాపల్లి గ్రామంలో ఎమ్మెల్యే రవికుమార్, ఆయన కుమారుడు హర్షవర్ధన్, యువ నేత కమల్‌కిషోర్ (బాబి) ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. రానున్న ఎన్నికలలో టీడీపీకి ఓటువేసి గెలిపించాలని కోరారు.

ఈసందర్భంగా ఎస్సీ కాలనీలో కొందరు తమకు అర్హత ఉన్నా పింఛన్లు రావటం లేదని, కావాలనే వైసీపీ నేతలు అడ్డుకొన్నారని ఎమ్మెల్యేకు పిర్యాదు చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే అర్హులందరికీ పింఛన్లు అందజేస్తామని చెప్పారు. అలాగే, పింఛన్ నెలకు రూ.నాలుగు వేల వంతున ఇస్తామన్నారు. ముస్లిం కాలనీలో మసీదు నిర్మాణం చేయాలని, అంబడిపూడి రక్షిత మంచినీటి పథకం నుంచి తాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని కోరగా సమస్యను పరిష్కస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి అప్పుల కుప్పగా చేశారని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా సంక్షేమ పథకాల పేరిట అడ్డగోలుగా దోచుకున్నారని ధ్వజమెత్తారు. ప్రజలపై విద్యుత్, బస్సు చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పెనుభారం మోపారని అన్నారు. పది రుపాయలు ఇస్తూ వంద రుపాయల చొప్పున ప్రజల నుండి పన్నుల రూపేణ వసూలు చేస్తున్నారని చెప్పారు. ప్రజలు అన్ని విషయాలను గమనించి సంపద సృష్టించే సత్తా ఉన్న చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకొనేలా టీడీపీకి ఓట్లు వేయాలని కోరారు. గత అయిదేళ్లలో ఒక్క పరిశ్రమను కూడా రాష్ట్రానికి తీసుకు రావటం చేతకాని ముఖ్యమంత్రి అడ్డగోలుగా అబద్ధాలు చెబుతూ ప్రజలను మరోమారు మోసం చేసేందుకు బస్సు యాత్రలు చేస్తున్నారని అన్నారు. ప్రజల నుంచి స్పందన లేకపోవటంతో బస్సు యాత్ర తుస్సు మంటుందని పేర్కొన్నారు. అక్కాచెల్లెమ్మలకు మద్యపాన నిషేధం చేశాకే ఓట్లు అడుగుతానని చెప్పిన జగన్ ఇప్పుడు ఏమొహం పెట్టుకొని ప్రజల ముందుకు వస్తున్నారని ఆయన విమర్శించారు. గత టీడీపీ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించటంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ఎప్పుడు ప్రజలపై భారం మోపలేదని ఆయన వివరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వల్లాపల్లి వచ్చిన ఎమ్మెల్యేకు టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు చింతల రామారావు, పత్తిపాటి వెంకట్రావు, పరుసు ప్రసాద్, బొంతు యేబు, చింతల అమరనాథ్, చింతల పేరయ్య, షేక్ అల్లాఉద్దీన్, మందా వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వల్లాపల్లి ఎస్సీ కాలనీ నేత

మండలంలోని వల్లాపల్లి ఎస్సీ కాలనీకి చెందిన మందా వీరాంజనేయులు వైసీపీని వీడి ఎమ్మెల్యే రవికుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఎన్నికల


ఎమ్మెల్యే రవికుమార్ సమక్షంలో టీడీపీలో చేరిన మందా వీరాంజనేయులు, తదితరులు

ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే రవికుమార్ వల్లాపల్లి గ్రామానికి రాగా వైసీపీ నేత మందా వీరాంజనేయులు తన అనుచరులతో టీడీపీకి మద్దతు తెలపగా పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. దీంతో ఎస్సీ కాలనీలో వైసీపీకి షాక్ తగిలింది.

నేడు మోదేపల్లిలో ఎన్నికల ప్రచారం

అద్దంకి మండలం మోదేపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం ఎమ్మెల్యే రవికుమార్ ఎన్నికల ప్రచారంలో


వల్లాపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి కూటమి నేతలు, కార్యకర్తలు హాజరుకావాలని ఎమ్మెల్యే కార్యాలయం కోరింది.

టీడీపీలో చేరిన 15 కుటుంబాలు

మేదరమెట్ల , ఏప్రిల్ 12: కొరిశపాడు ఎస్సీ కాలనీ నుంచి 15 కుటుంబాలు ఎమ్మెల్యే రవికుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు. శుక్రవారం మండల కేంద్రమైన కొరిశపాడు ఎస్సీ కాలనీకి చెందిన ఎర్రమోతు సుబ్బారావు, గోగులమూడి శ్రీను, దార్ల ప్రశాంత్, నూనె శ్రీకాంత్, కసుకుర్తి మహేష్ జ్యోతి శ్రీనాథ్, ఆలాడి సుధీర్, నవీన్, అజయ్, సత్యనారాయణ, వేణుగోపాలరావు, మహేష్, నాగయ్యలకు ముప్పవరంలోని పార్టీ కార్యాలయం వద్ద రవికుమార్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈసందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఎస్సీలకు సంబంధించి 28 పథకాల రద్దు చేసిన జగన్ తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్‌లోని నిధులను పక్కదారి పట్టించారన్నారు.

ఇసుక లోడ్‌లో గుర్తుతెలియని మృతదేహం లభ్యం


మృతదేహాన్ని పరిశీలిస్తున్న రూరల్ సీఐ సత్యనారాయణ, ఎస్సై శివకుమార్

చీరాల టౌన్, ఏప్రిల్ 12: ఇంటి నిర్మాణం కోసం తోలించుకున్న ఇసుక లోడ్‌లో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. ఈపూరుపాలెం పంచాయతీ పద్మనాభు నిపేటకు చెందిన కాగితాల రాంబాబు ఇంటి నిర్మాణం చేపట్టాడు. ఈక్రమంలో ఆ ఇంటి బేస్ మట్టంలో ఇసుకను నింపేందుకు గత మంగళవారం రాత్రి సుమారు పది ట్రక్కుల ఇసుకను తోలించాడు. సదరు ఇసుకను గురువారం ఉదయం ఎక్స్‌కవేటర్‌తో బేస్‌మట్టంలో నింపుతుండగా అందులో మృతదేహం కనిపించింది. దీంతో అవాక్కు చెందిన యజమాని వెంటనే సమాచారాన్ని ఈపూరుపాలెం పోలీ సులకు అందించారు. సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ, ఎస్సై మర్రి శివకుమార్, సిబ్బంది అక్కడికి చేరుకుని మృతదేహాన్ని వెలుపలకు తీయించగా నుజ్జునుజ్జు యిన సుమారు 40 ఏళ్ల గుర్తుతెలియని వ్యక్తిగా భావించారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తర లించారు.

ఈసందర్భంగా సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ మృతదేహానికి సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు. మృతుని తల బాగా దెబ్బ తినడంతో ఆనవాళ్లు గుర్తించలేకపోతున్నామన్నారు. మృతుని కుడి భుజంపై పచ్చబొట్టు మాత్రమే ఉందని తెలిపారు. పూర్తి విచారణ అనంతరం చర్యలు చేపడతామని చెప్పారు.

38 మంది వలంటీర్లు రాజీనామా

మార్టూరు, ఏప్రిల్ 12: మండలంలో శుక్రవారం 38 మంది వలంటీర్లు రాజీనామా చేసినట్టు ఎంపీడీవో నితిన్ ఒక ప్రకటనలో తెలిపారు. చిమ్మిరిబండలో 11 మంది, జొన్నతాళిలో 8 మంది, డేగరమూడిలో ముగ్గురు, నాగరాజుపల్లిలో 16 మంది గ్రామ వలంటీర్లు రాజీనామా చేసినట్లు తెలిపారు. దీంతో ఇప్పటికి మండలంలో రాజీనామా చేసిన వలంటీర్ల సంఖ్య 66కు చేరింది.

చినగంజాం మండలంలో ఏడుగురు..

చినగంజాం, ఏప్రిల్ 12: మండలంలోని కడవకుదురు గ్రామ సచివాలయం-1,2 పరిధిలో ఏడుగురు వలంటీర్లు రాజీనామాలు చేసినట్లు ఎంపీడీవో వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కడవకుదురు గ్రామానికి చెందిన వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవోకు అందజేశారు.

కొరిశపాడు మండలంలో 11 మంది..

మేదరమెట్ల , ఏప్రిల్ 12: కొరిశపాడు మండలంలోని తిమ్మనపాలెం, యర్రబాలెం గ్రామాలకు చెందిన వలంటీర్లు రాజీనామా చేశారు. శుక్రవారం తిమ్మనపాలెంకు చెందిన 9 మంది, యర్రబాలెంకు చెందన ఇద్దరు వలంటీర్లు రాజీనామా చేశారు. అనంతరం వైసీపీ ఇన్‌చార్జ్ హనిమిరెడ్డి సమక్షంలో ఆ పార్టీకి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో యర్రబాలెం సర్పంచ్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

చినగంజాం, ఏప్రిల్ 12: ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని డీఆర్‌డీఏ పీడీ, స్వీప్ జిల్లా నోడల్ అధికారి పిచ్చిరెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. అనంతరం ఓటు హక్కుపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని అన్నారు. చినగంజాం గ్రామంలో అధికారులు, వీఆర్వోలు, డ్వాక్రా మహిళలు ఓటు వినియోగంపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈఈ వెంకటరావు, తహసీల్దార్ ఫణీంద్రబాబు, ఎంపీడీవో వరప్రసాద్, ఏపీఎం అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

గ్రానైట్ పలకల లారీ పట్టివేత

బల్లికురవ, ఏప్రిల్ 12: రాయల్టీ చెల్లించకుండా అక్రమ మార్గంలో తరలివెళుతున్న గ్రానైట్ పలకల లారీని శుక్రవారం మైనింగ్ విజిలెన్స్ ఏడీ ఈరేష్‌బాబు అదుపులోకి తీసుకొన్నారు. మండలంలోని వేమవరం నాలుగు రోడ్ల కూడలిలో ఎలాంటి పత్రాలు లేకుండా ఉన్న పలకల లారీని నిలుపుదల చేసి తనిఖీలు చేశారు. లారీని బల్లికురవ పోలీసు స్టేషన్‌కు విజిలెన్స్ అధికారులు అప్పగించారు.

రేషన్ డీలర్ సస్పెన్షన్

మార్టూరు, ఏప్రిల్ 12: వైసీపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారనే కారణంగా మార్టూరు గ్రామంలోని రేషను డీలర్ షైలా చిననాగేశ్వరరావును సస్పెండ్ చేసినట్లు పర్చూరు ఆర్‌వో గంధం రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో విచారణ చేసి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

దంత శుభ్రతపై అవగాహన కలిగి ఉండాలి


మాట్లాడుతున్న డాక్టర్ జార్జి మెర్సీ

అద్దంకిటౌన్, ఏప్రిల్ 12: దంత శుభ్రతపై చిన్నారులు, పెద్దలు అవగాహన కలిగి ఉండాలని సీహెచ్‌సీ వైద్యులు జార్జి మెర్సీ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ప్రపంచ వరల్డ్ హెల్త్ డే ఉత్సవాల్లో భాగంగా గతనెల 20 నుంచి ఏప్రిల్ 20 వరకు మాసోత్సవాలు నిర్వహించారు. అందులో భాగంగా పట్టణంలోని గాజులపాలెం ప్రాథమిక పాఠశాలలో చిన్నారుల దంతాలను పరీక్షించారు. అలాగే, కాకానిపాలెం, గాజులపాలెం పరిధిలోని ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ సీహెచ్ కిరణ్, డాక్టర్ కె.శ్యామ్‌బాబు, డాక్టర్ లక్ష్మి తదిత రులు పాల్గొన్నారు.

నేడు మార్టూరులో విద్యుత్ సరఫరాకు అంతరాయం

మార్టూరు, ఏప్రిల్ 12: మండలంలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ కోత విధించినట్లు ఏఈ శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్టూరు, రాజుపాలెం, ద్రోణాదుల సబ్‌స్టేషన్ మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.


ఎంజీసీ మార్కెట్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న కూటమి అభ్యర్థి కొండయ్య

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం!

» కూటమి అభ్యర్థి కొండయ్య

చీరాల, ఏప్రిల్ 12: ఆర్యవైశ్యులకు అండగా ఉంటూ అధిక ప్రాధాన్యత ఇస్తామని కూటమి అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక ఎంజీసీ మార్కెట్‌లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులతో కలసి మార్కెట్‌లో ప్రతి షాపునకు తిరుగుతూ తమను గెలిపించాలని అభ్యర్థించారు. చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి అయితేనే అన్ని సమస్యలకు పరిష్కారం దొరికుతుందన్నారు. అందుకనుగుణంగా ప్రతిఒక్కరూ ఆదరించాలని కోరారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అంతకుముందు స్థానిక టీడీపీ కార్యాలయంలో పలు ప్రాంతాలకు చెందినవారు కొండయ్యకు సంఘీభావం తెలిపారు. దివ్యాంగులు తాము పూర్తిస్థాయిలో ఎన్నికలలో పనిచేస్తామని హామీ ఇచ్చారు. వారికి సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని కొండయ్య చెప్పారు. అనంతరం పలు శుభకార్యక్రమాల్లో పాల్గొన్నారు. గవినివారిపాలెం పంచాయతీ ఈగావారిపాలెంలో శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ, జనసే, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాధాన్యతాక్రమంలో సమస్యలను పరిష్కరిస్తాం


వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేష్‌తో కావూరివారిపాలెం తులసీనగర్ యువకులు

చీరాల, ఏప్రిల్ 12: ప్రాధాన్యతాక్రమంలో అన్ని సమస్యలను పరిష్కరిస్తామని వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ మండలంలోని కావూరివారిపాలెం తులసీనగర్‌కు చెందిన యువకులకు చెప్పారు. స్థానిక రామకృష్ణాపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం తులసీనగర్ యువకులు ఎమ్మెల్యే బలరాం, వైసీపీ అభ్యర్థి వెంకటేష్‌ను కలిసి సంఘీభావం తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సామగ్రి అందజేత

ఇంకొల్లు, ఏప్రిల్ 12: ఇంకొల్లు ప్రాథమిక రోగ్య కేంద్రానికి చీమకుర్తిలోని మిడ్‌వెస్ట్ గ్రానైట్స్ ప్రై లిమిటెడ్ అధినేత అంబటి శ్రీనివాస్ రోగులకు ఉపయోగపడే సామగ్రి అందజేశారు. ఈసందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అంజలి మాట్లాడుతూ సామగ్రి బహూకరించడం అభినందనీయమన్నారు. ఈ సామగ్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో సీహెచ్‌వో కోటేశ్వరరావు, సూపర్‌వైజర్లు మౌళి, ప్రభావతి, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

పేద మహిళకు రోటరీ చేయూత

మార్టూరు, ఏప్రిల్ 12: స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ సమీపంలోని కాలనీకి చెందిన రాపూరి ఆదిలక్ష్మి అనే పేద మహిళకు రోటరీ సభ్యులు సాయం చేశారు. శుక్రవారం సాయంత్రం ఆమెకు 25 కిలోలు బియ్యం, 4 కిలోలు కంది పప్పు, ఇనుప మంచం, పండ్లు అందజేశారు.

కార్యక్రమంలో టి.సాంబశివరావు, జాష్టి సాంబశివరావు షేక్ కాజాహుస్సేన్, రహమాన్, మాదాల సాంబశివరావు, కొర్రపాటి కాజారావు, రావి అంకమ్మ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

'పర్చూరు'లో వైసీపీకి భారీ షాక్

» చినగంజాం మండలం నుంచి సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ జడ్పీటీసీలు టీడీపీ తీర్థం
» వెయ్యికి పైగా చేరిక
» ఆహ్వానించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

పర్చూరు, ఏప్రిల్ 12: పర్చూరు నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. చినగంజాం మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, వైసీపీ శ్రేణులు టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పెద్దగంజాం సర్పంచ్ నక్కల కృష్ణ, పెద్దపల్లిపాలెం సర్పంచ్ సైకం మణి, చినగంజాం మాజీ జడ్పీటీసీ కొక్కిలిగడ్డ విష్ణునారాయణ, మాజీ సర్పంచ్‌లు రాజు బంగారుపాలెంకు చెందిన కుక్కల బురకాలయలరెడ్డి, పెద్దగంజాం మాజీ సర్పంచ్ ఆట్ల పెద్ద సిద్దారెడ్డి, చినగంజా మాజీ సర్పంచ్ కుంబా


మార్టూరు: టీడీపీలో చేరిన సూరవరపుపల్లె వైసీపీ నాయకులు

నాగమణి, ఎంపీటీసీ మనపోలు రాంబాబురెడ్డి, సొసైటీ అధ్యక్షుడు ఆసోది వెంకటేశ్వరెడ్డి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

అలాగే, చినగంజాం మండల పరిధిలోని పెద్దగంజాం పెద్దపల్లిపాలెం, రాజుబంగారుపాలెం, మోటుపల్లి, కొత్తపాలెం, రామచంద్రయ్య నగర్ మున్నంవారిపాలెం, చినగంజాం తదితర గ్రామాలకు చెందిన వెయ్యి మంది ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో పార్టీలో చేరారు. ఈసందర్భగా జరి గిన సభలో ఏలూరి మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చినగంజాం మండలాన్ని చరిత్రలో ఎన్నడూలేని విధంగా రూపురేఖలు మార్చామన్నారు. చినగంజాం మండల ప్రజల చిరకాల స్వప్నం ఎన్టీఆర్ వారధి నిర్మించి మళ్ళీ ఓటు అడుగుతానని చేసిన ప్రతిజ్ఞ నిరవేర్చి మళ్ళీ ఎన్నికల్లో ఆబ్రిడ్జిపై నడుచుకుంటూ వచ్చి ఓటు అడిగానని గుర్తుశారు. చినగంజాం మండల ప్రజల దాహార్తిని తీర్చేందుకు 32 ఎకరాల్లో ఆగం ట్యాంకు నిర్మాణం చేపట్టి సురక్షిత మంచినీరు అందించినట్టు తెలిపారు.

రానున్న తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అన్నివర్గాల ప్రజల ఆర్థిక స్వావలంబనకు అద్భుతమైన ప్రణాళికను రచించినట్లు ఏలూరి తెలిపారు. జగన్ అరాచక పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బంది పడ్డారన్నారు.


పెద్దగంజాం సర్పంచ్ నక్కల కృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో పార్టీలోకి చేరిన వైసీపీ నాయకులు

రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించేందుకు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ చినగంజాం మండల అధ్యక్షుడు పొద వీరయ్య, సర్పంచ్ సాంబశివరావు, ఎంపీటీసీ పీత భార్గవి, మాజీ ఎంపీటీసీ రాములు, శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

సూరవరపుపల్లెలో వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక

యద్దనపూడి(మార్టూరు), ఏప్రిల్ 12: యద్దనపూడి మండలం సూరవరపుపల్లె గ్రామంలోని కాపు, యాదవ, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు కోయ సతీష్ ఆధ్వర్యంలో శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును కలిశారు. వారికి పార్టీ కండువాలు మెడలో వేసి సాదరంగా ఆహ్వానించారు.

పార్టీలో చేరిన వారిలో మాజీ వలంటీర్లతో పాటు, ఒంటెల వీరాంజనేయులు, గోపీకృష్ణ, ఒంటెల వేణుబాబు, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, వెంకటసుబ్బయ్య, కంచు గోపి, రాజేష్, తోట గణపతి, మెట్టెల లింగయ్య, మండలపు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో గుదే తారక రామారావు, రావిపాటి సీతయ్య, నల్లపనేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అలాగే, చిమ్మిరిబండకు చెందిన వైసీపీ నాయకులు కూడా చేరారు. వారికి ఏలూరి సాంబశివరావు పార్టీలోకి స్వాగతం పలికారు. పార్టీలో చేరిన వారిలో దర్శి జయబాబు, స్వాతి, ఎస్‌కే సైదావలి, ఎస్‌కే నాగూర్‌బి, ఎస్‌కే నాగూర్ వలి ఉన్నారు.

ఇంకొల్లులో టీడీపీ ప్రచారం

ఇంకొల్లు, ఏప్రిల్ 12: టీడీపీ ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం ఇంకొల్లులోని అంకమ్మ కాలనీలో ప్రారంభించారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, డాక్టర్ బోడాల శ్యాంసుందర్, పాలేరు రామకృష్ణ, బీజేపీ నాయకులు మండవ రామకృష్ణ, కొల్లూరి హరిబాబు, జనసేన నాయకుడు ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పొలాలకు నీరు మళ్లింపు

» ఆర్డీవో ఆగ్రహం » అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ

పర్చూరు, ఏప్రిల్ 12: వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా మంచినీటి చెరువులను నింపుకునేందుకు విడుదల చేసిన సాగర్ జలాలను పంట పొలాలకు మళ్ళిస్తే చర్యలు తప్పవని బాపట్ల జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి గంధం రవీందర్ హెచ్చరించారు. కొమ్మమూరు కాలువ ద్వారా సరఫరా అవుతున్న సాగర్ జలాల పరిస్థితిపై ఆయన శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. మండలంలోని పోతుకట్ల, వీరన్నపాలెం, రమణాయపాలెం, చెరుకూరు గ్రామాలను పరిశీలించారు. రమణాయపాలెం గ్రామంలో నీటికి పంటపొలాలకు మళ్ళించడాన్ని గమనించి సంబంధిత పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు


రమణాయపాలెం వద్ద నీటిని పంట పొలాలకు మళ్ళింపుపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఆర్డీవో రవీందర్

షోకాజ్ నోటీసులు జారీచేశారు. తాగునీటి కోసం విడుదల చేసిన నీటిని పంట పొలాలకు మళ్ళిస్తే ఆట్టివారిపై చర్యలు తీసుకోక తప్పదన్నారు. రైతులు, ప్రజలు సహకరించి వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా పూర్తిస్థాయిలో చెరువులను నింపుకోవాలని ఆర్డీవో సూచించారు. ఆయన వెంట పర్చూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, సిబ్బంది ఉన్నారు.

ఇంటర్ పరీక్షల్లో ప్రతిభచాటిన విద్యార్థులు

మార్టూరు, ఏప్రిల్ 12: ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలలో మార్టూరులోని శ్రీహర్షిణి జూనియర్ కాలేజీ, రాయల్ జూనియర్ కాలేజీ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచారు. శ్రీహర్షిణి కాలేజీకి చెందిన విద్యార్థుల వివ రాలను ప్రిన్సిపాల్ గడ్డం ఆంజనేయులు తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో కె.మేఘన, ఎ.దుర్గా కార్తికేయ 980 మార్కులు సాధించినట్టు తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో ఎంపీసీలో యు.శ్రావణి 462 మార్కులు, బైపీసీలో డి.శివాని 421 మార్కులు, సీఈసీలో కె.హర్షిణి 472 మార్కులు సాధించారని తెలిపారు.

రాయల్ జూనియర్ కాలేజీ కి చెందిన విద్యార్థుల వివరాలను డైరెక్టర్ వీర గంధం శ్రీనివాసరావు తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎన్.వెంకట పవన్‌కుమార్ 980 మార్కులు, బైపీసీలో కె.గాయత్రిదేవి 906 మార్కులు సాధించినట్టు చెప్పారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో ఓ.దిలీప్ 465 మార్కులు, జూనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎం.దేవిశ్రీ 459 మార్కులు, బైపీసీలో బి.సౌమ్యశ్రీ 406 మార్కులు, సీఈసీలో బి.అనూహ్య 484 మార్కులు సాధించినట్టు తెలిపారు.

చీరాల విద్యార్థుల హవా..


ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో శ్రీమేధావి కళాశాల ప్రతినిధులు

చీరాల, ఏప్రిల్ 12 : శ్రీ గౌతమి కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో వై.జయదుర్గ 465 మార్కులు, బైపీసీలో సజ్జా చైతన్యవాణి 427, దేవరపల్లి కమల 425 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో మద్ది రామ్‌చరణ్ 983 మార్కులు, బైపీసీలో గుజ్జినపూడి మేరి 978, బొమ్మినేని వెంకటఅశ్విని 977 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శ్రీగౌతమి విద్యాసంస్థల ఎండీ ఎం.వెంకటేశ్వర్లు(ఎంవీ) అభినందనలు తెలిపారు.

అలాగే, శ్రీమేధావి కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించినట్లు కళాశాల డైరెక్టర్ ఎంవీ దుర్గాకుమార్ తెలిపారు. రెండోసంవత్సరం ఎంపీసీలో జి. మీనప్రసన్న 986, బైపీసీలో ఎల్. కనకదుర్గ 977 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎం.భవ్యశ్రీ 464, ఏ.నవ్య 464, బైపీసీలో ఐఎల్ గ్రీష్మంత్ 428 మార్కులు సాధించినట్టు తెలిపారు.

విజ్ఞానభారతి జూనియర్ కళాశాలకు చెందిన సంగుల అక్షర రెండో సంవత్సరం ఎంపీసీలో 987, బైపీసీలో గోనబోయిన వర్షిణి 981 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎస్.తనుశ్రీ చౌదరి 464, షేక్ రాహత్ 464 మార్కులు సాధించినట్టు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తోట రోశయ్య తెలిపారు.

సత్తాచాటిన అద్దంకి కళాశాలల విద్యార్థులు

అద్దంకిటౌన్, ఏప్రిల్ 12: ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్దంకిలోని ఆయా కళాశాలల విద్యార్థులు ప్రతిభ చూపారు. రాయల్ జూనియర్ కళాశాలకు చెందిన కంచుగంటి నందిని ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 464 మార్కులు, ద్వితీయ సంవత్సంలో నలబోతు పూర్ణచంద్రబాబు 988, వందవాసి పుష్పాంజలి 987 మార్కులు సాధించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ తన్నీరు శ్రీనివాసరావు తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను డైరెక్టర్ మాగంటి రాఘవ, కరస్పాండెంటెంట్ పోలవరపు శ్రీనివాసరావు, తదితరులు అభినందించారు.

అలాగే విశ్వభారతి జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో కొత్తమాసు హేమశ్రీ 985, చీమకుర్తి నవదీప్ సాయి శ్రేష్టి 979, గుర్రపుశాల సాయి అధిత్య 978 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో షేక్ తషనీమ్ 463, రావినూతల దీవెన సరస్వతి 462 మార్కులు సాధించారు. కళాశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించారు.

అద్దంకిలోని శ్రీప్రకాశం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 101 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 41 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 94 మందికిగాను 51 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రాజేశ్వరమ్మ తెలిపారు. శింగరకొండ వద్ద గల గురుకుల జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 69 మంది కిగాను 65 మంది విద్యార్థులు విజయం సాధించినట్లు ప్రిన్సిపాల్ దుర్గగాయత్రి తెలిపారు.

కేజీబీవీలో 71 శాతం ఉత్తీర్ణత

చినగంజాం, ఏప్రిల్ 12: స్థానిక కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో 71 శాతం ఉత్తీర్ణీత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎం.సుమాంజలి తెలిపారు. మొదటి సంవత్సరంలో 36 మంది బాలికలకు గాను 13 మంది, రెండవ సంవత్సరంలో 31 మందికిగాను 22 మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

శ్రీగౌతమి విద్యార్థుల ఉత్తమ ఫలితాలు

ఇంకొల్లు, ఏప్రిల్ 12: ఇంకొల్లు శ్రీగౌతమి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో కె.సాహితీ 462, కె.జయలక్ష్మి 458, ఎస్‌కే రిజ్వానా 457 మార్కులు సాధించినట్లు కళాశాల డైరెక్టర్ కాట్రగడ్డ శ్రీనివాసరావు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో మీరాకుమారి 981, లోకరమ్య 973, ఇఫ్రత్ 969 మార్కులు సాధించినట్టు తెలిపారు. అలాగే, ఇంకొల్లు ఆదర్శజూనియర్ కాలేజి విద్యార్థులు మొదటి సంవత్సరంలో 16 మంది 400కు పైగా మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో నలుగురు విద్యార్థులు 900పైగా మార్కులు సాధించినట్లు కళాశాల డైరెక్టర్ తోటకూర విజయభాస్కర్ తెలిపారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY 5
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వార్తలు
శనివారం 13 ఏప్రిల్ 2024



ఇంటర్మీడియెట్ పరీక్షల్లో మన అమ్మాయిలు సత్తాచాటారు. శుక్రవారం విడుదలైన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. గతేడాది జూనియర్, సీనియర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో జిల్లాకు నాల్గవస్థానం రాగా, ఈ ఏడాది జూనియర్ విభాగంలో 8వ స్థానం, సీనియర్లు ఆరవ స్థానంలో జిల్లాను నిలబెట్టారు. అయితే గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం రెండు నుంచి మూడు శాతం పెరిగింది.

అమ్మాయిలదే హవా!

- ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఫలితాలు విడుదల
- రెండు విభాగాల్లోనూ బాలికలదే పైచేయి!
- రాష్ట్రస్థాయిలో జూనియర్లకు 8, సీనియర్లకు 6వ స్థానం



ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన నారాయణ విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు, తదితరులు

నెల్లూరు (విద్య), ఏప్రిల్ 12 : ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలు ఈ ఏడాది రెండూ ఒకేసారి విడుదల చేశారు. జిల్లాలో ప్రథమ సంవత్సరం బాలుర జనరల్ విభాగంలో 12,830 మందికి 8,636 మంది (67శాతం), బాలికల జనరల్ విభాగంలో 11,790 మందికి 8,464 మంది (72 శాతం) ఉత్తీర్ణత శాతం సాధించారు. మొత్తం 24,620 మందికి 17,100 మంది ఉత్తీర్ణత (69 శాతం) సాధించడంతో రాష్ట్రస్థాయిలో జిల్లా 8వ స్థానంలో నిలిచింది. ఇక ఒకేషనల్ విభాగంలో బాలరలో 414 మందికి 216 మంది (52 శాతం), బాలికలలో 595 మందికి 431 మంది (72 శాతం) ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 1009 మందికి 647 మంది (64 శాతం) పాస్ అయ్యారు. అలాగే ద్వితీయ సంవత్సరం బాలుర జనరల్ విభాగంలో 10,820 మందికి 8,495 మంది (79 శాతం), బాలికలలో 10,473 మందికి 8,797 మంది (84 శాతం) ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 21,293 మందికిగాను 17,292 మంది (81 శాతం) ఉత్తీర్ణత సాధించి, రాష్ట్రస్థాయిలో 6వ స్థానం పొందారు. ఒకేషనల్ బాలుర విభాగంలో 495 మందికి 287 మంది, బాలికలలో 579 మందికి 482 మంది ఉత్తీర్ణత పొందారు. మొత్తం 1074 మందికిగాను 769 మంది (72 శాతం) ఉత్తీర్ణత సొంతం చేసుకున్నారు.

మే 24 నుంచి సప్లిమెంటరీ

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ, బెటర్మెంట్ పరీక్షలను మే 24 నుంచి జూన్ 1వతేదీ వరకు రోజుకు రెండు సెషన్లలో నిర్వహిస్తున్నట్లు ఆర్ఐఓ ఆదూరు శ్రీనివాసులు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. అలాగే ప్రాక్టికల్ పరీక్షలను మే 1 నుంచి 4వతేదీ వరకు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రీవెరిఫికేషన్, రీకౌంటింట్ ఫీజులను సంబంధిత కళాశాలల్లో ఈ నెల 18 నుంచి 24వ తేదీ వరకు చెల్లించాలని, రీ కౌంటింగ్‌కు ప్రతి పేపర్‌కు రూ.260, రీవెరిఫికేషన్‌కు ప్రతి పేపర్‌కు రూ.1300 చొప్పున ఆన్‌లైన్‌లో 24వ తేదీలోపు చెల్లించాలని తెలిపారు. ఫెయిల్ అయిన, ఆశించిన మార్కులు పొందలేకపోయిన విద్యార్థులు ఎలాంటి నిరాశ, నిస్పృహలకు లోను కావద్దని, ఇంటర్‌బోర్డు అండగా ఉంటుందని, తల్లిదండ్రులు కూడా వారిలో మనోధైర్యం నింపాలని కోరారు.

ప్రథమ సంవత్సరం ఫలితాలు

సంవత్సరం	విద్యార్థులు	ఉత్తీర్ణులు	ఉత్తీర్ణత శాతం	రాష్ట్రస్థాయిలో...
2019-20	30,164	18,783	62.26	5
2020-21	వందశాతం	(కరోనాపాస్)		
2021-22	25,374	14,791	58	4
2022-23	25,535	17,042	67	4
2023-24	24,620	17,100	69	8

ద్వితీయ సంవత్సరం ఫలితాలు..

సంవత్సరం	విద్యార్థులు	ఉత్తీర్ణులు	ఉత్తీర్ణత శాతం	రాష్ట్రస్థాయిలో..
2019-20	24,901	17,074	68.56	3
2020-21	వంద శాతం	(కరోనా	పాస్)	
2021-22	25,576	17,190	67	3
2022-23	22789	17,438	77	4
2023-24	21,293	17,292	81	6

వలస ఓటర్లకు ఎర!

- పోలింగ్‌కు రప్పించేందుకు ప్రయత్నం
- వైసీపీ నేతల ముందస్తు ప్రణాళిక

వలేటివారిపాలెం, ఏప్రిల్ 12 : ఇంకా నామినేషన్ల పర్వం ఆరంభమే కాలేదు. పోలింగ్‌కు ఇంకా 30 రోజుల గడువు ఉంది. అయినా వైసీపీ నాయకులు వలస ఓటర్లపై కన్నేశారు. బతుకుదెరువు కోసం వెళ్లిన వారే ఈ ఎన్నికలలో తమ భవితవ్యాన్ని మారుస్తారని బరిలోకి దిగిన అభ్యర్థులు భావిస్తున్నారు. దీంతో వారిని ప్రసన్నం చేసుకునేందుకు బంధువులను ఆశ్రయిస్తున్నారు. దూరప్రాంతాలలో ఉంటున్న వలస పక్షులను గుర్తించి చార్జీలకయ్యే ఖర్చును ముందే అందజేసేందుకు ప్రయత్నిస్తున్నారు. మే 13న జరిగే పోలింగ్‌కు స్వగ్రామాలకు రావాలని, రాను పోనూ టికెట్లు, భోజన వసతులు కల్పిస్తామని హామీ ఇస్తున్నారు. కాగా, వలేటివారిపాలెం మండలంలోని 46 పోలింగ్‌బూత్‌లలో 33,118 ఓట్లు ఉన్నాయి. వీటిలో సుమారు 3 వేలకు పైగానే వలస ఓట్లు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ ఓటర్లను ఎలాగైనా తమ వైపు తిప్పుకునేందుకు ఇప్పటినుంచే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. బెంగుళూరు, హైద రాబాద్, చెన్నై, విజయవాడ తదితర నగరాలలో ఉంటున్న వారికి అవసరమైతే ప్రత్యేకంగా బస్సులు, వాహనాలు సమకూరుస్తామని చెబుతున్నారు. ఈ బాధ్యత ఆయా గ్రామస్థాయి నాయకులకు అప్పగిస్తున్నారు.

ఇంటర్ ఫలితాల్లో 'రత్నం' ఘనత

- జూనియర్ విభాగంలో రాష్ట్రస్థాయిలో ప్రథమం



విద్యార్థులను అభినందిస్తున్న సిబ్బంది



అగ్రస్థానంలో నిలిచిన విద్యార్థిని జాహ్నవి

నెల్లూరు (విద్య), ఏప్రిల్ 12 : ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో డాక్టర్ కిషోర్స్ రత్నం జూనియర్ కళాశాల విద్యార్థులు అగ్రస్థానంలో నిలిచారని ఆ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ రామ్మూర్తినాయుడు తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కళాశాల స్థాపించిన ప్రథమ సంవత్సరంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో పాటు బైపీసీలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలవడం గర్వకారణంగా ఉందన్నారు. బైపీసీ విభాగంలో సీహెచ్.జాహ్నవి 440 మార్కులకు 436 సాధించినట్లు చెప్పారు. ఎంపీసీ విభాగంలో జి.మునిసాయి రేవంత్ 470 మార్కులకు 463 సాధించారన్నారు. అలాగే ఎంపీసీ విభాగంలో 450 మార్కులకుపైగా 17 మంది, బైపీసీ విభాగంలో 415 మార్కులకుపైగా 9 మంది విద్యార్థులు రాణించడం గర్వకారణంగా ఉందన్నారు. సమగ్ర బోధన, విద్యావిధానాలు, వినూత్న కార్యాచరణతో పాటు అధ్యాపకులు, తల్లిదండ్రుల సమష్టి కృషితోనే ఈ విజయాన్ని సాధించామన్నారు. ఇదే స్ఫూర్తితో మున్ముందు మరిన్ని విజయాలు సాధిస్తామన్నారు. అనంతరం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మనోజ్‌కుమార్, అకడమిక్ అడ్వైజర్ నరసయ్య నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు

కలువాయి, ఏప్రిల్ 12: స్థానిక శివసాయి జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థి కె.కవిత 975 మార్కులు సాధించి కలువాయి, చేజర్ల, పొదలకూరు, రాపూరు, అనంతసాగరం మండలాల పరిధిలో మొదటి స్థానంలో నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జీ.నరేంద్రకుమార్ తెలిపారు. అదే విధంగా మొదటి సంవత్సర ఫలితాలో పి.గ్రీష్మ 470మార్కులకు 430 మార్కులు సాధించినట్లు వివరించారు. అలాగే కలువాయి జడ్పీ హైస్కూల్ ప్లస్‌లో ఈ ఏడాది సీనియర్ ఇంటర్ విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ అబ్బాస్‌అలీ తెలిపారు. మల్లిశెట్టి కీర్తన 922 మార్కులు సాధించినట్లు వివరించారు. కీర్తనను అధ్యాపకులు అభినందించారు.

సంగం: స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో సీనియర్ ఇంటర్ ఫలితాల్లో 96శాతం ఉత్తీర్ణత సాధించారు. సీనియరల్ ఇంటర్ ఎంపీసీ, బైపీసీలో 82మందిలో 79మంది ఉత్తీర్ణత సాధించారు. బైపీసీలో తనూజ అనే విద్యార్థినీ 974మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. అదేవిధంగా ఎంపీసీ గ్రూపులో ఆర్యన అనే విద్యార్థిని 909మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా, జూనియర్ ఇంటర్‌లో 75మంది విద్యార్థినులకు 68 మంది ఉత్తీర్ణతతో 91శాతం ఉత్తీర్ణత సాధించారు. జూనియర్ ఇంటర్ బైపీసీలో స్పందన అనే విద్యార్థిని 426 మార్కులతో ప్రథమస్థానంలో నిలవగా ఎంపీసీలో ఎం తనూజ 406 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ చంద్రకళ తెలిపారు.

సీతారామపురం: శుక్రవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో సీతారామపురం మోడల్ స్కూల్ విద్యార్థులు మండలస్థాయిలో ప్రతిభ కనపరిచారని ప్రిన్స్‌పల్ ఎస్.ఎం.రహమాన్ తెలిపారు. సీనియర్ ఇంటర్మీడియట్‌లో 23మందిలో 18 మంది, జూనియర్ ఇంటర్‌లో 40 మందికి గాను 20 మంది ఉత్తీర్ణత సాధించారు. సీనీయర్ బైపీసీ విభాగంలో కలివెల దివ్యిత 974 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానం, సినీయర్ ఎంపీసీ విభాగంలో 946 మార్కులతో సింగల జస్వంత్ నిలిచారని తెలిపారు. జూనియర్ బైపీసీలో 411 మార్కులతో ఒడ్డిపల్లి నిరోష మండల స్థాయిలో ప్రథమ స్థానం, జూనియర్ ఎంపీసీలో నేలటూరి ఎలిజిబెత్ 370 మార్కులు, జూనియర్ సీఈసీ నందు నాలి నాగశాలిని 372 మార్కులు సాధించారు. మండల స్థాయిలో ఆదర్శపాఠశాలను అగ్రగామిగా నిలిపేందుకు కారకులైన పాఠశాల సిబ్బందికి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ఉదయగిరి రూరల్: స్థానిక అల్తూరి రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షా ఫలితాల్లో 79.5 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ కిరణ్ తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 139మంది విద్యార్థులు పరీక్ష రాయగా 91, ద్వితీయ సంవత్సరంలో 107 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 105 మంది ఉత్తీర్ణులయ్యారని చెప్పారు.

వింజమూరు: ఇంటర్మీడియట్ ఫలితాల్లో స్థానిక వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు సీనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూపులో మండల ప్రథమ స్థానంలో నిలిచారు. 1000మార్కుల్లో బీ.యువరాజ్ 886 మార్కులు సాధించినట్లు చెప్పారు. జూనియర్ ఇంటర్ ఫలితాల్లో నేతాజీ వికాస్ కళాశాల విద్యార్థి జశ్వంత్ 470 మార్కులకు 460 మార్కులు సాధించాడు. అలాగే జూనియర్ బైపీసీ విభాగంలో మండల ప్రథమస్థానాన్ని షేక్ మహమ్మద్ ఆసిఫ్ 440 మార్కులకు 431 మార్కులు సాధించాడు. ఈ ఫలితాలపై కళాశాల యాజమాన్యం మద్దూరి గోపాల్‌రెడ్డి, నేతాజీ రత్నంలు హర్షం చేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ, డీఎస్పీ

ఏఎస్ పేట, ఏప్రిల్ 12: ఏఎస్ పేటలోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ఆత్మకూరు ఆర్డీఓ మధులత, డీఎస్పీ కోటారెడ్డిలు పరిశీలించారు. త్వరలో జరగనున్న ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. కోడ్ నిబంధనలు అనుసరించి పరిశీలన చేశామని, ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కు వియోగించుకోనేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంగం సీఐ రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

సంగం, ఏప్రిల్ 12: సంగమేశ్వరాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఇరిగేషన్ కార్యాలయంలో ఇరిగేషన్ ఏఈ బీవీ కృష్ణ, లక్ష్మీప్రసన్న దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఇరిగేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ సిబ్బంది షేక్ గౌస్‌భాషా, ఖాదర్‌భాషా, మోద్దీన్, శీనయ్య, ప్రదీప్ పాల్గొన్నారు.

చెక్‌పోస్టులో రూ. 1.48 లక్షల పట్టివేత

సంగం, ఏప్రిల్ 12: సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టులో శుక్రవారం రూ.1.48 లక్షలు పట్టుబడ్డాయి. వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎలాంటి పత్రాలు లేకుండా నెల్లూరు నుంచి పొదలకూరు మండలం విరువూరు వైపు వెళ్తున్న కారులో రూ.1.48 లక్షల నగదు ఉన్నట్లు తెలిపారు. బాధితుడు అందుకు సంబంధించిన ఆధారాలు చూపించకపోవడంతో సీజ్ చేసినట్లు ఎస్‌ఐ నాగార్జునరెడ్డి చెప్పారు.

టీడీపీ ఇంటింటా ప్రచారం

వింజమూరు, ఏప్రిల్ 12: నందిగుంటలో టీడీపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి పార్టీ ప్రవే శపెట్టే సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిం చారు. అలాగే ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్, నెల్లూరు ఎంపీ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గొంగటి రఘునాథ్‌రెడ్డి, నాయ కులు గురజాల వెంకటరమణయ్య, చల్లా వెంకటేశ్వర్లు, వెంగయ్య, మాల్యాద్రి, కొండపల్లి వెంకటేశ్వర్లు, జయంత్‌రెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో..

ఉదయగిరి రూరల్: ఈ ఎన్నికల్లో నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం వైసీపీ నాయకులు వెంకట్రావుపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గానుగపెంట ఓబులరెడ్డి, నాయకులు శ్రీనివాసులరెడ్డి, వెంకటమ్మ, చినబాలిరెడ్డి, రమణయ్య పాల్గొన్నారు.

అక్రమ మోటార్లు బిగిస్తే చర్యలు

ఉదయగిరి, ఏప్రిల్ 12: పట్టణంలో కొళాయిలకు అక్రమ మోటార్లు బిగిస్తే చర్యలు తప్పవని ఈవోపీఆర్డీ మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి కరీముల్లాలు శుక్రవారం తెలిపారు. అక్రమ మోటార్లను గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. అలాగే స్థానిక మంగళికట్ట, ఎస్టీ కాలనీల్లో ఏర్పడిన తాగునీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని కాంట్రాక్టర్ ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టామన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు



నీటి సమస్యపై అధికారులతో చర్చిస్తున్న ఈఈ తిరుమలకుమార్

ఉదయగిరి రూరల్, ఏప్రిల్ 12: మేజర్ పంచాయతీ అయిన ఉదయగిరిలో మంగళగిరి, ఎస్టీ కాలనీల్లో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకొంటు న్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ తిరుమలకుమార్, డీఈ లక్ష్మణ్ నాయక్‌లు తెలిపారు. శుక్రవారం ఆయా కాలనీలను అధికారులతో వారు పరిశీలించారు. పంచాయతీ ద్వారా నీటి సరఫరా చేసే పైపులైన్ బ్లాక్ కావడంతో తాగునీటి సమస్య వచ్చిందన్నారు. రెండు రోజుల్లో పైపులైన్‌లకు మరమ్మతులు చేపట్టి నీటి సరఫరా చేసేలా చర్యలు తీసుకొంటామన్నారు. అప్పటివరకు ప్రజలకు ఇబ్బందుల్లేకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని పంచాయతీ అధికారులకు సూచించామన్నారు. కార్యక్రమంలో ఈవో పీఆర్డీ మల్లికార్జున, ఏఈలు రవీంద్రనాథ్, హరిత, పంచాయతీ కార్యదర్శి కరీముల్లా పాల్గొన్నారు.

దక్షిణ కాలువపై వంతెన నిర్మాణానికి కృషి

● వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కురుగొండ్ల

కలువాయి, ఏప్రిల్ 12: మాదన్నగారిపల్లె ఎస్టీ కాలనీ సమీపంలోని సోమశిల దక్షిణ కాలువపై వంతెన నిర్మాణానికి కృషి చేస్తానని గ్రామస్థులకు వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ హామీ ఇచ్చారు. శుక్రవారం ఆయన టీడీపీ అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మీ సాయి ప్రియ తరుపున మాదన్నగారిపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు దక్షిణ కాలువ అవతల ఉన్న పొలాలకు వెళ్లేందుకు వంతెన నిర్మాణం చేపట్టాలని కోరారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తప్పకుండా చేయిస్తానని ఆయన వారికి చెప్పారు. ప్రతిఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి తమ కుమారైను గెలిపించాలని కోరారు. టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను కురుగొండ్ల వివరించారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే రూ.4వేలు పింఛను ఇళ్లకు పంపిస్తామని తెలిపారు. గతంలో టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప వైసీపీ ప్రభుత్వంలో గ్రామాల్లో చేసిన పనులు ఒకటి కూడా కనిపించడం లేదన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు నాయడును సీఎం చేసుకోవాలని అన్నారు. ఇంటింటికి తిరిగి సైకిల్ గుర్తుకు ఓటు వేయాని అభ్యర్థించారు. మాదన్నగారిపల్లెలో కురుగొండ్లకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు జీ.వెంకటేశ్వర్లు నాయుడు పలు గ్రామాల టీడీపీ నాయకులు, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

మండలస్థాయి కార్యకర్తల ఆత్మీయ సమావేశం



కార్యకర్తలతో మాట్లాడుతున్న నాయకులు

సీతారామపురం, ఏప్రిల్ 12: పోకలవారిపల్లిలో శుక్రవారం మండలస్థాయి టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. సీనియర్ నాయకులు చింతల శ్రీనివాసులు, మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు ఆధ్వర్యంలో కాకర్ల సునీల్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాకర్ల సునీల్ మాట్లాడారు. మండలంలోని ప్రతి కార్యకర్త ఈ ఎన్నికలను బాధ్యతగా తీసుకొని గడపగడపకు మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించాలన్నారు. మండలస్థాయి నాయకులు గ్రామస్థాయిలో ఉన్న నాయకులు, పార్టీ కార్యకర్తలని కలుపుకొని ఎలాంటి అభిప్రాయభేదాలు లేకుండా పార్టీ కోసం కష్టపడి పని చేయాలన్నారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తని కాకర్ల సురేష్ గుర్తుపె ట్టుకుంటారని వాళ్లకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో నియో జకవర్గంలోని మండల టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్‌ను అధిక మెజార్టీతో గెలి పించాలని కోరారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు చింతల శ్రీను మాట్లాడారు. మండ లంలో గతంలో కంటే ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం పట్ల కాకర్ల సురేష్ నాయకత్వం పట్ల నమ్మకం పెరిగిందని, గతంలో శాసనసభ్యులుగా పని చేసిన వారి కంటే మెరుగ్గా పనిచేసి నియోజ కవర్గాన్ని, అదే విధంగా మెట్ట ప్రాంతమైన మండలాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే కాకర్ల సురేష్‌ను కార్య కర్త లందరరూ సమిష్టిగా పనిచేసి అధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో వెంగ శెశెట్టి వెంకటయ్య, సీతారామపురం సర్పంచ్ భాగ్యకుమారి, ఎంపీ టీసీ మ్మిశెట్టి వెంకట సుబ్బమ్మ, జనసేన ఉదయగిరి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి భోగినేని కాశిరావు, జిల్లా ఎస్సీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి జాషువా, చెన్నకేశవులు, అబ్రహం, జన సేన మం డల కన్వీనర్ పాలిశెట్టి శ్రీను, మనోజ్ బాబు, ఇబ్రాయిల్, మండల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్ పాల్గొనారు.

వైసీపీ నుంచి టీడీపీలో భారీగా చేరికలు

సంగం, ఏప్రిల్ 12: మండలంలోని పలు గ్రామాల నుంచి నాయకులు, యువకులు శుక్రవారం భారీగా టీడీపీలో చేరారు. జండాదిబ్బ ముస్లిం కాలనీకి చెందిన షేక్ చాన్‌బాషా, ఎస్టీ బాబు, షేక్ మౌలాలి, నెల్లూరు కోటేశ్వరరావు, మర్రిపాటి రాగయ్య, కత్తులు వెంకటయ్య, నెల్లూరు కళ్యాణ్, నెల్లూరు తిరుమలేష్, చక్రం రాజశేఖర్, షేక్ రంతుల్లా, షేక్ హనీఫ్, షేక్ కరీముల్లా ఉన్నారు. ఎస్టీ కాలనీకి చెందిన మల్లిక శీనయ్య, ఏలూరు మస్తానయ్య, ఏలూరు మణి, దువ్వూరు కాలనీకి చెందిన అత్తిపాటి మరళి, నెల్లూరు హనుమంతు, తాండ్ర మురళి, నెల్లూరు రాంబాబు, హరిజనవాడకు చెందిన కాలేటి ధనంజయ్య కారుటి హేమకృష్ణ, నాయీ బ్రాహ్మణ కాలనీకి చెందిన వరికుంట్ల నారాయణ, అరవపాళెంకు చెందిన కరకంబాకు హజరత్, నెల్లూరు తిరుమల తదితరులు వైసీపీని వీడి టీడీపీ పార్టీలో చేరారు. వీరికి ఆనం రామనారాయణరెడ్డి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, మాజీ జిల్లా కార్యదర్శి బాణా శ్రీనివాసులురెడ్డి, వెంగారెడ్డిపాళెం సర్పంచు ఆనం ప్రసాద్‌రెడ్డి, రామచంద్రయ్య పాల్గొన్నారు.

బందోబస్తు నిర్వహణపై సమీక్ష



సీఐ, ఎస్‌ఐలతో సమీక్షిస్తున్న ఆర్వో

ఉదయగిరి రూరల్, ఏప్రిల్ 12: సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా శుక్రవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజారమేష్ ప్రేమ్‌కుమార్ కలిగిరి సీఐ ఫిరోజ్, ఉదయగిరి ఎస్‌ఐ ఇంద్రసేనారెడ్డిలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థులు నామినేషన్లు వేసే సమయంలో బందోబస్తు, బ్యారికేడ్స్ ఏర్పాట్లపై చ ర్చించారు. అలాగే ఈవీఎంల స్ట్రాంగ్‌రూమ్ వద్ద నిర్వహించాల్సిన బందోబస్తుపై తగు సూ చనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో నెహ్రూబాబు పాల్గొన్నారు.

ఉదయగిరి రూరల్: స్థానిక మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో శనివారం సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా పీవో, ఏపీవోలకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాజారమేష్ ప్రేమ్‌కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిక్షణకు అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, గైర్హాజరైతే చర్యలు తప్పవని హెచ్చరించారు.



మరుగుదొడ్లను పరిశీలిస్తున్న ఎంఈవో మస్తాన్‌వలి

ఉదయగిరి రూరల్: ఎన్నికల దృష్ట్యా పోలింగ్ జరిగే ప్రతి పాఠశాల గదిలో మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకోవాలని ఎంఈవో-1 షేక్ మస్తాన్‌వలి సూచించారు. శుక్రవారం గంగిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రంలో విద్యుత్, తాగునీరు సౌకర్యంతో పాటు తలుపులు, కిటికీలకు ఏ విధమైన మరమ్మతులు ఉన్నా తక్షణమే చేపట్టాలన్నారు. వేసవి దృష్ట్యా పాఠశాలలో ప్రతిరోజూ మూడుసార్లు తప్పనిసరిగా వాటర్‌బెల్ కొట్టాలన్నారు. అనంతరం నాడు-నేడు పథకం కింద జరుగుతున్న మరుగుదొడ్లు, ఇతరత్రా పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వాలంటీనాజ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కావలి

కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

15 వరకే ఓటు హక్కు నమోదుకు అవకాశం

వలేటివారిపాలెం : ఓటు హక్కు లేనివారు ఈ నెల 15వ తేదీలోగా ఓటు నమోదు చేసుకొనే అవకాశం ఉంది. ఈ నెల 25న తుది జాబితా ఎన్నికల సంఘం ప్రకటిస్తుంది. మండలంలో ఫిబ్రవరి 8 నాటికి 33,118 మంది ఓటర్లు ఉన్నారు. కొత్తగా ఎన్ని ఓట్లు పెరగనున్నాయో తుది జాబితాలో తేలనుంది.

వైసీపీ అభ్యర్థులకు ఓటు అడిగే నైతిక హక్కు లేదు

● టీడీపీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు



మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, ఏప్రిల్ 12: కందుకూరు నియోజకవర్గ ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు విజయసాయిరెడ్డి, బుర్రా మధుసూదన్‌యాదవ్‌లకు లేదని టీడీపీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. రామాయపట్నం పోర్టు కార్యకలాపాలు, ఆప్రాంత సంపదను దోచుకోవటం కోసం కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో చేర్పించి ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేసిన విజయసాయిరెడ్డి ఏ మొహం పెట్టుకుని వచ్చి నియోజకవర్గంలో ఓటు అడుగుతున్నాడని ప్రశ్నించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ విజయసాయిరెడ్డి రామాయపట్నం పోర్టు, ఇండోసోల్ కంపెనీల ద్వారా ఆ చుట్టుపక్కల సంపదను దోచుకోవడంతో పాటు, రైతుల భూములను బలవంతంగా లాక్కునేందుకే కందుకూరును నెల్లూరు జిల్లాలో పట్టుబట్టి చేర్పించాడన్నారు. అలాంటి వ్యక్తి మళ్లీ ఈ ప్రాంతానికి వచ్చి ప్రజలను ఓటు అడగటం సిగ్గుచేటన్నారు. రామాయపట్నం పోర్టు పనుల భూమిపూజ కోసం వచ్చిన ముఖ్యమంత్రి జగన్ ఇక్కడి ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత కూడా విజయసాయిరెడ్డి, బుర్రా మధుసూదన్ యాదవ్‌లపై ఉందన్నారు. గత ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని నాన్ లోకల్ అని ప్రచారం చేసి నెగ్గిన వైసీపీ నేతలు ఇప్పుడు ప్రజలకు ఏమి చెబుతారని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే దివి శివరాం వ్యక్తిగత కారణాలతోనే కార్యక్రమాలలో పాల్గొనటం లేదు తప్ప తనతో ఎలాంటి సమస్యలు లేవని ఒక ప్రశ్నకు సమాధానంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు దామా మల్లేశ్వరరావు, నార్నె రోశయ్య, మాదాల లక్ష్మీనరసింహం, జనిగర్ల నాగరాజు, సలాం, ముచ్చు శ్రీను, ఎస్ వెంకటకృష్ణ పాల్గొన్నారు.

మార్పు కోసమే పోటీ : పసుపులేటి



మాట్లాడుతున్న పసుపులేటి సుగుణమ్మ

కావలిటౌన్, ఏప్రిల్ 12: రాజకీయాల పట్ల ప్రజల ఆలోచన విధానంలో మార్పు కోసమే తాను కావలిలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయనున్నానని పసుపులేటి సుధాకర్ పేర్కొన్నారు. శుక్రవారం జేబీ కళాశాలలో మార్నింగ్ వాక్‌లో ఆయన వాకర్స్‌తో ముమేకమయ్యారు. రాజకీయాలకు, పార్టీలకు, గెలుపోటములకు అతీతంగా సుధాకర్ ట్రస్ట్ ద్వారా కోట్లాది రూపాయల సొంత నిధులతో చేస్తున్న అభివృద్ధి సమాజంలో మార్పు కోసం దోహదపడుతుందని వాకర్స్ అభినందించారు. సుధాకర్ మాట్లాడుతూ రాజకీయాలు వ్యాపారంగా మారాయని, 100 కోట్లు ఖర్చుపెట్టి 500 కోట్లు దోచుకుంటున్నారన్నారు. ప్రజలకు అన్ని తెలిసి మౌనంగా ఉండడం ప్రమాదమని, వారిని చైతన్యవంతులుగా చేసి వారిలో మార్పు తెచ్చేందుకు తనవంతు కృషి చేస్తున్నానన్నారు. ఎన్నికలంటే మద్యం, చిల్లర డబ్బులతో బడానేతలు ప్రజలను బానిసలుగా మార్చి పబ్బం గడుపుకుంటున్నారన్నారు.

● **ఎదుర్కొనే దమ్ములేకే ఆరోపణలు : సుగుణమ్మ**

తన భర్త పసుపులేటి సుధాకర్ చివరి వరకు పోటీలో ఉండరని చేస్తున్న ప్రచారం భూటకమని, కేవలం తమకు ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఓర్వలేక ఎదుర్కొనే దమ్ములేకే నిరాధార ఆరోపణలు చేస్తున్నారని పసుపులేటి సుగుణమ్మ పేర్కొన్నారు. 4వారులో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించి పసుపులేటి విడుదల చేసిన మేనిఫెస్టో ప్రతులను పంపిణీ చేశారు. తాము పదవుల కోసం పోటీ చేయడంలేదని, ప్రజల ఆకాంక్ష మేరకే పోటీ చేస్తున్నామని ప్రజా స్పందన చూస్తుంటే గెలిచి తీరుతామన్న ధీమా కలుగుతుందన్నారు. సీనియర్ కాపు నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జూపూడి వ్యాఖ్యలు అర్థరహితం

లింగసముద్రం, ఏప్రిల్ 12 : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ నేత జూపూడి ప్రభాకర్ రావు వ్యాఖ్యలు అర్థ రహితమని టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. చంద్రబాబు ఈ వయస్సులో కూడా రాష్ట్ర ప్రజానికం కోసం ఎంతో శ్రమిస్తున్నారని, అలాంటిది ఆయన వయస్సు గురించి మాట్లాడే అర్హత జూపూడికి లేదని నెల్లూరు పార్లమెంటు ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి అంగుళూరి చినకొండయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాళ్లూరి మునలయ్య, ప్రధాన కార్యదర్శి పూరిమిట్ల మాల్యాద్రి, లింగసముద్రం గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్‌లు ఖండించారు. 2014లో టీడీపీలో చేరిన నీకు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవి కట్టబెడితే ఎంత అవినీతికి పాల్పడ్డావో ఈ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని పేర్కొన్నారు. ఇలాంటి చౌకబారు విమర్శలు మానుకోవాలని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అల్లూరు, ఏప్రిల్ 12 : మండలంలోని అల్లూరు పట్టణం, నార్తుమోపూరు, బీరంగుంట, నార్తుఆములూరు, బత్రకాగొల్లు, గ్రద్దగుంట గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ మస్తాన్ షరీఫ్ తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఆయన తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉలవపాడు : మండలంలోని 6 సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఏఈ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ల మెయింటైన్స్ కొరకు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, మండల ప్రజలు గమనించి విద్యుత్‌శాఖ అధికారులకు సహకరించాలని కోరారు.

ఇంటర్ ఫలితాల్లో కావలి విద్యార్థుల ప్రతిభ







శ్రీ శ్రీనివాస కళాశాల విద్యార్థులను, శ్రీచైతన్య కళాశాల విద్యార్థులను, శ్రీ వశిష్ట కళాశాల విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యాలు

కావలిటౌన్, ఏప్రిల్ 12: ఇంటర్ ఫలితాలలో కావలిలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలకు చెందిన సీనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎస్‌కే అఫ్తాబ్ అహ్మద్ 988 మార్కులు సాధించి టౌన్ టాపర్‌గా నిలిచాడు. పూర్ణసన్ని సాయి 981 మార్కులు సాధించారు. బైపీసీలో ఎస్‌కే సకియా కౌసర్ 966, నాగసాయి 953, సీఈసీలో ఎండీ అర్షియా 867 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో జస్వంత్ 464, బైపీసీలో బాలాజీ 431, సీఈసీలో పూజిత 459 మార్కులు సాధించారు. ప్రిన్సిపాల్ లుకోదర్, యాజమాన్యం విద్యార్థులను అభినందించారు.

● శ్రీశ్రీనివాస కళాశాల విద్యార్థులు ఫస్ట్ ఇయర్ సీఈసీలో భావన 478 మార్కులతో టౌన్‌ఫస్ట్‌గా నిలిచారు. ఎంపీసీలో పీ స్నేహ, బీ లోకేష్‌లకు 464 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ సీఈసీలో మక్కే అనూజ 895 మార్కులతో టౌన్‌ఫస్ట్‌గా నలిచింది. ఎంపీసీలో పెరుగు సౌమ్య 985, వీ సమిత 984 మార్కులు సాధించారు. కరస్పాండెంట్ బట్టేపాటి అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ మాలకొండారెడ్డి, డైరెక్టర్లు రమణారెడ్డి ఎం మాలకొండయ్య, శ్రీనివాసులు రెడ్డి, కె కోటేశ్వరరావులు అభినందించారు.

● శ్రీవశిష్ట కళాశాల జూనియర్ ఇంటర్‌లో ఎంపీసీలో సంజనా 465, చందుప్రియ 464, బైపీసీలో అక్షితవర్ష 433, సీఈసీలో సాయిమృధుల 465, సీనియర్ ఇంటర్ ఎంపీసీలో హర్షిత్‌కుమార్ 987, మహితాశ్రీ 986, బైపీసీలో తేజశ్విని 971, సీఈసీలో లక్ష్మి 845 మార్కులు సాధించారు. కరస్పాండెంట్ సురేంద్ర రెడ్డి, ప్రిన్సిపాల్ అల్తాఫ్ విద్యార్థులను అభినందించారు.

పెదపవని గురుకులంలో 100 శాతం ఉత్తీర్ణత



కీర్తి (974)

లింగసముద్రం : మండలంలోని పెదపవనిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 74 మంది పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. వారిలో 64 మంది ఏ గ్రేడ్, 9 మంది బీ గ్రేడ్, ఒక్కరు సీ గ్రేడ్‌లో పాసయ్యారు. ఎంపీసీలో డీ కీర్తి 974 మార్కులు, బైపీసీలో పీ హేమ 951 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్‌లో 78 మంది పరీక్షలు రాయగా, 71 మంది పాసై 91 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ కె హేమలత, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

వలేటివారిపాలెం : మండలంలోని చుండి మోడల్‌స్కూల్‌లో జూనియర్ ఇంటర్‌లో 69.4 శాతం, ద్వితీయ సంవత్సరంలో 61 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో మల్లికార్జునరావు తెలిపారు.

కలిగిరి : కలిగిరి కేజీబీవీలో ప్రథమ సంవత్సరంలో 83 శాతం, ద్వితీయ సంవత్సరంలో 73 శాతం విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ కేతు సుప్రియ తెలిపారు. వారిని ఆమె అభినందించారు.

బిట్రగుంట : బోగోలు మండల కప్పరాళ్లతిప్పలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులు 80 శాతం ఉత్తీర్ణత సాధజంచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు.

కొండాపురం : స్థానిక ఆదర్శ పాఠశాలలో జూనియర్ ఇంటర్‌లో 51 శాతం, ద్వితీయ సంవత్సరంలో 67 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ ఖాదర్‌బాషా తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం 43 శాతం, ద్వితీయ సంవత్సరం 83 శాతం ఉత్తీర్ణత సాధించారు.

అంకమ్మ ఆలయానికి విరాళం

కందుకూరు, ఏప్రిల్ 12 : కందుకూరు గ్రామదేవత అంకమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి వైసీపీ అభ్యర్థులు విజయసాయిరెడ్డి, బుర్రా మధుసూదన్ యాదవ్‌లు శుక్రవారం విరాళాలు అందించారు. ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి సమక్షంలో అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారికి బంగారు కిరీటం కోసం విజయసాయిరెడ్డి రూ.40 లక్షలు, అనివేటి మండపం నిర్మాణం కోసం బుర్రా మధుసూదన్ యాదవ్ రూ.25 లక్షలు ఆలయ కమిటీ సభ్యులకు అందించారు.

టీడీపీ నేతల ముమ్మర ప్రచారం

కొండాపురం, ఏప్రిల్ 12: మండలంలోని గుడవల్లూరు పంచాయతీలో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు చిమ్మిలి రాంబాబు ఆధ్వర్యంలో మండల తెలుగుయువత అధ్యక్షుడు దాసరి అశోక్, పోలినేని చంద్రబాబునాయుడులు శుక్రవారం కాకర్ల, వేమిరెడ్డిని గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే గానుగపెంట పంచాయతీ ఆదిమూర్తిపురంలో జాగర్లమూడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమాలలో టీడీపీ నాయకులు పోలినేని రమేష్, నర్రా శివన్నారాయణ, బీ.మాచెర్ల, వీ.మణికుమార్, పీ.వెంకటనరసింహం, కామేపల్లి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా నగర్‌లో ఇంటింటి...

ఉలవపాడు : టీడీపీ, బీజేపీ, జనసేన ఉ మ్మడి అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావులకు మద్దతుగా ఉలవపాడులోని కృష్ణానగర్‌లో శుక్రవారం టీడీపీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాచగల్లు సుబ్బారావు, సుదర్శి శ్రీనివాసులు, వెంకట్రావు, ఎస్‌కే బాబు, మాల్యాద్రి, రమేష్, ఏ శ్రీను, రవి, రజని పాల్గొన్నారు.

వైసీపీకి ఓటు వేసి మరోసారి మోసపోవద్దు : కావ్య

కావలి, ఏప్రిల్ 12 : పదేళ్ల కావలి ఎమ్మెల్యేగా పనిచేసి ప్రజలకు ఎలాంటి మేలు చేయకుండా సహజవనరులు, ప్రభుత్వ ఆస్తులు దోచుకుని దాచుకుంటున్న రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డిని నమ్మి మరొకసారి వైసీపీకి ఓటు వేసి మోసపోవద్దని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. పట్టణంలోని 38వ వార్డు వైకుంఠపురంలో శుక్రవారం ఆయన స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి టీడీపీ అధికారంలోకి రాగానే అందచేసే పథకాల గురించి వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల నారా చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు టీడీపీకి ఓటు వేసి గెలిపించాలన్నారు.

టీడీపీలోకి వలసలు : పట్టణంలోని 33వవార్డు నుంచి సాదు శ్రీధర్, చేబ్రోలు సతీష్, రామిశెట్టి భువనేశ్వర్, సాదు అశోక్, మచ్చు వివేక్, గ్రీష్మంత్, రామకృష్ణ, నవీన్‌లు, 17వ వార్డులో పులిమి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు, పాతూరు నుంచి వైసీపీ ముఖ్యనేతలు ఖాదర్ బాబా, అరవ తులసా రాంబాబు, 27వ వార్డు నుంచి కలికి గిరీష్‌రెడ్డి, శివప్రియ, గాదంశెట్టి రాజేంద్ర, 35వ వార్డు నుంచి షేక్ బీబీజాన్, మస్తాన్‌బీ, షర్మన్, హమీదా, ముంతాజ్, ఫజల్, మునీఫ్, వంశీక్రిష్ణ, 36వ వార్డులో కాలేషా, తిరుపతమ్మ, రమణమ్మ, జిలానీ, మస్తాన్ వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. వీరికి కావ్య కండువాలు వేసి ఆహ్వానించారు.

తాళ్లూరులో టీడీపీ నేతల ప్రచారం

బిట్రగుంట : బోగోలు మండలం తాళ్లూరు పంచాయతీలో శుక్రవారం టీడీపీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టినున్న సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, దగుమాటి(కావ్య) క్రిష్ణారెడ్డిని గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దగుమాటి వేణుగోపాల్‌రెడ్డి, అమ్మిరిశెట్టి శ్రీనివాసులు, లకాకుల మాధవరావు, దొడ్ల అంజయ్యయాదవ్, సుబ్బారావు, మాల్యాద్రి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

● దగదర్తిలో కావలి నియోజకవర్గ నేత మాలేపాటి సుబ్బానాయుడు స్థానిక నేతలతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నెల్లూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కావలి అసెంబ్లీ అభ్యర్థి దగుమాటి(కావ్య) క్రిష్ణారెడ్డి గెలిపించుకోవాలని కోరారు.

అల్లూరులో...

అల్లూరు : అల్లూరు పట్టణ పరిధిలోని పేటస్రతం, జట్టేడు తోపులలో శుక్రవారం రాత్రి టీడీపీ కావలి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి అల్లుడు వాకాటి బినీత్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మేనల్లుడు ఎ.చందన్‌రెడ్డిలతో కలసి టీడీపీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ ప్రచారం నిర్వహించారు. బుల్లా కృష్ణారెడ్డి, బండి శ్రీనివాసులు రెడ్డి, మేడా కృష్ణారెడ్డి, వేగూరు శ్రీనివాసులు, రాచూరు శ్రీనివాసులు, గోళ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు